RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



23 మే 2025 శుక్రవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:303




ప్రజాబలం

23 మే 2025 శుక్రవారం

# దేశద్రోహుల భరతం పట్టాలి

జ్యోతి మల్హోత్రా పేరు ఇప్పుడు భారతదేశం అంతటా ప్రతిధ్వనిస్తుంది. ఆకర్షణీయ రూపురేఖలతో, చక్కటి ఉచ్చారణతో, మంచి వాగ్ధాటితో ఎంతటివారినైనా ఇట్టే ఆకర్షించే శక్తిసామర్థ్యాలు గల జ్యోతి మల్హోత్రా, పర్యాటక ప్రాంతాలకు దూసుకెవెళ్లి, వార్తా విశేషాలను కవర్ చేస్తూ వాటిని వీడియోల ద్వారా సామాజిక మాధ్యమాలలో పోస్ట్ చేస్తూ వీక్షకుల మన్ననలు పొందిన ట్రావెల్ యూట్యూబర్‌గా పేరు పొందింది. ఆమె ఇప్పుడు అనేక ఆరోపణలతో చిక్కుల్లోపడింది. ఆమె పాకిస్తానీ నెంబరు 1 గూఢచారిణి అని కొందరు అంటున్నారు. ఈ విషయం తెలిసిందే తడవుగా అందరూ దిగ్భ్రాంతికి గురయ్యారు. పహల్గాం ఉగ్రదాడి తరువాత భారత్ సైనిక ఇంటలిజెన్స్ వర్గాల పరిశోధనా సంస్థలు అనేక విషయాలతోపాటు యూట్యూబర్ల కార్యకలాపాలపై కూడా విచారణ చేశాయి. ఈ సందర్భంగా యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా దేశద్రోహ కుట్రల ఆనువాళ్ళ చరిత్ర బయటపడినట్లు తెలుస్తోంది. మనదేశంలో బతుకుతూ తన ట్రావెలర్ యూట్యూబర్ వృత్తిలో భాగంగా అనేక ఆకర్షణీయమైన, కీలకమైన ప్రదేశాలను పర్యటిస్తూ, ముఖ్యమైన కట్టడాల వీడియోలు తీసి పాకిస్తాన్ రాయబార కార్యాలయంలో ముఖ్య అధికారులతో సంబంధాలు పెట్టుకొని, వారితో సంప్రదింపులు జరిపి మన దేశానికి చెందిన కీలక సమాచారం అందించిందని అందులోనూ సైనిక స్థావరాల సమాచారం కూడా ఉందట. ఇందుకు ప్రతిఫలంగా భారీ మొత్తంలో లంచం అందుకుంటూ వస్తుందట. ఇప్పుడు ఈ యూట్యూబర్‌ను భద్రతా బలగాలు తగిన ఆధారాలతో అరెస్టు చేసింది. ఆమెపై ఇంటరాగేషన్ ఇంకా జరుగుతున్నది. ఇంకా సంపూర్ణ సమాచారం వెల్లడి కావాల్సి ఉంది. ఆమెకు ట్రావెల్ విత్ జో అనే పేరుగల యూట్యూబ్ ఛానల్ ఉంది. ఆమె మొదట్లో హర్యానా, పంజాబ్ రాష్ట్రాలలో సంచరించింది. తాను హర్యానా, పంజాబీని అని పరిచయం చేసుకుంది. 33 ఏండ్ల ఈ యూట్యూబర్‌కు ఇప్పటికే 3 లక్షల 85 వేలకు పైగా ఖాతాదార్లు ఉన్నారు. ఆమె పర్యాటక వీడియోలకు ప్రజాదరణ దక్కింది. ఫలితంగా ఆమెలో తక్కువ సమయంలో అధిక ధనం, ఆస్తులు సంపాదించుకోవాలి అనే కోరిక పెరిగింది. దీనితో ఆమె తన వృత్తి ధర్మాన్ని వదిలిపెట్టి దేశంలో కీలక ప్రదేశాలు, కట్టడాలను వీడియోలు తీసి మన శత్రుదేశం పాకిస్తాన్ ఏజెంట్లుకు చేర వేసిందట. ఈ క్రమంలో పలు దేశాలను స్పెషల్ క్లాస్ విమానాల్లో పర్యటించింది. అమెరికా, చైనా, పాకిస్థాన్ వంటి పలు దేశాల్లోని విలాసవంతమైన హొటళ్లలో ఉంటూ అక్కడ ఉన్న సీక్రెట్ స్థలాలు పర్యటించింది. ఆమె అందం, చురుకుదనం అన్నింటిని చూసి పాక్ సమాచార అధికారులు ఆమెను తమ ఏజెంటుగా వాడుకున్నారని పోలీసులు తెలిపారు. ఆమె తెగువతనం చివరికి ఆమెను ఏజెంటుగా చేసిందని కేసు దర్యాప్తులో ఉన్న ఎస్‌పి శశాంక్ కుమార్ సావన్ తెలిపారు. ఆమెకు ఉన్నత స్థాయిలో కనెక్షన్లు లేవని, రహస్య సమాచారం తెలిపే సరైన వనరులుకాని, వ్యక్తుల పరిచయాలు కాని లేనని పాక్ రహస్య గూఢవార సంస్థల అధికారులకు కూడా తెలుసు. అయితే ఆమెకున్న చొరవతో ఈ దిశలో ఆమెను తమ కీలక పాత్రధారిగా చేసుకోవచ్చునని నిర్ధారించుకుని ఆమెను రంగంలోకి దింపినట్లు తెలిసింది. పాకిస్తానీ అధికారులను ఏ విధంగా కలిశారనేది కీలక విషయం అయింది. ఆ దిశగా పరిశోధన సాగుతోంది. ఆపరేషన్ సిందూర్ తరువాత న్యూఢిల్లీలోని పాక్ హైకమిషనర్ కార్యాలయంలో ఆమె పాక్ అధికారి డానిష్ను కలిసింది. అంతకు ముందు ఆమె పలు సార్లు పాకిస్తాన్‌కు వెళ్లిరావడం, చివరికి పహల్గాం ఉగ్రదాడికి ముందు కూడా ఆమె అక్కడ ఓ అతిథి గృహంలో మకాం వేసి ఉండటం వంటి విషయాలను ఇప్పుడు మన ఇంటలిజెన్స్ వర్గాలు ఆరా తీస్తున్నాయి. ఆమెకు చెందిన పలు ఫోన్లు, యూట్యాబ్లు, ల్యాప్ ట్యాప్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఆ ఫోన్‌లలో మారు పేర్లతో పాకిస్తాన్ రాయబార కార్యాలయం సిబ్బంది పేర్లు ఉన్నాయట. గత ఏడాది మార్చిలో ఆమె పాకిస్తాన్‌కు వెళ్లి వచ్చింది. పైగా పర్యాటకం మునుగులో ఓ వీడియో వెలువరించింది. అప్పట్లో ఆమె పాకిస్తాన్ పర్యటనలో భాగంగా తీసిన వీడియోలో ఆమె పాకిస్తాన్‌ను అదే పనిగా కొనియాడిందని భద్రతా అధికారులు గుర్తించారు. పాకిస్తాన్‌లో పర్యటించినప్పుడు. ఆమె 2023లో పది రోజుల పాటు పార్టీలు, విందులు, వినోదాలతో విలాసవంతంగా గడిపిందిట. అక్కడ ఆమె బస పర్యటనల బాధ్యతను అక్కడి కీలక వ్యక్తి అలీ ఆహవాన్ చూశారని వెల్లడైంది. దేశంలోని పలు ప్రాంతాలు ఢిల్లీ, కోల్‌కతా, హైదరాబాద్‌లో కూడా ఆమె యూట్యూబర్‌గా పర్యటించినట్లు కొందరు ప్రముఖులతో పరిచ యాలు పెంచుకున్నట్లు వెల్లడైంది. దేశంలో ఇప్పటికీ దాదాపు డజన్ కు పైగా రహస్య ఏజెంట్లు వివిధ ప్రాంతాలలో పట్టుబడ్డారు. పాకిస్తాన్ కు కీలక సైనిక రహస్య సమాచారం చేరవేతల అభియోగాలతో ఇంటలిజెన్స్ వర్గాల నిఘాలో పట్టుబడ్డ వారిలో ట్రావెటర్ యూట్యూబర్ జ్యోతి, ఇతరులు అనేకులు ఇప్పటివరకూ అరెస్టు అయ్యారు. వారిపై ఇంటరాగేషన్ జరుగుతుంది. పాకిస్థాన్ ఇరుగు పొరుగు రాష్ట్రాలు పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్ ప్రాంతాలకు చెందిన వారే ఈ పట్టుబడ్డవారిలో ఉన్నారని అధికారిక ప్రకటనలతో వెల్లడైంది. పహల్గాం ఉగ్రదాడి, తరువాత ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా ఇంటలిజెన్స్ వర్గాల నిఘాలో ఈ పాకిస్తాన్ ఏజెంట్లను అరెస్టు చేశారు. పంజాబ్ నుంచి ఆరుగురు, హర్యానా నుంచి ఐదుగురు, యుపి నుంచి ఒక్కరు ఇప్పటి వరకు పట్టుబడ్డారు. అన్వేషణ కొనసాగుతున్నది. అనేక రహస్య సమాచారం వెల్లడి కావల్సి ఉంది.

# ఎవరెస్ట్‌ను అధిరోహించిన తొలి భారతీయ మహిళ

బచేంద్రి పాల్ అనే సాధారణ హిమాలయ గ్రామ యువతి, అసాధారణమైన లక్ష్యాన్ని గమ్యంగా చేసుకొని, దేశానికి గర్వకారణంగా నిలిచింది. మౌంట్ ఎవరెస్ట్‌ను అధిరోహించిన తొలి భారతీయ మహిళగా ఆమె చరిత్రలో నిలిచారు. ఆమె పర్వతారోహణ కేవలం ఒక భౌతిక ప్రయాణం కాదు, అది ఆమె సంకల్పానికి, ధైర్యానికి, ఆత్మవిశ్వాసానికి ప్రతీకగా నిలిచిన ఘనకథ. ఆమె జీవితం అనేకమంది యువతకు, ముఖ్యంగా యువతులకి, అసాధ్యమని కనిపించే కలలకూ రూపమివ్వాలనే సందేశాన్ని ఇస్తుంది. 1954 మే 24న ఉత్తరా ఖండ్ రాష్ట్రంలోని ఉత్తర కాశి జిల్లా నకురి అనే గ్రామంలో బచేంద్రి పాల్ జన్మించారు. ఆమె తండ్రి కిషన్ సింగ్ పాల్ ఒక చిన్న వ్యాపారి. తల్లి హన్స దేవి. ఐదుగురు పిల్లలలో బచేంద్రి మూడవది. బాల్యంలోనే ఆమెకు పర్వతాల పట్ల ప్రత్యేకమైన ఆకర్షణ ఉండేది. కొండల మీదకి ఎక్కడం, ప్రకృతిని అన్వేషించడం ఆమెకు చురుకైన అలవాటుగా మారి పోయింది. ఈ సాహస గుణమే ఆమెను ముందుకు నడిపించింది. పాఠశాల విద్య పూర్తి చేసిన తర్వాత డెహ్రాడూన్‌లోని డిఎవి కాలేజీలో ఎం.ఎ. పూర్తిచేశారు. ఆమెకు కేవలం చదువులో మాత్రమే కాదు, కరాటే, షూటింగ్ వంటి క్రీడల్లోనూ ప్రతిభ ఉంది. పర్వతారోహణలో ఆమెను అత్యుత్తమ శిక్షణ పొందేందుకు నెహ్రూ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మౌంటెనీరింగ్, ఉత్తర కాశికి వెళ్లారు. అక్కడ ఆమెను అద్భుతమైన విద్యార్థిగా గుర్తించి పురస్కారాలు అందించారు. 1982లో గంగోత్రి × (21,900 అడుగులు) మరియు రుద్రగైరా (19,091 అడుగులు) శిఖరాలను అధిరోహించడం ద్వారా ఆమె తన సాహసాలకు నిజమైన ప్రారంభం ఇచ్చారు. ఈ విజయాలు ఆమెలో మరింత నమ్మకాన్ని పెంచాయి. 1984లో భారత ప్రభుత్వం “ఎవరెస్ట్ ‘84” అనే ప్రత్యేక పర్వతారోహణ దళాన్ని ఏర్పరచింది. మహిళలతో కూడిన ఈ బృందంలో బచేంద్రి పాల్ ఎంపికయ్యారు. అనేక వారాల పాటు జరిగిన శారీరక శిక్షణ, పరీక్షలు ఆమెకు సవాళ్లే అయినా, ఆమె సంకల్పాన్ని దిగమింగ లేక పోయాయి. చివరకు 1984 మే 23న %–% తన 30వ పుట్టినరోజు ముందు రోజు – బచేంద్రి పాల్ 29,032 అడుగుల ఎవరెస్ట్ శిఖరాన్ని విజయవంతంగా అధిరోహించి దేశానికి ఒక గర్వకారణమైన ఘనతను అందించారు. ఆమె ఈ ఘనత సాధించిన తొలి భారతీయ మహిళ మాత్రమే కాక, ప్రపంచంలో మౌంట్ ఎవరెస్ట్‌ను అధిరోహించిన ఐదవ మహిళగా కూడా గుర్తింపు పొందారు. ఈ యాత్ర అంత తేలికగా జరగలేదు. మంచు తుఫానులు, ఆకస్మిక వాతావరణ మార్పులు, కఠినమైన గాలులు ఆమెను పలుమార్లు వెనక్కి లాగినా, ఆమె లోపలి ధైర్యం, సంకల్పం ముందుకు నడిపించాయి. ఒకసారి శిఖరాన్ని చేరుకున్న తర్వాత, ఆమె కన్నీరు కార్చారు. అది గర్వ భరితమైన ఆనందానికి, దేశం కోసం చేసిన త్యాగానికి గుర్తుగా వెలిసిన కన్నీళ్లు. ఎవరెస్ట్ విజయంతో ఆమె జీవిత మార్గం పూర్తిగా మారింది. పర్వతారోహణ కేవలం ఆమె వ్యక్తిగత ప్రయాణంగా కాక, యువతకు స్ఫూర్తిగా మారే సాధనగా మారింది. టాటా స్టీల్ అడ్వెంచర్ ఫౌండేషన్ సంస్థకు ఆమె డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించి, వేలాది మందికి శిక్షణ ఇచ్చారు. ఆమె ఆధ్వర్యంలో మహిళల ప్రత్యేక ట్రెక్కింగ్ కార్యక్రమాలు, పర్వతారోహణ శిబిరాలు నిర్వహించ బడ్డాయి. 2008లో “మిషన్ గంగోత్రి” అనే ప్రచారం ద్వారా గంగోత్రి గ్లేసియర్ ప్రాంతంలో మహిళా సాధికారతపై అవగాహన కలిగించే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆమె చేసిన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆమెకు అనేక గౌరవాలు, పురస్కారాలు అందించింది. 1984లో పద్మశ్రీ, 1986లో అర్జున అవార్డు, 1994లో నేషనల్ అడ్వెంచర్ అవార్డు, 2019లో పద్మ భూషణ్ వంటి ప్రతిష్ఠాత్మక బహుమతులు ఆమె ఘనతను చాటిచెప్పాయి. అంతేకాదు, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఆమెకు “వీరతా పురస్కార్”, “సాహస రత్న అవార్డు” లభించాయి. ఆమె జీవితానుభవాలను “ఎవరెస్ట్ – మై జర్నీ టు ది టాప్” అనే పుస్తకంగా కూడా రచించారు. ప్రస్తుతం ఆమె ప్రారంభించిన “బచేంద్రి పాల్ మౌంటెనీరింగ్ అండ్ అడ్వెంచర్ అకాడమీ” ద్వారా యువతకు శిక్షణనిచ్చేందుకు కృషి చేస్తున్నారు. బచేంద్రి పాల్ జీవితం ప్రతి ఒక్కరికీ, ముఖ్యంగా భారతీయ మహిళలకు ఒక మార్గదర్శకంగా నిలుస్తుంది. ఆమె చూపించిన దారిలో నడవాలనే తపన అనేక మందిలో రగిలిపోతుంది. ఆమె చూపించిన అసాధారణ ధైర్యం, ఆత్మవిశ్వాసం, జాతిని గర్వపడేలా చేసిన సేవలు – ఇవన్నీ కలిపి ఆమెను భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిపాయి. ఆమె నామం, ఆమె సాధన, ఆమె విజయగాథ – ఇవన్నీ భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయి.

# తక్కువ ప్రమాదకరమైన సరీసృపాలు తాబేళ్లు

ప్రతి సంవత్సరం మే 23న ప్రపంచ వ్యాప్తంగా ప్రపంచ తాబేలు దినోత్సవం నిర్వహించ బడుతుంది. తాబేళ్ళ మనుగడపై మానవ దృష్టి సారించడానికి, వాటిని సంరక్షించేలా ప్రోత్సహించడానికి ఈ దినోత్సవం జరుపుకుంటారు. 1990 లో స్థాపించబడిన లాభాపేక్షలేని సంస్థ అయిన అమెరికన్ తాబేలు రెస్క్యూ ప్రపంచ తాబేలు దినోత్సవ వేడుకలకు స్పాన్సర్ చేస్తుంది. “తాబేళ్లను కాపాడుదాం...ప్రపంచ తాబేలు దినోత్సవ అవగాహనను ప్రపంచమంతా పంచుకుందాం” నినాదంతో కార్యక్రమాలను చేపడుతుంది. ప్రపంచంలోని పురాతన జీవుల పట్ల జ్ఞానాన్ని పెంచడానికి, ఉన్న జాతులను. కాపాడడానికి ప్రపంచ తాబేలు దినోత్సవం ప్రారంభించ బడింది. తాబేళ్లు పెంపుడు జంతువులుగా కాకుండా వన్యప్రాణులు అనే భావనను వ్యాప్తి చేస్తూ, ప్రపంచ వ్యాప్తంగా తాబేళ్ల పట్ల కారుణ్యం, తాబేళ్ళలో అక్రమ వ్యాపారాన్ని నిలువరించడం...అంతిమ లక్ష్యంగా తాబేలు దినోత్సవం ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తారు. మొట్టమొదటి తాబేళ్లు 300 మిలియన్ సంవత్సరాల క్రితం బల్లులు, పాముల కన్నా మొసళ్ళు, పక్షులకు దగ్గరి సంబంధం ఉన్న సరీసృపాల సమూహం నుండి విడిపోయి పరిణామం చెందినట్లు చెపుతారు. అప్పటి నుండి అనేక తాబేలు జాతులు మనుగడ సాగించాయి. అయితే ఆహార పరిశ్రమ, నివాస విధ్వంసం, గ్లోబల్ వార్మింగ్ మరియు క్రూరమైన పెంపుడు జంతువుల వ్యాపారం ఫలితంగా వేగంగా కనుమరుగు అవుతున్నాయి. తాబేలు లేదా కూర్మము మహా విష్ణువు యొక్క అవతారంగా పురాణాలు పేర్కొన్నాయి. ఇవి దృఢమైన పైకప్పుగల ప్రాచీన సరీసృపాలు. ఇవి ట్రయాసిక్ యుగం నుంచి ఎలాంటి మార్పులు లేకుండా జీవించి ఉన్న జీవులు. వీటిని అతి ఎక్కువ జీవిత కాలాన్ని కలిగియున్న జీవులుగా భావిస్తారు. తాబేలు గుడ్లలో విటమిన్లు, ఖనిజాలు, పచ్చసొనలో చర్మం అందానికి కారణమైన విటమిన్ ఇ మరియు దృష్టికి అవసరమైన విటమిన్ ఎ ఉన్నాయి. ఈ ఆహారంలో విటమిన్ డి పెద్దలలో బోలు ఎముకల వ్యాధి ప్రమాదాన్ని తగ్గిస్తుంది. గుడ్లలో బి విటమిన్లు ఉన్నాయి, ఇవి మొత్తం శరీర కార్యకలాపాలపై, ప్రధానంగా నాడీ వ్యవస్థపై సానుకూల ప్రభావాన్ని చూపుతాయి. ఈ ఉత్పత్తి హృదయనాళ వ్యవస్థ కార్యకలాపాలను సాధారణీకరించే, జుట్టు, గోర్లు, దంతాలను మెరుగు పరిచే ఇతర ప్రయోజన కరమైన పదార్థాలను కలిగి ఉంటుంది. ఖనిజాల విషయాని కొస్తే, తాబేలు గుడ్లలో ఇనుము ఉంటుంది, ఇది రక్తం ఏర్పడటాన్ని ప్రోత్సహిస్తుంది. రక్తం గడ్డకట్టే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఈ ఆహారంలో మెగ్నీషియం కూడా ఉంది, ఇది గుండె కండరాల చర్యను మెరుగు పరుస్తుంది. కాల్షియం ఉండటం వల్ల ఎముక కణజాలం బలపడుతుంది. సాధారణ వాడకంతో, జీవక్రియ ప్రక్రియలు, జ్ఞాపకశక్తి, పనితీరు, మొత్తం జీవి యొక్క స్వరం మెరుగు పడతాయి. తాబేళ్ల గుడ్లలో లభించే ప్రోటీన్, కణాల పునరుద్ధరణను మెరుగు పరుస్తుంది. రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. రేడియేషన్ థెరపీ తర్వాత లేదా పెద్ద మొత్తంలో రేడియేషన్ తీసుకున్నపుడు తాబేలు ఆహారం అవసరమని చెపుతారు. రక్త ప్రసరణ, అలసట, మానసిక రుగ్మతల సమస్యల విషయంలో ఇవి వాడటం మంచిదంటారు. న్యూక్లియర్ పవర్ ప్లాంట్లలో ప్రమాదాల లిక్విడేషన్ ఫలితంగా, లేదా క్రమం తప్పకుండా సంబంధం ఉన్న రేడియేషన్ మోతాదును స్వీకరించే ఫలితంగా, రేడియేషన్ ఎక్స్‌పోజర్ పొందిన వ్యక్తులలో...రేడియేషన్ అనారోగ్యం పరిణామాలతో పోరాడటానికి గుడ్ల యొక్క నిర్దిష్ట కూర్పు సహాయ పడుతుంది. గుడ్డు పదార్థాల ప్రధాన చర్య రోగనిరోధక శక్తిని పెంచడం, ఎముక మజ్జ యొక్క పనిని ఉత్తేజ పరచడం, ఇది ఎర్ర రక్త కణాల ఏర్పాటుకు కారణ మవుతుంది. పక్షి గుడ్ల కన్నా తాబేళ్ల గుడ్లలో పచ్చసొన ఎక్కువగా ఉంటుంది. ఒక తాబేలు గుడ్డులో 10 గ్రా ప్రోటీన్, 12 గ్రా కొవ్వు, 0.8 గ్రా కార్బోహైడ్రేట్లు, 70 గ్రా నీరు, 1.5 గ్రా బూడిద ఉంటుంది. పచ్చసొనలో విటమిన్లు ఇ, గ్రూపులు బి, ఎ, డి ఉంటాయి. మలేషియా వంటకాల్లో, తాబేలు గుడ్లు సాంప్రదాయ జాతీయ వంటకం. అట్లాంటిక్ మహా సముద్రం ద్వీపాలలో, స్థానికులు వెదురు ఆకులతో చుట్టబడిన గుడ్లను తిని మంటల మీద కాల్చుకు తింటారు. కొన్ని తీరప్రాంత తెగలు తాబేలు గుడ్డు నూనెను కరిగించి, ఆ తరువాత, ఆహారం కోసం ఉపయోగిస్తాయి. క్యూబా, శ్రీలంక, మలేషియాలో తాబేలు గుడ్డు వంటకాలు జాతీయంగా ఉన్నాయి. నిప్పు మీద వెదురులో కాల్చిన గుడ్లు, ఆమ్లెట్‌లు, సూప్‌లు కాల్చిన వస్తువులను తయారు చేయడంలో తాబేళ్లను విరివిగా వాడతారు. ఆహారం లేకుండా మాత్రమే కాకుండా, తాబేళ్లు నీరు లేకుండా కూడా చాలా కాలం జీవించ గలవు. వివిధ జాతుల తాబేళ్ల ఆయుర్దాయం ఒకదాని కొకటి భిన్నంగా ఉంటుంది. మారియన్ అనే తాబేలు 152 సంవత్సరాల వయస్సు వరకు, కొన్ని జాతులు అనుకూలమైన పరిస్థితులలో, 200 మరియు 300 సంవత్సరాల వరకు జీవించ గలుగుతాయి. నేడు ప్రపంచ వ్యాప్తంగా 300 జాతుల తాబేళ్లు ఉన్నట్లు రికార్డులు చెపుతున్నాయి. తాబేళ్లు మానవులకు అతి తక్కువ ప్రమాదకరమైన సరీసృపాలు. వీటిలో కొన్నింటిని ఇళ్లల్లో పెంచు కోవచ్చు. ఎంచుకున్న రకానికి సంరక్షణ, ఎలాంటి ఆహారం అవసరమో తెలుసుకొని, పోషించు కోవచ్చు.

# విలక్షణ సినీనటుడు

చంద్రమోహన్ తన సహజమైన నటనతో, హాస్యంతో, హృద్యమైన పాత్రలతో అశేష ప్రేక్షక లోకాన్ని అలరించిన తెలుగు సినిమా నట దిగ్గజం. మల్లంపల్లి చంద్రశేఖర రావు అనే అసలు పేరుతో 1942 మే 23న కృష్ణా జిల్లా పమిడిముక్కల గ్రామంలో జన్మించిన ఆయన, తెలుగు సినిమా రంగంలో సుదీర్ఘమైన పయనాన్ని కొనసాగించారు. విద్యాభ్యాసం బాపట్ల వ్యవసాయ కళాశాలలో పూర్తి చేసిన అనంతరం ఏలూరులో కొంతకాలం పనిచేసిన ఆయన, చిన్ననాటి నుంచే నాటక ప్రియుడిగా, నటుడిగా తన ప్రతిభను మెరుగు పరచు కున్నారు. సినీ రంగంలో తనకంటూ స్థానం సంపాదించు కోవాలనే తపనతో మద్రాసు (ఇప్పటి చెన్నై) చేరి సినీ అవకాశాల కోసం ప్రయత్నాలు ప్రారంభించారు. 1966లో విడుదలైన “రంగుల రాట్నం” చిత్రం ద్వారా హీరోగా వెండితెరపై అడుగు పెట్టిన చంద్రమోహన్, తొలి ప్రయత్నం లోనే తనలోని అభినయ నైపుణ్యాన్ని చాటారు. ఆ చిత్రం అనంతరం కథా నాయకుడిగా 175కి పైగా చిత్రాల్లో, మొత్తం 932 సినిమాల్లో నటించి తెలుగు చలనచిత్ర చరిత్రలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును పొందారు. చంద్రమోహన్ నటనకు ప్రధాన బలం... ఆయన హావభావాలు, స్వచ్ఛమైన తెలుగు పలుకుబడి, హాస్య నైపుణ్యం. 1978లో విడుదలైన “పదహారేళ్ళ వయసు” చిత్రం ద్వారా ఆయనకు ఫిల్మ్‌ఫేర్ ఉత్తమ నటుడి పురస్కారం లభించింది. ఆ సినిమాలో ఆయన హాస్యానికి యువత ప్రేమకథకు అర్థవంతమైన శ్రావ్యతను అందించిన తీరు చిరస్మరణీయమైంది. అలాగే “సిరిసిరిమువ్వ”, “సీతామాలక్ష్మి”, “శంకరాభరణం” వంటి చిత్రాలలో ఆయన నటన ప్రేక్షకుల హృదయాలను హత్తుకునేలా చేసింది. కొత్త కథానాయికలకు ‘లక్కీ హీరో’గా పేరు తెచ్చుకున్న ఆయనతో కలిసి జయప్రద, శ్రీదేవిలు తమ కెరీర్ ప్రారంభించి అగ్ర తారలుగా ఎదిగారు. విభిన్న పాత్రల్లో మెరిసిన ఆయన హాస్య నటుడిగానే కాకుండా, విలక్షణ సహాయ పాత్రల్లోనూ తనదైన ముద్ర వేశారు. “అతడు” చిత్రంలో క్యారెక్టర్ ఆర్టిస్టుగా చేసిన పాత్రకు గాను 2005లో నంది అవార్డు లభించింది. అంతకుముందు 1987లో “చందమామ రావే” చిత్రం ద్వారా కూడా ఆయన నంది పురస్కారాన్ని అందుకున్నారు. వ్యక్తిగతంగా చంద్రమోహన్ జీవితం ఆత్మ విశ్వాసంతో కూడినది. జీవితంలో ఎదురైన ఎన్నో ఒడిదొడుకులను ధైర్యంగా ఎదుర్కొన్న ఆయన, సినీ రంగం లోని అనుభవాల ద్వారా ఆర్థికంగా, మానసికంగా చక్కగా నిలదొక్కు కున్నారు. భార్య జలంధర ప్రముఖ రచయిత్రిగా తెలుగు సాహిత్యంలో స్థానం ఏర్పరచుకున్నారు. ఆయన కుమార్తెలు మధుర మీనాక్షి, మాధవి తమ తమ రంగాల్లో ప్రావీణ్యం సాధించారు. చివరి రోజుల్లో చంద్రమోహన్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ 2023 నవంబర్ 11న గుండెపోటుతో హైదరాబాదులో కన్నుమూశారు. ఆయన చివరి సినిమా 2017లో విడుదలైన “ఆక్సిజన్”. తెలుగు సినిమా రంగానికి ఆయన చేసిన సేవలు మాటల్లో చెప్పలేనివి. ప్రేక్షకులను నవ్వించే ప్రతి సన్నివేశంలో, కన్నీటి ముడి పెట్టే ప్రతి పాత్రలో చంద్రమోహన్ ఉన్నారు. ఆయన నటనలోని గంభీరత, హాస్యం, మనసును హత్తుకునే భావప్రకటన ఎన్నో తరాలకు ఆదర్శంగా నిలుస్తాయి. తెలుగు సినీ పరిశ్రమకు ఇది తీరని లోటు. కానీ ఆయన కల్పించిన కళామయ ప్రపంచం చిరకాలం వెలుగులారా మెరవనుంది.

# ప్రత్యేక అవసరాల విద్యార్థుల కోసం టీచర్ పోస్టులు

విజయవాడ, మే 22,పాఠశాల విద్యా శాఖకు సంబంధించి 2,260 టీచర్ పోస్టుల కల్పనకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఛి.ఖ.(అ) నెం. 132/2016 లో భారత సర్వోన్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు జారీచేసిన ఉత్తర్వులకు అనుగుణంగా 1136 ఎుఎ, 1124 పాఠశాల సహాయకుల పోస్టులు మొత్తం 2,260 ఖాళీగా ఉన్న అదనపు పోస్టులుగా మార్చుతూ ఏప్రిల్ 15న పాఠశాల విద్యా శాఖ జారీ చేసిన ఉ.ా.ఓబ. నెం. 13 ను ధృవీకరించేందుకు చేసిన ప్రతిపాదనకు ఏపీ మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు విద్యావకాశాలను పెంపొందించే లక్ష్యంతో ప్రత్యేక విద్యా ఉపాధ్యాయుల కోసం 2,260 కొత్త పోస్టుల కల్పనకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. మేధోపరమైన వైకల్యాలు, ప్రత్యేక అభ్యాస వైకల్యాలు వంటి పరిస్థితులు ఉన్న వ్యక్తులకు తగిన విద్యాపరమైన మద్దతును అందించడమే దీని లక్ష్యమని మంత్రి మండలి భావించింది. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల విద్యా హక్కులను పునరుద్ధరించడంలో, విద్యా వ్యవస్థలో సమానత్వాన్ని ప్రోత్సహించడంలో ఇది కీలకమైన దశ. ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో వివిధ కేటగిరీలలో 245 పోస్టుల కల్పనకు న్యాయ శాఖ చేసిన ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. జిల్లా జడ్జి కేడర్లో రిజిస్ట్రార్ (జ్యుడీషియల్. ఎఎ), రిజిస్ట్రార్ (న్ఫ్రాస్ట్రక్చర్), ఎడిటర్, జాయింట్ రిజిస్ట్రార్లు, డిప్యూటీ రిజిస్ట్రార్లు, అసిస్టెంట్ రిజిస్ట్రార్లు, సెక్షన్ ఆఫీసర్లు, కోర్ట్ ఆఫీసర్లు, స్క్రూటినీ ఆఫీసర్ పోస్టులు భర్తీ చేయనున్నారువాటితో పాటు అకౌంట్స్ ఆఫీసర్, డిప్యూటీ సెక్షన్ ఆఫీసర్/ట్రాన్స్‌లేటర్లు, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్, కంప్యూటర్ ఆపరేటర్, అప్పర్ డివిజన్ స్టెనో, అసిస్టెంట్లు, ఎగ్జామినర్లు, టైపిస్టులు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, కాపియర్ మెషిన్ ఆపరేటర్లు, సీనియర్ సిస్టమ్ ఆఫీసర్, సిస్టమ్ ఆఫీసర్, సిస్టమ్ అసిస్టెంట్, రికార్డ్ అసిస్టెంట్, ఆఫీస్ సబార్డినేట్లు, ప్రాజెక్ట్ లీడర్/ప్రాజెక్ట్ హెడ్, మాడ్యూల్ లీడర్లు/యూజర్ ఇంటర్ఫేస్(ఐఎ) వెబ్ డిజైనర్ల అదనపు పోస్టులకు అనుమతిని మంజూరు చేయాలని ఏపీ హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ ప్రభుత్వాన్ని కోరారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో వివిధ కేటగిరీలలో రెండు నలభై ఐదు (245) పోస్టులను మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



23 మే 2025 శుక్రవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:303

# 5 లక్షల మంది నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం

జూన్ 02న సాంక్షన్ లెటర్స్ అందించాలన్న ప్రభుత్వ లక్ష్యానికి సహకరించండి

అన్ని బ్యాంకులతో సమన్వయం చేసుకుంటూ రాజీవ్ యువ వికాస పథకాన్ని ముందుకు తీసుకువెళ్లడానికి రాష్ట్ర స్థాయి నోడల్ అధికారిని నియమించండి.

మానవ వనరుల అభివృద్ధి పట్ల ప్రత్యేక దృష్టి సారించిన ప్రజా ప్రభుత్వం

వేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ వైపు దేశం మొత్తం చూస్తున్నది

వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం ఆయిల్ ఫామ్ పంట రుణాల విషయంలో ఉదారంగా వ్యవహరించండి

12600 కోట్ల రూపాయలతో ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ప్రారంభించాం

సామాజిక బాధ్యతను నెరవేర్చే క్రమంలో బ్యాంకర్లు ముందంజలో ఉండాలి

రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమితి (ఎస్ఎల్బీసీ) సమావేశంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క




వార్తా 4 లో

## కోర్టు ఇచ్చిన తీర్పుపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు స్పందించిన పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్



**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:** పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై న్యాయస్థానం తీర్పు తమకు అనుకూలంగా ఇచ్చినట్లు, తామంతా నీతిమంతులైనట్లు చెప్పేందుకు కేటీఆర్ ప్రయత్నిస్తున్నారు

నాడు కాంగ్రెస్ పార్టీలో ఉన్న నాగం జనార్ధన్ రెడ్డి ఈ పథకంపై కోర్టులో కేసు వేశారు

ఆయన పూర్తి ఆధారాలతో ఆ రోజు న్యాయస్థానంలో కేసు వేశారు

ఆయనను బీఆర్ఎస్ పార్టీలో చేర్చుకుని ఆ కేసును నీరుగార్చేట్లు, వీగిపోయేట్లు వ్యవహరించారు

మీ పార్టీలో ఉన్న నాయకుడు మీ పార్టీ అధినేత కేసీఆర్‌పై ఎలా కొట్లాడతారు

దీంతో తామంతా నీతిమంతులమని, చేసిన అవినీతి మాయమైనట్లు కేటీఆర్ మాట్లాడుతున్నారు

దీనిపై సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాసి.....ఏ విచారణ కావాలో అడగండి

ధైర్యం ఉంటే...సీఐడీ విచారణ కావాలా...జుడిషియల్ విచారణ కావాలా అన్నది ప్రభుత్వానికి రాయండి

అప్పుడు అవినీతి ఏవిధంగా జరిగిందో బట్టబయలవుతుంది

నిజాయతీని నిరూపించుకునేందుకు కేటీఆర్ ముందుకు రావాలి

# పేదల ఆత్మగౌరవం పెంపొందించేలా సొంత ఇంటి కల సహకారం.

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.**

**వేములవాడ మున్సిపల్ పరిధిలో రెండవ విడత ఇందిరమ్మ ఇండ్లను కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తో కలిసి మంజూరి ఉత్తర్వుల పంపిణీ.**



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ అన్నారు.

వేములవాడ మున్సిపాలిటీ పరిధిలో రెండో విడత కింద 484 మంది ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఉత్తర్వులను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తో కలిసి పంపిణీ చేశారు.

ఇల్లు లేని నిరుపేదలకు మొదటి విడుదల ప్రభుత్వ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని తెలిపారు.

గతంలో అనేకసార్లు దరఖాస్తు చేసుకున్నప్పటికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రాలేదు అని ఆయన అన్నారు.

రాబోయే నాలుగు సంవత్సరాల పాటు ప్రతి సంవత్సరం అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుంది అని తెలిపారు.

ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మన ప్రాంతంలో 1000 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకున్నామని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

గతంలో పాలకులు వేములవాడ ఆలయానికి 100 కోట్లు విడుదల చేస్తామని మోసం చేశారని, నేడు ప్రజా ప్రభుత్వంలో వేములవాడ ఆలయ



అభివృద్ధిని చేస్తున్నామన్నారు.

వర్షాకాలం ముగిసిన తర్వాత మూడవ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి పూర్తి చేస్తామన్నారు.

గత ప్రభుత్వ సృష్టించిన ఆర్థిక విధ్వంసాన్ని సరిచేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద లబ్ధిదారులకు 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందిస్తుంది అని తెలిపారు.

400 అడుగుల నుంచి 600 అడుగుల లోపు ఇంటి నిర్మాణం జరిగితే నాలుగు దశల్లో గ్రీన్ ఛానల్ ద్వారా ఐదు లక్షల రూపాయల సహాయం అందుతుందని తెలిపారు.

బేస్మెంట్ దశలో ఒక లక్ష రూపాయలు, గోడల నిర్మాణం తర్వాత లక్ష రూపాయలు, స్లాబ్ వేసిన తర్వాత రెండు లక్షల రూపాయలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందుతుంది అని తెలిపారు.

సొంత ఇంటి స్థలం లేని నిరుపేదలకు కూడా రెండవ దశలో ఇండ్లు తప్పకుండా ఇస్తామని తెలిపారు.

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ భూమిలేని నిరుపేదలకు అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తి చేసి అందించేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామన్నారు.

ప్రభుత్వం రాబోయే రోజుల్లో భూమిలేని నిరుపేదలకు ఇంటి పట్టాల పంపిణీ చేయడానికి చర్యలు తీసుకుంటుంది అని తెలిపారు.

వేములవాడ పట్టణ పరిధిలో నేడు పంపిణీ చేసిన 484 ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులు 30 రోజులలోగా ప్రారంభించాలని తెలిపారు.

# రాష్ట్రంలో రైల్వే అభివృద్ధికి సహకరించండి

**హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 అనుమతించి, నిధులు కేటాయించాలి**

**ఆర్. ఆర్. ఆర్ కు సమాంతరంగా రైల్వే లైన్ నిర్మించాలి**

**కేంద్ర ప్రభుత్వానికి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి విజ్ఞప్తి**



హైదరాబాద్ / వరంగల్ :- తెలంగాణ రాష్ట్రంలో పరుగులు పెడుతున్న అభివృద్ధికి అనుగుణంగా రైల్వే వ్యవస్థ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణంగా సహకరించాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా పునరాభివృద్ధి చెందిన వరంగల్ రైల్వే స్టేషన్ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా "వీడియో కాన్ఫరెన్సింగ్ మాధ్యమం" ద్వారా ప్రారంభమైన కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమృత్ పథకం ద్వారా తెలంగాణలోని మూడు రైల్వే స్టేషన్లను ఎంపిక చేసి ఈ రోజు వరంగల్ రైల్వే స్టేషన్ ను దేశంలోని 103 రైల్వే స్టేషన్ల తో పాటు వర్చువల్ గా ప్రారంభిస్తున్న ప్రధాన మంత్రి మోదీకి అభినందనలు తెలియజేస్తున్నాను.

ప్రపంచంలోని ముఖ్య నగరాలకు ధీటుగా హైదరాబాద్ మహానగరం అభివృద్ధి చెందుతుంది. వరంగల్ జిల్లాను కూడా అలా అభివృద్ధి చేయాలన్నదే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇటు సౌత్ సెంట్రల్ రైల్వేకి, అటు నార్త్ సెంట్రల్ రైల్వేకి మధ్యగా ఉన్న కాజీపేట రైల్వే స్టేషన్ ను డివిజన్ గా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు.



రూ. 24,500 కోట్ల వ్యయంతో 76 కిలోమీటర్ల పరిధిలో రెండో విడత హైదరాబాద్ మెట్రో నిర్మాణ పనులను చేపట్టేందుకు వీలైనంత త్వరగా అనుమతులతో పాటు నిధులను విడుదల చేయాలని కోరారు. రీజనల్ రింగ్ రోడ్‌కు సమాంతరంగా రైల్వేలైన్ మంజూరు చేయాలని కోరారు. వికారాబాద్ - కృష్ణా మధ్య రైల్వేలైన్, కల్వకుర్తి - మాచర్ల రైలు మార్గాన్ని మంజూరు చేయాలని డోర్నకల్ - మిర్యాలగూడ (పాపటపల్లి- జాన్ పహాడ్),డోర్నకల్ - గద్వాల ప్రతిపాదిత రైలు మార్గాలను పున:పరిశీలించాలని కోరారు.

## కేసీఆర్ కు కవిత లెటర్

బీఆర్ఎస్ పట్ల కవిత తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారని ప్రచారం జోరుగా జరుగుతుండగా.. ఆమె పేరుతో తాజాగా బయటకు వచ్చిన ఓ లేఖ కలకలం రేపుతోంది. ఇందులో ఆమె బీఆర్ఎస్ రజతోత్సవ సభపై తన అభిప్రాయాన్ని వెల్లడించారు. నెగిటివ్ ? పాజిటివ్ ఫీడ్ బ్యాక్ అని కేసీఆర్ కు కవిత లేఖ రాసినట్లుగా చెబుతున్నారు.రజతోత్సవ సభలో కేసీఆర్ ప్రసంగంలోని ప్లస్, మైనస్ లను లేఖ ద్వారా వివరించారు కవిత. ఆపరేషన్ కగార్ ను వ్యతిరేకించడం , పహల్గం మృతులకు మౌనం పాటించాలని కోరడం , రేవంత్ పేరును ప్రస్తావించకుండానే కాంగ్రెస్ ప్రభుత్వం ఫెయిల్ అయిందని చెప్పడం బాగుందని లేఖలో పేర్కొన్నారు. నెగిటివ్ ఫీడ్ బ్యాక్ లో మాత్రం సంచలన అంశాలను ప్రస్తావించారు.మొత్తం ప్రసంగంలో కేవలం రెండు నిమిషాలు మాత్రమే బీజేపీని టార్గెట్ చేయడంతో, భవిష్యత్ లో బీజేపీతో బీఆర్ఎస్ పొత్తు పెట్టుకుంటుంది అనే సందేశం వెళ్లేందుకు కారణం అయిందని పేర్కొన్నారు. తనను జైలుపాలు చేసిన బీజేపీని విమర్శించకపోవడం వ్యక్తిగతంగా తనకు అసంతృప్తిని మిగిల్చినదని ప్రస్తావించారు.

# 5 లక్షల మంది నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం

ఉద్యోగ అవకాశాలు రానటువంటి నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించడానికి రాష్ట్రంలోఐదు లక్షల మందికి రాజీవ్ యువ వికాస పథకం సాంక్షన్ లెటర్స్ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం దినోత్సవం జూన్ 02న అందించాలని ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి బ్యాంకర్లు సహకరించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కోరారు. గురువారం హైదరాబాదులో జరిగిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమితి SLBC సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

విద్యాబుద్ధులు నేర్చిన మానవ వనరులు ఖాళీగా ఉండటం వల్ల లాభం కంటే, సమాజానికి నష్టమే ఎక్కువగా ఉంటుందని, ఆ నష్టం జరగకుండా ఉండాలని వారి మేధస్సును ఉత్పత్తి రంగంలో వినియోగించి జిడిపి కి పెద్ద ఎత్తున ఉపయోగం ఉండే విధంగా రాజీవ్ యువ వికాస పథకం తీసుకువచ్చామని వివరించారు. ఐదు లక్షల మంది యువతకు 9 వేల కోట్ల రూపాయలు సాయం చేసే పథకం దేశ చరిత్రలో ఏ రాష్ట్రం కూడా తీసుకురాలేదని అన్నారు. పెద్ద ఎత్తున తీసుకొస్తున్న ఈ పథకాన్ని మంచి మనసుతో బ్యాంకర్లు ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. రాజీవ్ యువ వికాస పథకానికి రాష్ట్ర ప్రభుత్వం 6,250 కోట్ల రూపాయలు సబ్సిడీ రూపేణా ఇస్తున్నదని తెలిపారు. గతంలో యువతకు స్వయం ఉపాధి కింద రుణాలు ఇచ్చే సమయంలో 70 శాతం రుణం, 30 శాతం సబ్సిడీ ఉండేదని ఇప్పుడు ఇది రివర్స్ గా ఉందన్న విషయాన్ని బ్యాంకర్లు గ్రహించాలన్నారు. 8 లక్షల కోట్ల రూపాయల పైబడి లక్ష్యంగా పెట్టుకున్న వార్షిక రుణ ప్రణాళికలో రాజీవ్ యువ వికాస పథకం కోసం బ్యాంకర్లు 0.2 శాతం మాత్రమే వెచ్చించాల్సి ఉంటుందన్నారు. చదువుకునే ప్రతి విద్యార్థికి ఫీజు రీయింబర్స్మెంట్ ఇచ్చి ప్రజా ప్రభుత్వం బాగా చదివిస్తున్నారు. తద్వారా విద్యలో నైపుణ్యం కలిగిన యువత ఒకవైపు ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు పొందుతున్నారని చెప్పారు. ఉద్యోగ అవకాశాలు రాని వారి మేధస్సును కూడా ఈ సమాజానికి వాడాలని వారి మేధస్సును వ్యాపారంలో కానీ ఉత్పత్తి రంగంలో వాడితే ఆ సమాజానికి మంచి మేలు జరుగుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, యావత్ మంత్రిమండలి ఆలోచన చేసి యువత కోసం ఈ పథకం తీసుకొచ్చామని వివరించారు. జూన్ 02న 5 లక్షల మంది యువతకు సాంక్షన్ లెటర్స్ పంపిణీ చేయాలన్న లక్ష్యాన్ని చేరుకోవడానికి ప్రత్యేక నోడల్ అధికారిని ఎస్ఎల్బీసీ కన్వీనర్ నియామకం చేయాలని కోరారు. ఈ పథకాన్ని క్షేత్రస్థాయిలో అన్ని బ్యాంకుల తో సమన్వయం చేసుకుంటూ రాష్ట్ర స్థాయి నోడల్ అధికారి పర్యవేక్షించాలని సూచించారు.

**మానవ వనరులపై ప్రత్యేక దృష్టి**

తెలంగాణ రాష్ట్రంలో మానవ వనరులను అభివృద్ధి చేయడానికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి ముందుకు వెళుతున్నదని చెప్పారు. ఇందుకోసం రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. విద్య పైన పెద్ద ఎత్తున దృష్టి సారించి స్కూల్ నుంచి యూనివర్సిటీ వరకు ప్రొఫెషనల్ కాలేజీల్లో చదివే ప్రతి విద్యార్థికి ఫీజు రీయింబర్స్మెంట్ ఇస్తూ విద్యావంతులైన మానవ వనరులను పెద్ద ఎత్తున ఈ సమాజానికి ఇవ్వడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదని వెల్లడించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ రాష్ట్రం వైపు దేశం మొత్తం చూస్తున్నదన్నారు. అభివృద్ధికి కావలసిన ఇంఫ్రాస్ట్రక్చర్ను రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్నదని చెప్పారు.

**వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యత**

ప్రజా ప్రభుత్వం వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని ఇందులోనూ ఉద్యానవన పంటలకు ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్రానికి కూడా డ్రీమ్ ప్రాజెక్ట్ అయిన ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. ఆయిల్ ఫామ్ పంటలకు రుణాలు ఇచ్చే విషయంలో బ్యాంకులో ఉదారంగా వ్యవహరించాలని కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారంగా రెండు లక్షల రుణాలు ఉన్న రైతులందరికీ ఏకకాలంలో 21 వేల కోట్ల రూపాయలను బ్యాంకుల్లో జమ చేశామని గుర్తు చేశారు. పెట్టుబడి సహాయంగా రైతులకు రైతు భరోసా అందిస్తున్నామని రైతు బీమా ప్రీమియం డబ్బులను కూడా ప్రభుత్వమే చెల్లిస్తున్నదని తెలిపారు.

12600 కోట్లతో ఇందిరా సౌర గిరి జల వికాసం అడవిలో అనాదిగా ఇబ్బందులు పడుతున్న అడవి బిడ్డల జీవన ప్రమాణాలు పెంచడానికి లక్ష్యంగా పెట్టుకొని ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ప్రారంభించినట్లు చెప్పారు. రాష్ట్రంలోని అటవీ ప్రాంతాల్లో ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు పొంది ఉన్న ఆరు లక్షల 70 వేల ఎకరాలను సౌర విద్యుత్తు ద్వారా సాగులోకి తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం 12,600 కోట్ల రూపాయలను కేటాయించామని వెల్లడించారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ఈ ఏడాది వడ్డీ లేకుండా 20 వేల కోట్లకు పైగా రుణాలు ఇచ్చామని, రానున్న నాలుగు సంవత్సరాల్లో లక్ష కోట్ల రూపాయలు రుణాలు ఇచ్చే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడమే కాకుండా రకరకాల వ్యాపారాలు చేసుకోవడానికి కావలసిన మార్గాలను కూడా ప్రభుత్వమే వారికి చూపిస్తున్నదని చెప్పారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్టీసీ లో అద్దె బస్సులు పెట్టుకోవడానికి సహకారం అందిస్తున్నామని, అదేవిధంగా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసుకోవడానికి కావలసిన సహాయ సహకారాలు అందిస్తున్నట్లు వివరించారు. రాష్ట్రంలో న్యూ ఎనర్జీ పాలసీ తీసుకువచ్చి 2030 సంవత్సరం నాటికి 20వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యంగా ప్రణాళికలు తయారు చేసుకొని ముందుకు వెళుతున్నట్లు చెప్పారు. హైదరాబాద్ మహానగరంలో మూసి పునర్జీవం కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళుతున్నదని వెల్లడించారు. ఔటర్ రింగ్ రోడ్ రీజినల్ రింగ్ రోడ్డు మధ్యన అనేక రకాలైన క్లస్టర్ తో పరిశ్రమల అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర అభివృద్ధిలో బ్యాంకర్లు భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. 2025-26 వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. సామాజిక బాధ్యతను నెరవేర్చే క్రమంలో బ్యాంకర్లు ముందంజలో ఉండాలని సూచించారు. ప్రభుత్వాలు బ్యాంకింగ్ రంగం రెండు కలిసి సామాజిక బాధ్యతను నెరవేర్చడానికి ముందుకు వెళితే సమాజంలో అశాంతి లేకుండా ఉంటుందన్నారు. సమాజం శాంతియుతంగా ఉంటేనే అభివృద్ధి ముందుకు వెళ్తుందని అన్నారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఎస్సీ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎన్ శ్రీధర్, ట్రైబల్ వెల్ఫేర్ సెక్రెటరీ శరత్, బీసీ వెల్ఫేర్ సెక్రెటరీ శ్రీధర్, ఆర్బిఐ రీజినల్ డైరెక్టర్ చిన్మోయ్ కుమార్, నాబార్డ్ సీజీఎం ఉదయ్ భాస్కర్, ఎస్బిఐ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ రాజేష్ కుమార్, ఎస్ ఎల్ బి సి కన్వీనర్ ప్రకాష్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# భూ విస్తీర్ణం, లావాదేవీలు బట్టి సర్వేయర్ల నియామకం

## ప్రతి మండలానికి 6 నుంచి 8 మంది
## నక్షా లేని గ్రామాల్లో గ్రామసభలు పూర్తి
## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్ :- తెలంగాణ రాష్ట్రంలో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం లక్ష్యంగా లైసెన్స్డ్ సర్వేయర్ల నియామకం చేపడుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. తొలివిడతలో ఐదువేల మంది లైసెన్స్డ్ సర్వేయర్లను తీసుకోబోతున్నామని తెలిపారు. నక్షా లేని గ్రామాలు, లైసెన్స్డ్ సర్వేయర్ల శిక్షణపై గురువారం నాడు మంత్రి అధికారులతో సమీక్షించారు. వీరికి ఈనెల 26వ తేదీ నుంచి ఆయా జిల్లా కేంద్రాల్లోనే శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తామని మంత్రి గారు తెలిపారు. రెండు నెలల పాటు వీరికి శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. దరఖాస్తుదారులు సోమవారం రోజు ఆయా జిల్లా సర్వే అధికారులను సంప్రదించాలని సూచించారు. శిక్షణ పూర్తైన వెంటనే ఆయా మండలాల్లో భూవిస్తీర్ణం , భూ లావాదేవీలను బట్టి ఆరు నుంచి ఎనిమిది మంది సర్వేయర్లను నియమిస్తామని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రతిగ్రామంలో మండలంలో రెవెన్యూ డివిజన్లో పట్టణ ప్రాంతాల్లో భూములకు సంబంధించిన అనేక పంచాయితీలను ఈ సర్వేయర్ల ద్వారా శాశ్వత భూ పరిష్కారం చూపుతామని ఆశాభావం వ్యక్తం చేశారు. రిజిస్ట్రేషన్ సమయంలో ఎమ్మార్వో, సబ్ రిజిస్ట్రార్ దగ్గర భూములకు సంబంధించిన డాక్యుమెంట్లతోపాటు సర్వే పత్రాన్ని కూడా జత పరచాలని భూభారతి చట్టంలో పేర్కొనడం జరిగింది. ఇందుకు అనుగుణంగానే సర్వే విభాగాన్ని పూర్తి స్థాయిలో బలోపేతం చేస్తున్నామని తెలిపారు. నెలరోజుల్లో సర్వే ప్రక్రియ పూర్తి రాష్ట్రంలో నిజాం కాలం నుంచి సర్వే జరగని ,ఇప్పటివరకు సర్వే రికార్డులు లేని 413 నక్షా గ్రామాలలో రీసర్వే చేపడుతున్నామని ఇందులో భాగంగా ప్రయోగాత్మకంగా మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం సలార్ నగర్ , జగిత్యాల్ జిల్లా భీర్పూర్ మండలం కొమ్మనాపల్లి ( కొత్తది) గ్రామం, ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమడ , ములుగు జిల్లా వెంకటాపురం మండలం నూగురు, సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండలం షాహిద్ నగర్ గ్రామాలను ఎంపిక చేసినట్లు తెలిపారు ఐదు గ్రామాల్లో ముందుగా గ్రామసభలు నిర్వహించి సర్వేకు సంబంధించిన అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం జరిగింది. నెలరోజుల్లో ఈ సర్వే ప్రక్రియ పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.

రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి నిర్ణయాలు తీసుకున్నా ఏ సంస్కరణలు చేపట్టినా ప్రజాకోణంలో ఆలోచించి తీసుకుంటుందని ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో అధికారులు పనిచేయాలని మంత్రి పొంగులేటి సూచించారు.

# విశాఖలో వైసీపీ రిపర్...

విశాఖపట్టణం, మే 22, ఉత్తరాంధ్ర అంతటా ప్రభంజనం వీచినా, వైసీపీ విజయం కోసం పరితపిస్తున్న ఆ ప్రాంతం మరేదో కాదు..స్టీల్ సిటీ విశాఖనే. 2019 ఎన్నికల్లో రాష్ట్ర మంతటా ప్రభంజనం సృష్టించినా విశాఖ సిటీలో మాత్రం వైసీపీ అంతగా ప్రభావం చూపలేకపోయింది. విశాఖ నాలుగు దిక్కులూ సైకిల్ పార్టీకే జై కొట్టాయి. విశాఖ అర్బన్ లో వైసీపీ అంతగా ప్రభావం చూపించలేకపోయింది. 2021లో జరిగిన జీవీఎంసీ ఎన్నికల్లో కూడా వైసీపీ బొటా బొటీ మెజారిటీనే సాధించింది. 30కి పైగా కార్పొరేషన్ వార్డులను టీడీపీ గెలుచుకుంది.ఇక మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో కూడా వైసీపీ పూర్తిగా తుడుచుకుపెట్టుకుపోగా..టీడీపీ రాష్ట్రస్థాయిలో 90శాతం మెజార్టీలను సాధించి రికార్డు సృష్టించింది. విశాఖను రాజధాని చేస్తామని ఎన్నికల బరిలోకి దిగినా సరే జనం మాత్రం కూటమివైపే మొగ్గుచూపారు. ఇక్కడ విజయం కోసం వైసీపీ ఎన్ని ప్రయోగాలు చేసినా సరే అందని పార్టీకి అందని ద్రాక్ష మాదిరే అవుతోందే తప్ప సక్సెస్ కాలేకపోతోంది.విశాఖలో వైసీపీని గాడిలో పెట్టేందుకు పార్టీ అధిష్టానం ఎన్నో రకాల ప్రయత్నాలు చేస్తూ వస్తోంది. ఉత్తరాంధ్ర రీజినల్ కో ఆర్డినేటర్ గా తొలుత విజయసాయి రెడ్డిని?ఆ తర్వాత వైవీ సుబ్బారెడ్డికి బాధ్యతలు అప్పగించినా సేమ్ సీన్ రిపీట్ అయింది. దీంతో ఇప్పుడు లేటెస్ట్ గా రీజనల్ కో ఆర్డినేటర్ గా కాకినాడ జిల్లాకు చెందిన కురసాల కన్నబాబుకు బాధ్యతలు అప్పగించారు.ఉత్తరాంధ్రాతో పాటు విశాఖలో ఓసీ కాపులు ఎక్కువగా ఉన్నారన్న కారణంతో సామాజిక కోణంలో ఆయన నియామకం జరిగిందన్న చర్చ నడుస్తోంది. అయితే కురసాలకు తోడుగా బీసీ నేత ప్రకాశం జిల్లాకు చెందిన సీనియర్ పొలిటీషియన్ కదిరి బాబూరావుని కూడా విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గం పరిశీలకులుగా ఇటీవలే వైసీపీ అధిష్టానం నియమించింది.ఇలా పార్టీ కో ఆర్డినేటర్ లు, పరిశీలకులు, ఇన్ చార్జిలు సంగతి పక్కన పెడితే విశాఖ వైసీపీలో నాయకులకు కొదలేలేదు. అయితే వీరి మధ్య కో ఆర్డినేషన్ అంతగా లేదన్నట్లుగా జిల్లా రాజకీయాల్లో వార్తలు విన్పిస్తున్నాయి. విశాఖలో పార్టీని పటిష్టం చేయాల్సిన బాధ్యత కాకినాడకు చెందిన కురసాల కన్నబాబు ప్రకాశం జిల్లాకు చెందిన బాబూరావు వీరిద్దరిపై ఉంది.వీరిద్దరూ తొలుత జిల్లాలో ఉన్న సీనియర్లు, జూనియర్లే కాకుండా స్థానిక నాయకులు, స్థానికేతర నాయకులు ఇలా అందరినీ కలుపుకుని పోవాల్సిన అవసరం ఉందన్న వాదన విన్పిస్తోంది. సామాజికవర్గాలవారీగా ఈక్వేషన్లను సరిచూసుకుంటూ ముందుకు సాగాలి. వీటన్నింటి కంటే ముందుగా పార్టీ క్యాడర్ లో ఉన్న నిస్తేజాన్ని పోగొట్టి వారిలో ఉత్సాహాన్ని నింపేలా కార్యక్రమాలు చేపట్టాల్సిందేనని కొందరు కుండబద్దలు కొడుతున్నారు.వచ్చే ఏడాది స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో విశాఖలో వైసీపీని బలోపేతం చేయకపోతే మరోసారి సేమ్ సీన్ రిపీట్ అయ్యే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే ఇందుకు అనేక రిపేర్లు చేయాల్సి ఉందంటున్నారు. మరి ఆ రిపేర్లకు పార్లమెంట్ పరిశీలకలుగా వచ్చిన బాబూరావు హ్యాండ్ ఎంతవరకూ కలసి వస్తుందో..ఆయన లక్కీ హ్యాండ్ అవుతారా లేదా అన్నది తొందర్లో చూడాల్సి ఉందని పార్టీలో చర్చ నడుస్తోంది.

# కుంకీ ఏనుగుల రాక
## రెండు దశాబ్దాల సమస్యకు పరిష్కారం

తిరుపతి, విజయనగరం మే 22, ఆపరేషన్ కుంకీ ఏనుగులు పూర్తైంది. అడవి ఏనుగుల దాడులతో ఇబ్బందులు పడుతున్న ఏపీ రైతులకు ఇక ఊరట లభించనుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషి ఫలించి.. కర్ణాటక నుంచి నాలుగు కుంకీ ఏనుగులు ఆంధ్రప్రదేశ్‌కు వస్తున్నాయి. బెంగళూరులోని విధానసౌదలో జరిగిన కార్యక్రమంలో కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమక్షంలో కుంకీ ఏనుగులను కర్ణాటక ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అప్పగించింది. వాస్తవానికి ఆరు కుంకీ ఏనుగులను అప్పగించాల్సి ఉన్నప్పటికీ.. రెండు ఏనుగుల ఆరోగ్య కారణాల రీత్యా తొలి విడతగా నాలుగు కుంకీ ఏనుగులను అప్పగించారు. మరో విడతలో మరో రెండు కుంకీ ఏనుగులను అప్పగించనున్నారు.కర్ణాటక ప్రభుత్వం దేవా, కృష్ణ, అభిమన్యు, మహేంద్ర అనే నాలుగు కుంకీ ఏనుగులను ఆంధ్రప్రదేశ్‌కు అప్పగించింది. వీటిని పలమనేరులోని ఎలిఫెంట్ హబ్‌కు తరలిస్తారు. కర్ణాటకకు చెందిన మావటీలు రెండు నెలలపాటు కుంకీ ఏనుగులతో ఉండి ఆంధ్రప్రదేశ్ మావటీలకు వాటి సంరక్షణ తదితర అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు.కుంకీ అనేది పర్షియన్ పదం నుంచి వచ్చింది. కుమక్ అనే పర్షియన్ పదం నుంచి కుంకీ ఉద్భవించింది. కుమక్ అంటే పర్షియన్‌లో సాయం అని అర్థం. బెంగాల్ నుంచి తమిళనాడు వరకూ ముఖ్యంగా ఈశాన్య రాష్ట్రాలలో కుంకీ ఏనుగుల వినియోగం ఎక్కువ.ఏపీలోని సరిహద్దు ప్రాంతాల్లో గజరాజుల సంచారం ఎక్కువ. ముఖ్యంగా తిరుపతి, చిత్తూరు వంటి జిల్లాలలో ఏనుగుల సంచారం అధికం. అడవి ఏనుగులు గుంపులు గుంపులుగా అడవిలో నుంచి వచ్చి పంట పొలాలపై పడి నష్టం కలిగించే ఘటనలు నిత్యం జరుగుతూనే ఉన్నాయి కొన్ని సందర్భాల్లో ఊర్లల్లోకి కూడా ప్రవేశించి దాడులు చేస్తున్న ఘటనలు అప్పుడప్పుడూ చోటుచేసుకుంటున్నాయి. గడిచిన 20 ఏళ్లుగా ఈ సమస్య ఏపీ సరిహద్దు ప్రాంతాల వాసులను వేధిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనాలని పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. కుంకీ ఏనుగులను ఏపీకి అప్పగించేలా కర్ణాటక ప్రభుత్వంతో చర్చలు జరిపారు. ఈ చర్చలు ఫలించి కుంకీ ఏనుగులు ఏపీకి వస్తున్నాయి.అడవి ఏనుగులను అడ్డుకుని, తరిమికొట్టేలా కుంకీ ఏనుగులకు ప్రత్యేక శిక్షణ అందిస్తారు. ఎక్కడైనా అడవి ఏనుగుల గుంపు దాడికి దిగితే.. కుంకీ ఏనుగులను అక్కడ రంగంలోకి దింపుతారు. ఏనుగుల గుంపును అడ్డుకోవటంలో, వాటిని తరిమికొట్టడంలో కుంకీ ఏనుగులకు ప్రత్యేక ట్రైనింగ్ ఇస్తారు. అలాగే గాయపడిన, లేదా అడవిలో ఎక్కడైనా చిక్కుకున్న అడవి ఏనుగును రక్షించడానికి కూడా కుంకీ ఏనుగులను ఉపయోగిస్తారు.

**మగ ఏనుగులనే కుంకీలుగా ఎందుకు?**

కుంకీ ఏనుగులుగా సాధారణంగా మగవాటినే ఎంపిక చేస్తారు. మగ ఏనుగులు మాత్రమే అడవిలో ఒంటరిగా తిరుగుతుంటాయి. అలాగే కుంకీ ఏనుగులుగా వ్యవహరించాలంటే బలంగా, శారీరకంగా దృఢంగా ఉండాలి. భారీ వస్తువులను మోసే పనులకు, అటవీ ప్రాంతాలలో రవాణాకు వీటిని ఉపయోగిస్తారు. దీంతో బలంగా ఉండే మగ ఏనుగులను మాత్రమే చిన్నప్పుడే కుంకీ ఏనుగులుగా ఎంపిక చేసి.. కొన్ని నెలల పాటు శిక్షణ ఇస్తారు. ఆ తర్వాత మాత్రమే కుంకీ ఏనుగులుగా ఆపరేషన్ల కోసం ఉపయోగిస్తారు. మదపుటేనుగులను అడ్డుకుని అడవిలోకి తరిమికొట్టేందుకు వీటిని ప్రత్యేక శిక్షణ ఇస్తారు.మనుషుల ఆదేశాలను కచ్చితంగా పాటించేలా కుంకీ ఏనుగులకు ప్రత్యేక శిక్షణ అందిస్తారు. మాహూత్ (ఏనుగు సంరక్షకుడు) ఇచ్చే ఆదేశాలను అర్థం చేసుకుని ఈ కుంకీ ఏనుగులు పనిచేస్తాయి. ఈ ఏనుగులు మనుషులతో సన్నిహితంగా ఉంటాయి. అలాగే ఇతర ఏనుగులతో కూడా సామరస్యంగా కలిసిపోతాయి. సాధారణంగా ఆసియా ఏనుగులను కుంకీ ఏనుగులుగా ఎంపిక చేస్తుంటారు. అయితే మగ ఏనుగులు "మస్త్" అనే హార్మోనల్ దశలోకి వెళ్లినప్పుడు చాలా ఆక్రోశంగా మారతాయి. ఈ సమయంలో అవి ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది. ఈ సమయంలో వాటికి శిక్షణతోపాటు నిగ్రహించడానికి అనుభవజ్ఞులైన మహత్‌లు అవసరమవుతారు

# ఏపీలో మరో గ్రీన్ ఫీల్డ్

విశాఖపట్టణం, మే 22,విశాఖపట్నం నగరాన్ని ఆర్థిక రాజధానిగా తీర్చిదిద్దేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా హైదరాబాద్ తరహాలో విశాఖలో సెమీ రింగ్ రోడ్డు నిర్మించాలని నిర్ణయించారు. 85 కిలోమీటర్ల మేర ఆరు వరుసలుగా ఈ రోడ్డు ఉండనుంది. రాంబిల్లి నుంచి భోగాపురం వరకు అర్ధ చంద్రాకారంలో దీనిని నిర్మించాలని యోచిస్తున్నారు. దీనికి సంబంధించిన ప్రణాళికలను వీఎంఆర్‌డీఏ సిద్ధం చేస్తోంది. త్వరలోనే విశాఖపట్నం మెట్రో ప్రాజెక్టు పనులు కూడా ప్రారంభం కానున్నాయి. విశాఖపట్నం నగరాన్ని ఆర్థిక రాజధానిగా తీర్చిదిద్దుతామన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో విశాఖపట్నం అభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటోంది. పట్టణ రవాణా, మౌలిక సదుపాయాలు, పరిశ్రమల ఏర్పాటు, గృహ నిర్మాణం వంటి రంగాలలో విశాఖపట్నంలో అనేక అభివృద్ధి పనులు చేపడుతోంది. ఈ క్రమంలోనే విశాఖ నగరానికి మణిహారంగా నిలిచేలా సెమీ రింగ్‌రోడ్డు నిర్మించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. ఏపీ పురపాలకశాఖ మంత్రి పొంగూరు నారాయణ ఈ విషయాన్ని వెల్లడించారు. హైదరాబాద్ రింగ్ రోడ్డు తరహాలో విశాఖలో సెమీ రింగ్‌రోడ్డు నిర్మించనున్నట్లు నారాయణ వెల్లడించారు.అలాగే విశాఖపట్నం మెట్రో నిర్మాణ పనులను అక్టోబర్ నెల నుంచి మొదలు పెట్టనున్నట్లు మంత్రి నారాయణ వెల్లడించారు. విశాఖ మెట్రోకి సంబంధించి డబుల్ డెక్కర్ మెట్రో కింద కేంద్రానికి డీపీఆర్ ఇచ్చినట్లు వివరించారు. మరోవైపు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణ పనులను వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి పూర్తి చేస్తామని నారాయణ తెలిపారు. భోగాపురం విమానాశ్రయానికి అనుసంధానంగా 22 రోడ్లు ప్రతిపాదించామని.. అందులో 15 రోడ్లు పూర్తి అవుతున్నాయన్నారు. 115 రోజుల్లో మిగిలిన రోడ్లను పూర్తిచేస్తామని వెల్లడించారు.మరోవైపు ఏపీ రాజధాని అమరావతిలో రింగ్ రోడ్డు నిర్మాణం తలపెట్టిన సంగతి తెలిసిందే. అమరావతి రింగ్ రోడ్డు తరహాలో విశాఖలోనూ రింగ్ రోడ్డు నిర్మించాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. అయితే సముద్రం, కొండలు అడ్డంకిగా ఉన్న నేపథ్యంలో విశాఖలో సెమీ రింగ్ రోడ్డు నిర్మించాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు.ఈ నేపథ్యంలోనే చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. మరోవైపు విశాఖ మధ్య నుంచి నేషనల్ హైవే వెళ్తోంది. అలాగే విశాఖపట్నం నుంచి భోగాపురం వరకూ కేంద్రం కోస్టల్ కారిడార్ ప్రతిపాదన చేసింది. దీంతో సగం రింగ్ రోడ్డు ప్లానింగ్ జరిగినట్టేనని అధికారులు చెప్తున్నారు. అనకాపల్లి జిల్లా రాంబిల్లి నుంచి తాళ్లపాలెం, అనకాపల్లి, కొత్తవలస మీదుగా విజయనగరం నుంచి భోగాపురాన్ని కలుపుతూ మిగతా సగం రింగ్ రోడ్డు నిర్మించాలని వీఎంఆర్‌డీఏ అధికారులు భావిస్తున్నారుఅనకాపల్లి, విశాఖపట్నంలతో కలవకుండా వాటి పై నుంచి విజయనగరం మీదుగా భోగాపురం వరకు అర్ధ చంద్రాకారంలో ఈ రింగ్ రోడ్డు నిర్మించాలని ఆలోచన చేస్తున్నారు. ఆరు వరుసలుగా మొత్తం 85 కిలోమీటర్ల మేరకు ఈ సెమీ రింగ్ రోడ్డు నిర్మించాలని వీఎంఆర్డీఏ భావిస్తోంది. అనకాపల్లి-పెందుర్తి-ఆనందపురం మీదుగా భోగాపురం ఎయిర్‌పోర్టు వరకూ ఈ సెమీ రింగ్ రోడ్డు వస్తుందని వీఎంఆర్డీఏ అధికారు?ల చెప్తున్నారు. సెమీ రింగ్ రోడ్డు నిర్మా?ణానికి అవసరమైన అలైన్‌మెంట్‌తో పాటుగా రింగ్ రోడ్డు పొడవు, వెడల్పు, నిర్మాణానికి అవసరమైన భూములు, వంతెనలు వంటి అంశాలపై అధ్యయనం చేసి రిపోర్టు తయారు చేయడానికి వీఎంఆర్‌డీఏ ఇప్పటికే కన్సల్టెంట్లను ఆహ్వానించింది.

# సర్వోన్నత వ్యవస్థల మధ్య ఎందుకీ సంవాదం

మన దేశంలో పరిపాలన రాజ్యాంగం ప్రకారం జరుగుతుంది. ఈ దేశంలో నియంతృత్వానికి చోటు లేదు. ఏకచత్రాధిపత్యానికి అవకాశం లేదు. ప్రజాస్వామ్యయుతంగా పరిపాలన సాగాలని రాజ్యాంగంలో అనేక నిబంధనలు పొందుపరిచారు.

సాధారణంగా రాజ్యాంగం ఇచ్చిన నిర్వచనం ప్రకారం రాష్ట్రపతి అంటే ఈ దేశానికి సర్వస్వం. ఒకరకంగా రాష్ట్రపతిని నిలువెత్తు రాజ్యాంగానికి ప్రతీకగా భావించాల్సి ఉంటుంది. మనదేశంలో వెలువడే ప్రతి ఉత్తర్వు పైన రాష్ట్రపతి సంతకం కచ్చితంగా ఉంటుంది. పరిపాలనలో నేరుగా జోక్యం చేసుకోకపోయినప్పటికీ.. మనదేశంలో సాగుతున్న పరిపాలన మొత్తం రాష్ట్రపతి కనుసన్నల్లోనే నడుస్తూ ఉంటుంది. మన దేశానికి సంబంధించి సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తికి రాష్ట్రపతి ప్రమాణ స్వీకారం చేయిస్తారు. అలాగే సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి రాష్ట్రపతి తో ప్రమాణ స్వీకారం చేస్తారు. ఇక మన దేశానికి సంబంధించి ప్రధాన న్యాయమూర్తిని డిసైడ్ చేసే రైట్.. దానికి సంబంధించిన అఫీషియల్ గెజిట్ డిక్లేట్ చేసే రైట్ ఇండియన్ ప్రెసిడెంట్ కు ఉంటుంది. అంతేకాదు ఎంతటి గొప్ప గొప్ప స్థానంలో ఉన్న వ్యక్తులైనా సరే.. వారు తప్పులు చేస్తే అభిశంసించి ఆస్థానం నుంచి బయటికి పంపించే అధికారం కూడా మన దేశ పార్లమెంటుకు ఉంటుంది. దానికి ఆమోదముద్ర వేసే హక్కు కూడా రాష్ట్రపతికి ఉంటుంది.. ఇలా చెప్పుకుంటూ పోతే మన రాజ్యాంగంలో ఎన్నో విశేషాలు.. ఎన్నో విశిష్టమైన నిబంధనలు కనిపిస్తూనే ఉంటాయి. మన దేశంలో వ్యవస్థలన్నీ అత్యంత కీలకంగా ఉంటాయి. అలాగని ఒక వ్యవస్థ గొప్పది.. ఇంకో వ్యవస్థ తక్కువని రాజ్యాంగం చెప్పలేదు. ఇక మన దేశానికి సంబంధించి ముఖ్యంగా మూడు కీలక వ్యవస్థలు ఉంటాయి. శాసన, న్యాయ, కార్య నిర్వహణ వ్యవస్థలు కలిసికట్టుగా పనిచేస్తాయి. అయితే రాజ్యాంగం ప్రకారం న్యాయ వ్యవస్థకు ఒక అదనపు అధికారం ఉంటుంది. రాజ్యాంగం ప్రకారం ఏ నిర్ణయమైనా సరే అమలు జరుగుతున్న తీరును పరిశీలించడం.. ఒకవేళ ప్రతికూల పరిస్థితులు ఎదురైతే నేరుగా రంగంలోకి దిగడం.. కీలకమైన నిర్ణయాలు తీసుకోవడం వంటి హక్కులు సర్వోన్నత న్యాయస్థానానికి ఉంటాయి. దేశం ఏదైనా కష్టకాలంలో ఉన్నప్పుడు కీలక నిర్ణయాలు తీసుకోవాలనుకుంటే రాష్ట్రపతి కార్యాలయం న్యాయవ్యవస్థను సంప్రదిస్తుంది. అవసరమైతే ఏవైనా సలహాలు తీసుకుంటుంది. ఇంతటి దృఢమైన రాజ్యాంగ ఉన్న మనదేశంలో.. నష్టపోగా కొత్త సమస్య ఏర్పడింది. అది కూడా రాజ్యాంగం ఆధారంగానే తలెత్తింది. అదేంటంటే రాష్ట్రపతి గవర్నర్లకు సంబంధించిన నిర్ణయాధికారాల విషయంలో ఒక బార్డర్, టైం పీరియడ్ విధించవచ్చా.. దానిని న్యాయ వ్యవస్థ శాశించగలదా అనేది చర్చకు దారితీస్తోంది. ఇక ఈ విషయం మీద దేశ సర్వోన్నత న్యాయస్థానం మూడు నెలల కాలంలో.. తన వద్దకు వచ్చిన ఒక దస్త్రాన్ని వెంటనే పూర్తిచేసి పంపాలని డెడ్ లైన్ విధించింది. ఒకవేళ అలా చేయని పక్షంలో ఆ బిల్లును ఓకే చేసినట్టుగానే భావించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. ఎప్పుడైతే ప్రధాన న్యాయస్థానం ఆ మాట చెప్పిందో.. రాష్ట్రపతి రంగంలోకి దిగారు. సుప్రీంకోర్టుకు ఈ విషయంలో ఏకంగా ఒక లెటర్ రాశారు. దీంతో దేశంలో అత్యంత బలవంతమైన రాజ్యాంగ వ్యవస్థల మధ్య ఇది సంకట పరిస్థితిని తీసుకొచ్చింది.. రాష్ట్ర పరిపాలనలో కీలకమైన గవర్నర్లు పంపించే బిల్లుల విషయంలో.. ఏదైనా ఒక నిర్ణయం తీసుకోవడానికి డెడ్ లైన్ విధిస్తూ సర్వోన్నత నేస్తానం ఇచ్చిన తీర్పుపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్పందించారు. అంతేకాదు సర్వోన్నత న్యాయస్థానానికి ఏకంగా పద్నాలుగు ప్రశ్నలు సంధించారు. అంతేకాదు తన అధికార పరిధిని ప్రశ్నించి.. ఏకంగా కాల పరిమితి విధించే స్థాయి సర్వోన్నత న్యాయస్థానానికి ఉందా అని రాష్ట్రపతి ఒక ధర్మ సందేహాన్ని వ్యక్తం చేశారు. తమిళనాడు ప్రభుత్వం, ఆ రాష్ట్ర గవర్నర్ మధ్య ఏర్పడిన వివాదం సర్వోన్నత న్యాయస్థానం దాకా వెళ్ళింది.. అయితే గవర్నర్లు పంపించే బిల్లులపై నిర్ణయం తీసుకోవడానికి రాజ్యాంగం లోని 201 అధికరణ ప్రకారం ప్రెసిడెంట్ కు డెడ్ లైన్ విధించింది. అయితే ఈ విషయంపై రాష్ట్రపతి సుప్రీంకోర్టుకు ఏకంగా ప్రశ్నావళిని సందిస్తూ మే 13న ఒక లెటర్ రాశారు. కాదు అందులో 143 అధికరణ ప్రకారం గవర్నర్లు, రాష్ట్రపతికి డెడ్లైన్ విధించే అధికారం సుప్రీంకోర్టుకు ఉందా అని ఆమె ప్రశ్నించారు. అధికరణ 201 కింద ఇండియన్ ప్రెసిడెంట్ డిసైడ్ చేసే నాన్ ఆబ్జెక్షన్స్ పై సర్వోన్నత న్యాయస్థానం డిఫరెంట్ వెర్ డిక్ట్ ఇచ్చిందని రాష్ట్రపతి గుర్తు చేశారు. దీనిపై లెఫ్ట్ పార్ట్ లతోపాటు, తమిళనాడు సీఎం స్టాలిన్ కూడా విమర్శలు చేశారు.. సర్వోన్నత న్యాయస్థానాన్ని రాష్ట్రపతి ఎలా వివరణ కోడతారని వారు ప్రశ్నించారు..ఒక రకంగా చూస్తే పార్లమెంట్లో ఎలాంటి చట్టం చేయాలనే విషయంపై ఎవరూ జోక్యం చేసుకోలేరు. చేసిన చట్టానికి సంబంధించి ఓకే చెప్పే విషయంలో ప్రెసిడెంట్ రైట్స్ ను క్వశ్చన్ చేయలేరని ఇంటలెక్చువల్స్ అభిప్రాయపడుతున్నారు.. కొన్ని చట్టాలు రాజ్యాంగానికి సంబంధించి అనుకూలంగా ఉండకపోవచ్చు. ప్రజల ప్రయోజనాలకు ఇబ్బందికరంగా ఉండొచ్చు. అయితే ఇలాంటి చట్టాలను నిలుపు చేయాల్సిన అవసరం ఉంటుందని కొంతమంది అంటుంటే.. అయితే ఒక పకడ్బందీగా డెడ్లైన్ లేకుంటే ప్రజలకు ప్రయోజనాలు దూరమవుతాయని వాదించేవారు కూడా ఉన్నారు.. రాష్ట్రపతి రాసిన లేఖలో.. ఏకంగా ప్రశ్నల పరంపర ఉన్న నేపథ్యంలో.. సర్వోన్నత న్యాయస్థానం ఎలా స్పందిస్తుందో చూడాల్సి ఉంది.

## 120 నుంచి 500 మిలియన్ డాలర్లకు పెరిగిన ఎగుమతులు

ముంబై, మే 22, (న్యూస్ పల్స్) టీవల విడుదలైన డేటా ప్రకారం దేశంలో పెట్రోలియం ఉత్పత్తులు, వజ్రాలు వంటి సాంప్రదాయ ఎగుమతులను అధిగమించి భారతదేశ స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు గత మూడేళ్లల్లో బాగా పెరిగాయి. అమెరికాకు దాదాపు ఐదు రెట్లు, జపాన్‌కు దాదాపు నాలుగు రెట్లు పెరిగాయి. స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 2023-24లో 15.57 బిలియన్ల డాలర్లు, 2022-23లో 10.96 బిలియన్ల డాలర్ల నుంచి 2024-25లో 24.14 బిలియన్ల డాలర్లకు చేరుకున్నాయి. గత ఆర్థిక సంవత్సరంలో భారతదేశం స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో అత్యధిక వృద్ధిని నమోదు చేసిన మొదటి ఐదు దేశాలు అమెరికా, నెదర్లాండ్స్, ఇటలీ, జపాన్, చెక్ రిపబ్లిక్‌గా ఉన్నాయి. అమెరికాకు భారతదేశం ఎగుమతులు 2022-23లో 2.16 బిలియన్ల డాలర్ల నుంచి 2023-24లో 5.57 బిలియన్ల డాలర్లకు, 2024-25లో 10.6 బిలియన్ల డాలర్లకు పెరిగాయి. ఎగుమతుల విషయంలో జపాన్‌లో కూడా గణనీయమైన ఎగుమతి వృద్ధి నమోదైంది. ఈ దేశానికి ఎగుమతులు 2022-23లో 120 మిలియన్ల డాలర్లకు నుంచి 2025 ఆర్థిక సంవత్సరంలో 520 మిలియన్ల డాలర్లకు పెరిగాయి. ఈ వేగవంతమైన పెరుగుదల వల్ల స్మార్ట్‌ఫోన్లు భారతదేశంలో అత్యధికంగా ఎగుమతి చేసిన వస్తువుల్లో ఒకటిగా మారిందని. పెట్రోలియం ఉత్పత్తులు, వజ్రాలు వంటి ఎగుమతులను అధిగమించడానికి దోహదపడిందని వాణిజ్య మంత్రిత్వ శాఖ అధికారి తెలిపారు. ఉత్పత్తి-సంబంధిత ప్రోత్సాహక (పీఎల్ఐ) పథకం వంటి ప్రభుత్వ పథకాల వల్ల వృద్ధి వేగంగా పెరిగిందని నిపుణులు చెబుతున్నారు. 'మేక్ ఇన్ ఇండియా' సర్వీస్ నివేదిక ప్రకారం 2024లో భారతదేశ స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో ఆపిల్, సామ్‌సంగ్ దాదాపు 94 శాతం వాటాను కలిగి ఉన్నాయి. 2024లో మేడ్-ఇన్- ఇండియా స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు సంవత్సరానికి 6 శాతం పెరిగాయి. 2025లో భారతదేశంలో స్మార్ట్‌ఫోన్ తయారీ వృద్ధి అంచనా 2025లో రెండంకెలలో పెరుగుతుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

## 27 వేల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్..

హైదరాబాద్, మే 22, రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు శుభవార్త అందించేందుకు సిద్ధమవుతోంది. వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న సుమారు 27 వేల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేయడానికి జాబ్ క్యాలెండర్‌ను రీషెడ్యూల్ చేస్తూ కసరత్తు చేపట్టింది. ఈ నిర్ణయం రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు కొత్త ఆశలు రేకెత్తిస్తోంది. పోలీస్, ఇంజినీరింగ్, గ్రూప్?3, గ్రూప్?4, మరియు ఇతర డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం పకడ్బందీ వ్యూహంతో ముందుకు సాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం గతంలో ప్రకటించిన జాబ్ క్యాలెండర్‌ను సమీక్షించి, దాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి రీషెడ్యూల్ చేస్తోంది. ఈ క్రమంలో వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను గుర్తించి, నోటిఫికేషన్ల జారీకి సన్నాహాలు చేస్తోంది. ఈ ప్రక్రియలో పారదర్శకత మరియు వేగవంతమైన రిక్రూట్‌మెంట్‌కు ప్రాధాన్యత ఇస్తున్నట్లు సమాచారం. ఈ ఉద్యోగాల భర్తీ ద్వారా రాష్ట్ర పరిపాలనా వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు, నిరుద్యోగ సమస్యను తగ్గించే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది.

శాఖల వారీగా ఉద్యోగాల వివరాలు

ప్రభుత్వం భర్తీ చేయనున్న 27 వేల ఉద్యోగాలు వివిధ శాఖలకు సంబంధించినవి. ఈ పోస్టుల వివరాలు ఇలా ఉన్నాయి.

పోలీస్ శాఖ: సుమారు 14 వేల ఉద్యోగాలు. ఇందులో కానిస్టేబుల్, సబ్?ఇన్‌స్పెక్టర్ వంటి పోస్టులు ఉన్నాయి. రాష్ట్రంలో శాంతిభద్రతలు, చట్టం అమలును మరింత బలోపేతం చేసేందుకు ఈ భర్తీ కీలకం.

ఇంజినీరింగ్ శాఖ: 2 వేల పోస్టులు. రాష్ట్రంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, సాంకేతిక ప్రాజెక్టులకు ఇంజినీర్ల నియామకం అవసరమని ప్రభుత్వం భావిస్తోంది.

గ్రూప్?3 మరియు గ్రూప్?4: వెయ్యి పోస్టులు. ఈ రెండు విభాగాలకు సిలబస్, అర్హతలు ఒకే విధంగా ఉండటంతో, ఒకే పరీక్ష ద్వారా ఈ ఉద్యోగాలను భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ (జీపీవో): 7 వేల జనరల్ పర్పస్ ఆఫీసర్ (జీపీవో) పోస్టులు. వివిధ శాఖల్లో అడ్మినిస్ట్రేటివ్ అవసరాలను తీర్చడానికి ఈ పోస్టులు కీలకం.

గ్రూప్?3, గ్రూప్?4 కోసం ఒకే పరీక్ష

గ్రూప్?3, గ్రూప్?4 పోస్టులకు సంబంధించిన సిలబస్, అర్హతలు సమానంగా ఉండటం వల్ల, ఈ రెండు విభాగాలకు ఒకే పరీక్ష నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ నిర్ణయం అభ్యర్థులకు సౌలభ్యం కల్పించడమే కాకుండా, రిక్రూట్‌మెంట్ ప్రక్రియను వేగవంతం చేస్తుంది. ఈ పరీక్షలో అభ్యర్థులు ఒకే సిలబస్ ఆధారంగా రెండు విభాగాలకు అర్హత సాధించే అవకాశం ఉంటుంది, దీనివల్ల సమయం, వనరులు ఆదా అవుతాయి.

రిక్రూట్‌మెంట్ ప్రక్రియలో పారదర్శకత

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ఈ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను పర్యవేక్షించనుంది. నోటిఫికేషన్లు జారీ అయిన తర్వాత, అర్హతలు, సిలబస్, పరీక్షల తేదీల వివరాలను టీఎస్‌పీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌లో ప్రకటించనుంది. ఈ ప్రక్రియలో పారదర్శకతను నిర్ధారించడానికి ఆన్‌లైన్ అప్లికేషన్ విధానం, డిజిటల్ హాల్ టికెట్లు, మరియు ఫలితాల ప్రకటనలు ఆన్‌లైన్‌లోనే అందుబాటులో ఉంటాయి.

అదనంగా, ఈ భర్తీ ప్రక్రియలో రిజర్వేషన్ నిబంధనలను కచ్చితంగా పాటించనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇతర వర్గాలకు చెందిన అభ్యర్థులకు నిబంధనల ప్రకారం రిజర్వేషన్‌లు కల్పించబడతాయి.

యువతకు ఆశాకిరణం..

ఈ 27 వేల ఉద్యోగాల భర్తీ నిర్ణయం రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడం ద్వారా రాష్ట్ర ఆర్థిక, సామాజిక అభివృద్ధిని సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఉద్యోగాల భర్తీ వల్ల రాష్ట్ర పరిపాలనా వ్యవస్థ మరింత బలోపేతమవుతుందని, అదే సమయంలో యువతకు కొత్త అవకాశాలు లభిస్తాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# 25 మెట్రిక్ టన్నుల పండ్లు తిరస్కరణకు రీజనేంటీ

ముంబై, మే 22, (న్యూస్ పల్స్)భారత మామిడిని అగ్రరాజ్యం అమెరికా తిరస్కరించడం చర్చనీయాంశంగా మారింది. అమెరికా నిర్ణయం వల్ల మన రైతులు భారీగా నష్టపోవాల్సి వచ్చింది. ఏకంగా 15 మామిడి షిప్ మెంట్లను తిరస్కరించడంపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. అసలు అమెరికా ఇలా ఎందుకు చేసింది? తప్పు ఎవరిది? అనేది హాట్ టాపిక్ గా మారింది. కాగా, అమెరికన్ ఇన్ స్పెక్టర్లు ప్రామాణిక తనిఖీ ప్రోటోకాల్‌ను పాటించడంలో విఫలమయ్యారని భారత్ ఆరోపించింది. ఈ విధానపరమైన లోపం వల్ల ఎగుమతిదారులు మామిడి సరుకును అక్కడే ధ్వంసం చేయాల్సి వచ్చిందని, గణనీయమైన ఆర్థిక నష్టం కలిగిందని వాపోయింది. మామిడి పండ్లు త్వరగా పాడైపోయే స్వభావం, తిరిగి పంపే రవాణ ఖర్చు ఎక్కువగా ఉండటం వల్ల? అమెరికాలో తిరస్కరించబడిన పండ్లను అక్కడే నాశనం చేయాలని ఎగుమతిదారులు నిర్ణయించారు. ఫలితంగా రూ.4 కోట్లు నష్టం వాటిల్లిందని అంచనా. ముంబైలో మామిడి ఎగుమతులకు కీలకమైన ఇర్రేడియేషన్ సౌకర్యాలలో ఒకటైన మహారాష్ట్ర రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ బోర్డు దీనిపై స్పందించింది. "అమెరికా ఇన్ స్పెక్టర్లు తొందరపడ్డారు. ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారు. సంబంధిత ఏజెన్సీలతో ఈ విషయాన్ని చర్చించలేదు. అమెరికాలోని వారి సీనియర్ కార్యాలయాలకు నేరుగా నివేదించారు. ఫలితంగా 15 షిప్ మెంట్ల మామిడి పండ్లు తిరస్కరించబడ్డాయి" అని తెలిపింది. తిరస్కరించబడిన కన్ సైన్‌మెంట్లలో 10 మంది ఎగుమతిదారుల పంపిన 25 మెట్రిక్ టన్నుల మామిడి పండ్లు ఉన్నాయి. మే 8, 9 తేదీలలో సౌకర్యం వద్ద ఇర్రేడియేషన్ చేయబడ్డాయి.

ఓూంఓః ప్రకారం, అమెరికాకి మామిడి ఎగుమతికి అవసరమైన క్లియరెన్స్ డాక్యుమెంట్, ఖఖఖ203 జారీ చేయడానికి ముందు ఇన్ స్పెక్టర్లు తమను సంప్రదించి ఉంటే ఈ సమస్య పరిష్కారం అయ్యేదని అభిప్రాయపడింది. లాస్ ఏంజిల్స్, శాన్ ఫ్రాన్సిస్కో, అట్లాంటాతో సహా అమెరికాలోని ప్రధాన ఎంట్రీ పాయింట్ల వద్ద ఎగుమతులు నిలిచిపోయాయి. ఆ పండ్లు ఇర్రేడియేషన్ చేయబడ్డాయి. ఇర్రేడియషన్ అంటే.. తెగులు నిర్మూలన ప్రక్రియ. ముంబైలోని ఱూఆం నియమించిన ఇన్ స్పెక్టర్ పర్యవేక్షణలో ఈ ప్రక్రియ జరిగిందని వివరించారు. ఇర్రేడియేషన్ ఎక్స్‌పోజర్ స్థాయిలను ట్రాక్ చేయడానికి ఉపయోగించే డోసిమీటర్ రీడింగ్‌లను తనిఖీ ప్రక్రియలో ఫెసిలిటీ సిబ్బంది సరిగ్గా నమోదు చేయలేదని తెలుస్తోంది. తాత్కాలికంగా ఎదురుదెబ్బ తగిలినప్పటికీ, ముంబై ఇర్రేడియేషన్ ఫెసిలిటీలో కార్యకలాపాలు తిరిగి ప్రారంభమయ్యాయి.

మే 11 నుంచి 18 మధ్య, ముంబై ఫెసిలిటీ నుండి మామిడి ఎగుమతులు తిరిగి పుంజుకున్నాయి. 53,072 బాక్సులు ? 185.75 మెట్రిక్ టన్నులకు సమానం. 39 కన్ సైన్‌మెంట్‌లలో అమెరికాకు రవాణ చేయబడ్డాయని ఓూంఓః నివేదించింది. భారత్ ప్రస్తుతం అమెరికాకు మామిడి పండ్లను ఎగుమతి చేయడానికి 3 యుఎస్‌డిఎ-ఆమోదించిన ఇర్రేడియేషన్ ఫెసిలిటీలను ఉపయోగిస్తోంది.

అవి ముంబై, బెంగళూరు, అహ్మదాబాద్‌లో ఉన్నాయి. ఇటీవలి ఎదురుదెబ్బ తగిలినా.. అమెరికాకు భారత మామిడి ఎగుమతులు వేగంగా జరుగుతున్నాయి. ఈఱ24లో ఎగుమతి విలువ 130 శాతం పెరిగి 10 మిలియన్ డాలర్లకు చేరుకుంది. గత సంవత్సరం ఇది 4.36 మిలియన్ డాలర్లు. అల్ఫోన్సో, కేసర్, బంగనపల్లి, హిమాయత్ వంటి మామిడి రకాలు ఇప్పటికే అమెరికాలో మార్కెట్ యాక్సెస్‌ను పొందాయి. ఉత్తర భారత రకాలైన రాస్పురి, లాంగ్రా, చౌసా, దశేరి ఇర్రేడియేషన్ చికిత్స కోసం కూడా అనుమతి పొందాయి.

# దౌత్య యుద్ధం మొదలైంది

న్యూఢిల్లీ, మే 22, (న్యూస్ పల్స్) పాకిస్థాన్ ప్రోత్సహిస్తున్న సీమాంతర ఉగ్రవాదాన్ని అంతర్జాతీయ వేదికలపై బహిర్గతం చేసేందుకు భారత్ 'ఆపరేషన్ సిందూర్ ఔట్‌రీచ్' పేరుతో దౌత్య యుద్ధాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో భాగంగా, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ఎంపీలు, మాజీ దౌత్యవేత్తలతో కూడిన అఖిలపక్ష బృందాలు మే 21న 33 దేశాలకు పర్యటనలు చేపట్టాయి. ఈ బృందాలు ఐక్యరాష్ట్ర సమితి (ఐరాస) భద్రతా మండలి సభ్య దేశాలతోపాటు భవిష్యత్తులో ఈ మండలిలో చేరే అవకాశం ఉన్న దేశాలను లక్ష్యంగా చేసుకున్నాయి. ఈ పర్యటనల ద్వారా పాకిస్థాన్ ఉగ్రవాద సహకారాన్ని బహిర్గతం చేయడంతో పాటు, భారత్ దృఢమైన వైఖరిని అంతర్జాతీయ సమాజానికి వివరించడం లక్ష్యంగా ఉంది. ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు మరణించారు. ఈ దాడికి బాధ్యత వహిస్తూ, పాకిస్థాన్ ఆధారిత ఉగ్రవాద సంస్థలు ఉన్నాయని భారత్ ఆరోపించింది. దీనికి ప్రతీకారంగా, భారత సైన్యం మే 7 నుంచి?10 వరకు 'ఆపరేషన్ సిందూర్'ను చేపట్టి, పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే)లోని 9 ఉగ్రవాద శిబిరాలను నాశనం చేసింది. ఈ ఆపరేషన్‌లో 13 వైమానిక స్థావరాలు, జాతీయ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ, వందలాది డ్రోన్లు, 70 మందికి పైగా పాక్ సైనిక సిబ్బంది హతమయ్యారు. పాకిస్థాన్ ఎదురుదాడి ప్రయత్నాలను భారత సైన్యం సమర్థవంతంగా తిప్పికొట్టింది,

పాకిస్థాన్ ఉగ్రవాద సహకారాన్ని అంతర్జాతీయంగా బహిర్గతం చేసేందుకు భారత్ ఏడు అఖిలపక్ష బృందాలను ఏర్పాటు చేసింది. ఈ బృందాలు 33 దేశాల్లో పర్యటించి, ఆయా దేశాల ప్రభుత్వాధినేతలు, పార్లమెంటేరియన్లు, మేధావులు, మరియు మీడియా ప్రతినిధులతో సమావేశమై భారత్ దృక్పథాన్ని వివరిస్తాయి. మే 21, 2025న ఈ పర్యటనలు ప్రారంభమయ్యాయి, ఇందులో రెండు బృందాలు జపాన్, యూఏఈకి బయల్దేరాయి.

సంజయ్ ఝా బృందం: జేడీయూ ఎంపీ సంజయ్ ఝా నేతృత్వంలోని ఈ బృందం జపాన్, ఇండోనేసియా, మలేసియా, దక్షిణ కొరియా, సింగపూర్‌లలో పర్యటిస్తుంది. ఈ బృందంలో బీజేపీ ఎంపీలు అపరాజితా సారంగి, బ్రిజ్లాల్, హేమాంగ్ జోషి, ప్రధాన్ బారువా, తృణమూల్ కాంగ్రెస్ నేత అభిషేక్ బెనర్జీ, సీపీఎం నేత జాన్ బ్రిట్టాస్, కాంగ్రెస్ నేత సల్మాన్ ఖుర్షీద్, మరియు మాజీ దౌత్యవేత్త మోహన్ కుమార్ ఉన్నారు.

శ్రీకాంత్ శిందే బృందం: శివసేన ఎంపీ శ్రీకాంత్ శిందే నేతృత్వంలోని ఈ బృందం డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, సియెర్రా లియోన్, లైబీరియాలో పర్యటిస్తుంది. ఈ బృందం మే 21 రాత్రి 9 గంటలకు యూఏఈకి బయల్దేరనుంది.

33 దేశాల ఎంపిక..

ఈ 33 దేశాల ఎంపిక వెనుక ఒక వ్యూహాత్మక ఉద్దేశం ఉంది. బీజేపీ ఎంపీ అపరాజితా సారంగి వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ దేశాలలో 15 ఐరాస భద్రతా మండలి సభ్య దేశాలు (5 శాశ్వత సభ్య దేశాలు: అమెరికా, రష్యా, చైనా, బ్రిటన్, ఫ్రాన్స్, 10 తాత్కాలిక సభ్య దేశాలు) ఉన్నాయి. మిగిలిన దేశాలు భవిష్యత్తులో భద్రతా మండలిలో చేరే అవకాశం ఉన్నవి లేదా అంతర్జాతీయ వేదికలపై భారత్ దృక్పథాన్ని సమర్థించే దేశాలు. విదేశీ వ్యవహారాల కార్యదర్శి విక్రమ్ మిస్రీ మంగళవారం (మే 20, 2025) ఈ బృందాలతో సమావేశమై, ఈ దేశాల ఎంపిక వెనుక ఉన్న వ్యూహాత్మక కారణాలను వివరించారు. ఈ దేశాలు ఐరాసలో భారత్ దౌత్య ప్రభావాన్ని పెంచడంలో, పాకిస్థాన్‌పై ఒత్తిడి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు.

దౌత్య యుద్ధం లక్ష్యాలు

ఈ అఖిలపక్ష బృందాలు ఆయా దేశాలలో నిర్వహించే చర్చల ద్వారా కింది లక్ష్యాలను సాధించడానికి ప్రయత్నిస్తాయి..

పాకిస్థాన్ ఉగ్రవాద సహకారం బహిర్గతం: పహల్గాం దాడి వంటి ఉగ్రవాద కార్యకలాపాలకు పాకిస్థాన్ అందిస్తున్న మద్దతును ఆధారాలతో సహా వివరించడం.

ఆపరేషన్ సిందూర్ యొక్క న్యాయబద్ధత: భారత్ యొక్క దాడులు దేశ రక్షణ మరియు ఉగ్రవాద నిర్మూలన కోసం చేపట్టిన చట్టబద్ధమైన చర్యలని స్పష్టం చేయడం.

అంతర్జాతీయ మద్దతు సమీకరణ: ఐరాస భద్రతా మండలి, ఇతర అంతర్జాతీయ సంస్థలలో పాకిస్థాన్‌పై ఒత్తిడి తీసుకురావడానికి మద్దతు కూడగట్టడం.

భారత్ యొక్క శాంతి సందేశం: సీమాంతర ఉగ్రవాదాన్ని అంతం చేయడంలో భారత్ యొక్క నిబద్ధతను, శాంతి స్థాపనకు దాని సహకారాన్ని హైలైట్ చేయడం.

దౌత్య కార్యక్రమంలో సవాళ్లు..

ఈ దౌత్య యుద్ధం అనేక సవాళ్లను ఎదుర్కొంటుంది. పాకిస్థాన్, చైనా వంటి దేశాల మద్దతుతో ఐరాసలో తమ దృక్పథాన్ని బలోపేతం చేసుకునేందుకు ప్రయత్నిస్తుంది. అదనంగా, కొన్ని దేశాలు భారత్, పాకిస్థాన్ మధ్య తటస్థ వైఖరిని అవలంబించవచ్చు. ఇది భారత బృందాలకు అడ్డంకిగా మారవచ్చు. అయినప్పటికీ, వివిధ రాజకీయ పార్టీల నుండి ప్రతినిధులను ఈ బృందాలలో చేర్చడం ద్వారా, భారత్ ఈ కార్యక్రమానికి జాతీయ ఐక్యత యొక్క సందేశాన్ని జోడించింది, ఇది అంతర్జాతీయ సమాజంలో దాని వాదనలకు బలాన్ని చేకూర్చవచ్చు.

### ఫోన్ రికవరీ లో టాప్

హైదరాబాద్, మే 22, గతంలో ఫోన్లు చోరీకి గురైతే అంతే సంగతి. వాటి గురించి మరిచిపోవాల్సి వచ్చేది. కానీ గత కొంతకాలం నుంచి ఈ పరిస్థితిలో మార్పు వచ్చింది. చోరీకి గురైన సెల్‌ఫోన్లను అధికారులు రికవరీ చేస్తున్నారు. చోరీ అయిన మొబైల్స్ రికవరీలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. ఈ విషయాన్ని సీఐడీ డైరెక్టర్ జనరల్ శిఖాగోయల్ వెల్లడించారు. ఈ నెల 19 వరకు 78,114 ఫోన్లను అధికారులు రికవరీ చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో అత్యధికంగా హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 11,879 మొబైల్స్ తొలి స్థానంలో నిలవగా, 10,385 ఫోన్లతో సైబరాబాద్ కమిషనరేట్, 8,681 సెల్‌ఫోన్ల రికవరీతో రాచకొండ కమిషనరేట్లు రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి. దేశంలో సెల్‌ఫోన్ల చోరీ సంబంధించి కేంద్ర ప్రభుత్వం పోర్టర్ ఏర్పాటు చేసింది. 'సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్(సీఈఐఆర్)' పేరుతో కేంద్ర టెలికం మంత్రిత్వశాఖ ప్రత్యేక పోర్టల్ ఏర్పాటు చేసింది. దీనికి సంబంధించిన వివరాలను పోలీసుశాఖకు, సైబర్ శాఖలకు లింక్ చేశారు. సెల్‌ఫోన్ చోరీకి గురైతే బాధితుడు ఆన్‌లైన్లోగానీ, పోలీస్‌స్టేషన్లో గానీ ఫిర్యాదు చేస్తే ఆ మొబైల్ ఐఎంఈఐ (ఎఓఇఎ) నంబర్ ద్వారా ట్రేస్ చేస్తున్నారు. అలా ట్రాక్ చేసిన సెల్ఫోన్లు లోకేష్ ఆధారంగా రికవరీ చేస్తున్నారు. అలా రికవరీ చేసిన సెల్‌ఫోన్లను ఓ కార్యక్రమం నిర్వహించి వాటి సంబంధిత యజమానులకు పోలీసులు అందిస్తున్నారు. ఎవరైనా సెల్‌ఫోన్ పోగొట్టుకున్న వారు లిలిలి.బిబజూనీశ్రీతిఞవ.ఐనీల.తిని వెబ్‌సైట్లో గానీ లేక లిలిలి.ఞవతితీ.ఐనీల.తిని వెబ్‌సైట్లో ఫిర్యాదు చేయవచ్చు అని శిఖాగోయల్ తెలిపారు.

### తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది : కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్ మే 22: తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీకి ప్రధాని నరేంద్రమోడీ శంకుస్థాపన చేస్తే, మాజీ సిఎం కెసిఆర్ కనీసం రాలేదని విమర్శించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. విప్లవాత్మకమైన అభివృద్ధి పనులు చేసి చూపిస్తామని అన్నారు. ఇప్పటికే చర్లపల్లి రైల్వేస్టేషన్ ను ప్రారంభించుకున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అప్రోచ్ రోడ్ కు భూసేకరణ పూర్తి చేయాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ఎంత వేగంగా సహకరిస్తే, అంతకంటే వేగంగా కేంద్రం నిధులు మంజూరు చేస్తుందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# రగులుతున్న తెలంగాణ రాజకీయం

హైదరాబాద్, మే 22, కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కేసీఆర్, హరీష్‌రావు, ఈటల రాజేందర్‌కు నోటీసులు జారీ చేయడం సంచలనంగా మారుతోంది. ఈ నోటీసులతో తెలంగాణలో రాజకీయం మరింత వేడెక్కింది. నోటీసులపై బీఆర్ఎస్ మండిపడుతోంది. బీజేపీ, కాంగ్రెస్ కలిసి కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తోంది.

దీనిపై కాంగ్రెస్ కూడా ఘాటుగా స్పందిస్తోంది. అసలు వచ్చే ఎన్నికల్లో పొత్తు పెట్టుకునేదే బీఆర్ఎస్, బీజేపీ అంటూ ఘాటు వ్యాఖ్యలు చేస్తోంది. అంతే కాకుండా ప్రభుత్వాన్ని పడగొట్టే కుట్ర కూడా జరుగుతోందని ఆరోపిస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో విచారణ చేస్తున్న పీసీ ఘోష్ కమిటీ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు ఈటల రాజేంద్ర, హరీష్‌రావుకు నోటీసులు జారీ చేసింది. ప్రాజెక్టుపై నెలకొన్న అనుమానాలపై సమాధానం చెప్పాలని పేర్కొంది. ఇదే ఇప్పుడు తెలంగాణలో రాజకీయ రచ్చకు కారణమైంది. దీనిపై బీఆర్ఎస్ నేతలు మండిపడుతున్నారు. నోటీసు వచ్చినప్పటి నుంచి బీఆర్ఎస్ నేతలంతా ప్రెస్‌మీట్లు పెట్టి ప్రభుత్వం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై బురదజల్లేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభిప్రాయపడ్డారు. బీజేపీ, కాంగ్రెస్ కలిసి చేస్తున్న కుట్రగా అభివర్ణించారు. కాంగ్రెస్ పార్టీకి పాలన చేతకాదని, ఇచ్చిన హామీల నుంచి ప్రజలను డైవర్ట్ చేసేందుకు ఈ కుటిలయత్నం చేస్తున్నారని అన్నారు. దీన్నిపై కచ్చితంగా పోరాటం చేస్తామని పేర్కొన్నారు. తెలంగాణలో రేవంత్ సర్కారు 20 నుంచి 30 వరకు కమిషన్లు లేనిదే ఏ పని చేయడం లేదని కేటీఆర్ అన్నారు. తమ ప్రభుత్వంలో లంచాలు లేనిదే ఏ పని కావడం లేదని మంత్రులు, ఎమ్మెల్యేలే బహిరంగంగా అంగీకరిస్తున్నారని అన్నారు. ఇవీ, పథకాలపై ప్రజల నుంచి వస్తున్న ఒత్తిడి నుంచి డైవర్ట్ చేయడానికే కాళేశ్వరం కమిషన్ నోటీసులు డ్రామా తెరపైకి తెచ్చారని అన్నారు. ఇదో చిల్లర ప్రయత్నమని అన్నారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రభుత్వాన్ని ప్రజలు నిలదీస్తూనే ఉంటారని అన్నారు. ఈ నోటీసులపై మాజీ మంత్రి ఈటల రాజేంద్ర మాట్లాడుతూ ఇలాంటి వాటికి భయపడే ప్రసక్తి లేదన్నారు. నోటీసులు అందితే కచ్చితంగా కమిషన్‌కు సహకరిస్తామని ఓ ఛానల్‌తో మాట్లాడుతూ అన్నారు. చట్టాలపై తమకు గౌరవం ఉందని చెప్పుకొచ్చారు. ఇలాంటి చిల్లర ప్రయత్నాలతో తనను భయపెట్టలేరని అభిప్రాయపడ్డారు. అప్పట్లో ఆ శాఖ కార్యదర్శిగా ఉన్న వ్యక్తే ఇప్పుడు సీఎస్‌గా ఉన్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ నేతలకు పాలనపై పట్టు లేదని అందుకే చిల్లర ప్రయత్నాలతో కాలయాపన చేస్తున్నారని అన్నారు. కాళేశ్వరం విషయంలో నోటీసులు ఇచ్చినందున ప్రభుత్వం బీజేపీ, బీఆర్ఎస్ కక్ష పెంచుకున్నారని ఆరోపించారు కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి. అందుకే తెలంగాణ ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. చట్టానికి లోబడే అందరికీ నోటీసులు ఇచ్చారని ఈ విషయాన్ని మర్చిపోయి ప్రభుత్వంపై కక్షసాధింపులకు దిగబోతున్నారని కామెంట్ చేశారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్, టీడీపీ కూటమిగా పోటీ చేయబోతున్నాయని అన్నారు. ప్రజాప్రభుత్వ రాకుండా గట్టి ప్రయత్నాలు జరుగుతున్నట్టు అనుమానం వ్యక్తం చేశారు. అసలు కేసీఆర్‌తోపాటు మాజీ మంత్రులకు ఘోష్ కమిటీ ఇచ్చిన నివేదికతో ప్రభుత్వానికి సంబంధం లేదన్నారు మల్లు రవి. ఇస్తే సమాధానం చెప్పాలని ఎంతో మంది మాజీ ముఖ్యమంత్రులు జైలుకు వెళ్లారని గుర్తు చేశారు. ఇదేం ఈ దేశంలో కొత్తకాదని వివరించారు. ఇప్పుడు కూడా తప్పు చేయలేదని కమిషన్ ముందుకెళ్లి నిరూపించుకోవాలని సూచించారు. విచారణకు సహకరించి తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాలన్నారు.

కాళేశ్వరంలో జరిగిన అక్రమాలపై జూన్ ఐదో తేదీ విచారణకు రావాలని మాజీ సీఎం కేసీఆర్‌కు ఘోష్ కమిషన్ నోటీసులు జారీ చేసింది. ఆరో తేదీని హరీష్‌రావును పిలిచింది. ఏడో తేదీన ఈటలకు టైం ఇచ్చింది.

ఈ నోటీసుల సంగతి వెలుగు చూసిన వెంటనే కేసీఆర్, హరీష్‌రావు సమావేశమై చర్చించారు. ఈ కమిషన్ ఎదట హాజరవుతారా లేదా అనేది ఆసక్తిగా మారింది.

# హడావిడిగా నోటీసులు ఎందుకు...

హైదరాబాద్, మే 22, తెలంగాణ పాలిటిక్స్ ఇంట్రెస్టింగ్‌గా మారుతున్నాయి. ప్రతిపక్ష పార్టీలకు చెందిన ముగ్గురు నేతల టార్గెట్‌గా కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆ ముగ్గురు విషయంలో కీలక అస్త్రం లభించడంతో..ప్రయోగించేందుకు రంగం సిద్ధమైందన్న టాక్ తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు హాట్ టాపిగ్గా మారింది. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావు, బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ టార్గెట్‌గా ఉచ్చు బిగించేందుకు రేవంత్ సర్కార్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుందట.భాగంగానే ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు హరీష్‌రావు, ఈటెల రాజేందర్‌లను విచారణకు పిలవాలని సర్కార్ నిర్ణయించిందట. అందుకే ఆఘమేఘాల మీద జస్టిస్ పినాకిని చంద్రఘోష్ కమిషన్ విచారణకు హాజరుకావాలంటూ ఈ ముగ్గురికి విడి విడిగా నోటీసులు జారీ చేసిందట. ఇంత హడావుడిగా నోటీసులు ఎందుకు జారీచేసింది..? దాని వెనుక అసలేం జరగిందన్న దానిపై ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో ఉత్కంఠ రేపుతోంది.కాళేశ్వరం ప్రాజెక్ట్ అవకతవకలపై తెలంగాణ ప్రభుత్వం గతేడాది మార్చిలో జస్టిస్ పినాకిని చంద్రఘోష్ ఆధ్వర్యంలో కమిషన్‌ను నియమించింది. 3 నెలల్లో విచారణ పూర్తి చేసి నివేదిక ఇవ్వాలని కమిషన్ కు ప్రభుత్వం గడువు విధించింది. కానీ నేటికీ విచారణ పూర్తికాకపోవడంతో ఇప్పటివరకు ఐదుసార్లు గడువు పెంచింది. విచారణలో భాగంగా కమిషన్ క్షేత్రస్థాయిలో ఫీల్డ్ విజిట్ చేయడంతో పాటు ప్రాజెక్టు నిర్మాణంలో భాగస్వామ్యమైన అధికారులందరిని పిలిచి బహిరంగ విచారణ చేసింది.అలాగే ప్రజల నుంచి కూడా సమాచారం సేకరించింది. చివరకు ఐఏఎస్‌లను సైతం బహిరంగ విచారణ చేసింది. ప్రాజెక్టు విషయంలో నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ..ఎన్‌డీఎస్‌ఏ, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో విచారణ జరిపిన విజిలెన్స్ ఎన్ఫోర్స్‌మెంట్ సైతం నివేదికలు ఇచ్చాయి. వీటన్నింటి ఆధారంగా జస్టిస్ చంద్రఘోష్ నివేదికను సైతం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఈ నెలాఖరుతో కమిషన్ గడువు ముగియనుండటంతో ప్రభుత్వానికి నివేదిక ఇచ్చేందుకు సిద్ధమైంది. కానీ ఇంతలో ఆల్ ఆఫ్ సడెన్‌గా ప్రభుత్వం మరో రెండు నెలల గడువు పెంచుతూ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది.కమిషన్ గడువు మరోసారి పెంచడంతో రకరకాల ఊహాగానాలు మొదలయ్యాయి. పొలిటికల్ లీడర్లను విచారించాలన్న ఆలోచనలో భాగంగానే గడువు పెంచారనే చర్చ నడుస్తోంది. కమిషన్ విచారణలో భాగంగా ఐఏఎస్‌లు..పూర్తిగా గత ప్రభుత్వ పెద్దల ఆదేశాల మేరకే పనిచేశామని వివరణ ఇచ్చారు. దీంతో అప్పట్లోనే పొలిటికల్ లీడర్లను కూడా విచారణకు పిలవాలని కమిషన్ భావించింది. కానీ లీగల్ సమస్యలను దృష్టిలో పెట్టుకొని కమిషన్ ఆ ఆలోచనను విరమించుకుంది.ఎన్‌డీఎస్‌ఏ, విజిలెన్స్ ఎన్ఫోర్స్‌మెంట్ నివేదికలతో పాటు ఇంజనీర్లు, ఐఏఎస్‌లు ఇచ్చిన వివరణల ఆధారంగా రిపోర్ట్ ఇవ్వాలని భావించింది. కానీ తాజాగా తన ఆలోచనను మార్చుకున్న కమిషన్..పొలిటికల్ లీడర్లను సైతం విచారణకు పిలవాలని డిసైడ్ అయిందట. అందుకే ప్రాజెక్టు నిర్మాణంలో భాగ స్వామ్యమైన ఈ ముగ్గురిని విచారణ చేయకపోతే..అసంపూర్తిగా ఉంటుందనే ఆలోచనతో ఓ నిర్ణయానికి వచ్చిన కమిషన్ తాజాగా కేసీఆర్, హరీశ్ రావు, ఈటల రాజేందర్లకు నోటీసులు జారీ చేసింది. జూన్ 5న కేసీఆర్, జూన్ 6న హరీశ్ రావు, జూన్ 9న ఈటల విచారణకు హాజరుకావాలంటూ నోటీసుల్లో పేర్కొంది కమిషన్.మొత్తంమీద ప్రతిపక్షానికి చెందిన ముగ్గురు కీలక నేతలు కేసీఆర్, హరీష్‌రావు, ఈటెల రాజేందర్‌లను విచారణ చేసేందుకు కాళేశ్వరం కమిషన్ సిద్ధం కావడంతో తెలంగాణ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కినట్లు అయింది. విచారణకు రావాలని కమిషన్ అయితే ముగ్గురు నేతలకు నోటీసులైతే జారీచేసింది. కానీ ఆ ముగ్గురు నేతలు అసలు కమిషన్ ముందు విచారణకు హాజరవుతారా లేదా అన్నది ఇప్పుడు ఉత్కంఠగా మారే అవకాశం ఉంది. ఒకవేళ ముగ్గురు నేతలు గనుక కమిషన్ ముందు విచారణకు హాజరైతే..తెలంగాణ పాలిటిక్స్ మరోసారి హాట్ హాట్‌గా మారనున్నాయి.

# సిరాజ్ ఖాతాకు నిధులెలా వస్తున్నాయి..

హైదరాబాద్, మే 22, పేలుళ్ల కుట్రను భగ్నం చేసిన పోలీసులు విజయనగరానికి చెందిని సిరాజ్ ను, హైదరాబాద్ కు చెందిన సమీర్ ను అరెస్ట్ చేసిన నేపథ్యంలో మరికొన్ని ఆసక్తికరమైన విషయాలు వెలుగు చూస్తున్నాయి. సిరాజ్ బ్యాంకు ఖాతాలో నలభై లక్షల రూపాయలకు పైగానే ఉన్నట్లు పోలీసులు గుర్తించినట్లు తెలిసింది. అయితే ఇంత డబ్బు ఎక్కడి నుంచి వచ్చిందన్న దానిపై పోలీసు అధికారులు ఆరా తీస్తున్నారు. సిరాజ్ సెల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్న పోలీసులతో పాటు ఎన్ఐఏ అధికారులు కూడా ఈ డబ్బు సిరాజ్ కు ఎక్కడి నుంచి వచ్చిందన్న దానిపై పోలీసులు విచారణ ప్రారంభించారు. దీనిపై మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.సిరాజ్ ఆర్థిక లావాదేవీలపై నిఘా ఉంచిన ఎన్ఐఏ అధికారులు, పోలీసులు ఇంత డబ్బును సిరాజ్ ఎక్కడి నుంచి తెచ్చారని, అందులోనూ జాతీయ బ్యాంకుల్లో కూడా జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో వేయడానికి కారణాలపై కూడా ఆరా తీస్తున్నారు నలభై రెండు లక్షల రూపాయల వరకూ ఉన్నట్లు గుర్తించిన అధికారులు ఆ నగదు ఎక్కడి నుంచి వచ్చిందన్న దానిపై విచారణ జరపాలని నిర్ణయించారు. దీంతో పాటు సిరాజ్ పేరిట ఏ ఏ బ్యాంకుల్లో అకౌంట్లు ఉన్నాయి? ఏ బ్యాంకుల్లో లాకర్లు ఉన్నాయన్న దానిపై ముందుగానే అనుమానించిన అధికారులు అన్ని బ్యాంకులకు సమాచారం ఇచ్చారు. తమ అనుమతి లేకుండా లాకర్లు ఓపెన్ చేయవద్దని బ్యాంకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అయితే సిరాజ్ తండ్రి డీసీసీబీ బ్యాంకు కు వెళ్లి లాకర్ ను తెరవాలని కోరినట్లు తెలిసింది. అయితే బ్యాంకు అధికారులు అంగీకరించకపోవడంతో తాను పోలీస్ యూనిఫామ్ లో కూడా వెళ్లి అడిగారని చెబుతున్నారు. అయినా ఒప్పుకోకపోవడంతో సిరాజ్ తండ్రి వెనుదిరిగాడు. సిరాజ్ తో పాటు అతని కుటుంబ సభ్యుల బ్యాంకు అకౌంట్ల వివరాలను నుకూడా అందచేయాలని బ్యాంకు అధికారులను ఎన్ఐఏ అధికారులు కోరారు. అసలు విజయనగరం జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో సిరాజ్ బ్యాంకు ఖాతాయే మాత్రమే కాకుండా ఫిక్స్ డ్ డిపాజిట్లు కూడా ఉన్నట్లు గుర్తించారు. కొత్త వలసలో ఉన్న అకౌంట్ ను తర్వాత సిరాజ్ విజయనగరానికి మార్చుకున్నట్లు కూడా పోలీసులు గుర్తించారు. సిరాజ్ తన ఖాతాల్లో నగదు జమ చేయడం తప్ప విత్ డ్రా అనేది చేయడం జరగలేదని, ఈ మొత్తం సిరాజ్ కు ఎక్కడి నుంచి వచ్చింది? ఎవరు నిధులు పంపారన్న దానిపై లోతుగా విచారణ జరపాలని ఎన్ఐఏ అధికారులు నిర్ణయించారు. విడతల వారీగా ఈ నగదు జమ చేసినట్లు తెలిసింది. ఫ్యామిలీ మొత్తానికి చెందిన బ్యాంకు ఖాతాల్లో దాదాపు డెబ్బయి లక్షల రూపాయలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

# గులాబీకి స్వామి భక్తి.. ఆ ఐపీఎస్ లపై చర్చ

వరంగల్, మే 22, ఓరుగల్లు వేదికగా జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభ సీఎం రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి కంటిమీద కునుకు లేకుండా చేస్తోందన్న టాక్ హస్తం పార్టీనేతల్లో విన్పిస్తోంది. అంచనాలకు మించి వచ్చిన జనం ఒక వైపు, సభ నిర్వహణ తీరు ప్రజా వ్యతిరేకతకు అద్దంపట్టే కాషన్ అని ఇంటలిజెన్స్ వర్గాలు ఇచ్చిన నివేదిక మరో వైపు ప్రభుత్వాన్ని అంతర్మథనంలో పడేసిందట.హస్తినలోని టెన్ జన్ పథ్ లో దీనిపైనే హాట్ హాట్ గా చర్చ జరుగుతోందట. వేగులు వెంట వెంటనే తెలంగాణ ఇన్ ఫోని రాహుల్ గాంధీ చెవిలో వేస్తున్నారట. దీంతో పార్టీ హైకమాండ్ ఒక్కసారిగా అలర్ట్ అయి గ్రౌండ్ రియాల్టీని తెలుసుకునేందుకు ఇంచార్జ్ లను రంగంలోకి దించిందట. ఇంకేముంది సీఎం రేవంత్ రెడ్డి ఆదేశంతో పార్టీతో పాటు అన్ని సోర్స్ లు యాక్టివ్ అయి పోస్టు మార్టంలో పడ్డాయట.ఇందులో ఆసక్తికరంగా ఓ పోలీస్ అధికారి ఓవర్ యాక్షన్ తెరపైకి రావడంతో సర్కార్ వెంటనే రియాక్ట్ అయి రంగంలోకి దిగింది. ఔత్సాహిక అధికారులకు సడెన్ సర్ ప్రైజ్ లను గిఫ్ట్ గా ఇస్తోంది. గులాబీ రజతోత్సవ సభ అనుమతి వ్యవహారంలో సదరు అధికారి మౌఖిక ఆదేశం, గ్రీన్ సిగ్నల్ వల్లనే బీఆర్ఎస్ దూకుడుగా వ్యవహరించిందని భావించిన కాంగ్రెస్ అగ్గిమీద గుగ్గిలమవుతోంది. అందుకు ప్రస్తుతం పోలీస్ శాఖలో జరుగుతున్న పరిణామాలే అద్దం పడుతున్నాయన్న టాక్ విన్పిస్తోంది.సభా ప్రాంగణంలో జరిగిన పూడ్చివేతలు, భారీ ఎత్తున మొరం తవ్వకాలపై అధికార పార్టీ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రత్యక్ష పోరాటానికే దిగారు. సహజ సిద్ధమైన పెద్దవాగు, దేవాదుల కాల్వల పూడ్చివేత, పొలాల్లో జరిగిన హద్దురాళ్ల తొలగింపుపై తీవ్రంగా స్పందించిన అధికార పార్టీ..హన్మకొండ కలెక్టర్ ప్రావీణ్య సహా ఇరిగేషన్, రెవెన్యూ, ఫారెస్ట్, విద్యుత్, మైన్స్ అండ్ జియాలజీ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసింది. 1500 ఎకరాల పంట పొలాల్లో నిర్వహించే సభ నిర్వహణ విషయంలో ఇరిగేషన్, రెవెన్యూ, ఫారెస్ట్, విద్యుత్, మైన్స్ అండ్ జియాలజీ శాఖల ప్రమేయం లేకుండానే ఓ అధికారి ఓవర్ యాక్షన్ మూలంగా జరగాల్సిన తతంగం అంతా జరిగిపోయిందని ప్రభుత్వం ఓ నిర్ధారణకు వచ్చిందట.గులాబీ సభపట్ల అత్యుత్సాహం ప్రదర్శించిన ఆ అధికారి అలా ఎందుకు చేశారన్న దానిపై ప్రభుత్వం కూపీ లాగిందట. అయిత తన చిరకాల వాంఛ నెరవేర్చిన మాజీల పట్ల స్వామి భక్తి చాటుకున్నారనే విషయం ప్రభుత్వానికి చాలా ఆలస్యంగా బోధ పడిందట. అందుకే బిఆర్ఎస్ మాజీలకు పరోక్ష సహకారం అందించారని ఇంటలిజెన్స్ నివేదిక బయటపెట్టింది. దీంతో స్వామిభక్తి చాటుకున్న సదరు అధికారికి సడెన్ సర్ ప్రైజ్ ఇచ్చిందనే చర్చ జరుగుతోంది.సదరు సార్వడు ట్రాక్ రికార్డు చూసిన ప్రభుత్వం సరైన సీట్లో కూర్చోబెట్టి సెటిల్ చేయాలనుకుందట. అందుకే ఏ శాఖ పేరు చెబితే హైదరాబాద్ లో రాజకీయ పక్షాలు ఒంటికాలిపై లేస్తున్నాయో అదేశాఖ కుర్చీలో సైలెంట్ గా కూర్చో బెట్టారట. ఆ అధికారికి అది తగిన పోస్టింగే అంటూ అటు పోలీస్ శాఖలోనూ, ఇటు ప్రజా ప్రతినిధుల్లోనూ చర్చ జరుగుతోంది.ఈ వ్యవహారంలో డబుల్ గేమ్ ఆడిన అధికారులందరికి ట్రాన్స్ ఫర్స్ గిఫ్ట్ ను సర్కార్ సైలెంట్ గా చేరవేస్తుందనే ప్రచారం జోరుగా సాగుతోంది. సార్ చేసిన స్వామి భక్తి అన్ని శాఖల బాస్ ల సీట్ల కిందకు నీళ్లు తెస్తోందట. దీంతో ఆయా అధికారుల కాళ్ల కింద భూమి కదులుతోందనే ప్రచారం జరుగుతోంది. అలా ఒక్కో ట్రాన్స్ ఫర్ చాలా సైలెంట్ గా జరిగిపోతోందట. ఏ క్షణంలో ఎవరికి సర్కార్ నుంచి రిటన్ గిఫ్ట్ వస్తుందో తెలియని పరిస్థితి నెలకొందట.మొత్తానికి ఒకే ఒక్కడు చేసిన స్వామిభక్తి పని?డిపార్ట్ మెంట్ మొత్తాన్ని షేక్ చేస్తోందట.

మరోసారి ఎవరైనా ఇలాంటి పనులు చేస్తే దాని రిజల్ట్ ఇలా ఉంటుందనే రేంజ్ లో సర్కార్ చాలా వ్యూహాత్మకంగా పావులు కదిపిందన్న చర్చ రాజకీయవర్గాల్లో జరుగుతోంది.

# పెరగనున్న భూముల ధరలు

హైదరాబాద్, మే 21,తెలంగాణలో రియల్ ఎస్టేట్ వృద్ధితో భూముల ధరలు విపరీతంగా పెరిగాయి. అయితే ప్రభుత్వ రికార్డుల్లో మాత్రం తక్కువ విలువలు ఉండటంతో సర్కార్ ఆదాయానికి గండి పడుతోంది. ఈ వ్యత్యాసాన్ని తగ్గించి, ఆదాయాన్ని పెంచేందుకు ప్రభుత్వం భూముల మార్కెట్ విలువలను సవరించాలని నిర్ణయించింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలతో మార్కెట్ విలువల కేంద్ర మదింపు సలహా కమిటీ దీనిపై చర్చించింది. ప్రైవేట్ ఏజెన్సీ నివేదిక ఆధారంగా, పెంపు శాస్త్రీయంగా ఉండాలని సూచించారు. త్వరలోనే పెంపుపై తుది నిర్ణయం వెలువడనుంది.తెలంగాణలో రియల్ ఎస్టేట్ రంగం వేగంగా వృద్ధి చెందుతోంది. భూముల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. అయితే మారు మూల పల్లెల్లోనూ ఎకరం లక్షల్లో పలుకుతుండగా.. ప్రభుత్వ రికార్డుల్లోని వాటి విలువలు తక్కువగా ఉంటుంది. దీంతో ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండి పడుతోంది. భూముల మార్కెట్ విలువ, రిజిస్ట్రేషన్ వాల్యూ మధ్య వ్యత్యాసాన్ని తగ్గించి ప్రభుత్వ ఆదాయాన్ని పెంచేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. భూముల మార్కెట్ విలువలను పెంచేందుకు వేగంగా అడుగులు వేస్తోంది.ఇటీవల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో జరిగిన వనరుల సమీకరణ సమావేశంలో భూముల విలువ పెంపుపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రిజిస్ట్రేషన్ శాఖ అధికారులకు సూచించారు. దీనితో రాష్ట్ర స్థాయిలో మార్కెట్ విలువల కేంద్ర మదింపు సలహా కమిటీ సమావేశమై ఈ అంశంపై చర్చించింది. గతంలోనే ఒక ప్రైవేట్ ఏజెన్సీతో భూముల విలువ పెంపుపై అధ్యయనం చేయించిన ప్రభుత్వం, ఆ నివేదిక ఆధారంగా ఆదాయాన్ని పెంచే మార్గాలను పరిశీలించాలని రిజిస్ట్రేషన్ శాఖకు సూచించింది. పలు దఫాలు సమావేశమైన అధికారులు తమ అభిప్రాయాలను ప్రభుత్వానికి నివేదించారు. రకరకాల కారణాలతో వాయిదా పడుతూ వస్తున్న ఈ విలువ పెంపుపై త్వరలోనే నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం యోచిస్తోంది. తాజాగా నివేదిక ఇవ్వాలని కోరడంతో పెంపు ఖాయమనే చర్చ జరుగుతోంది.రిజిస్ట్రేషన్ శాఖ ఐజీ చైర్మన్‌గా, జాయింట్ ఐజీ కన్వీనర్‌గా వ్యవహరించే లో సీసీఎల్ఏ కార్యదర్శి, ఇతర శాఖల అధికారులు సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ భూముల మార్కెట్ విలువలను సమీక్షించి, అవసరమైన సిఫార్సులతో ప్రభుత్వానికి నివేదిక అందజేస్తుంది. మంగళవారం రిజిస్ట్రేషన్ శాఖ కార్యాలయంలో సీవీఏసీ సమావేశమై మార్కెట్ విలువలపై చర్చించింది. త్వరలో మరోసారి సమావేశమై పూర్తి స్థాయి నివేదికను ప్రభుత్వానికి సమర్పించనుంది. భూముల విలువలను ఎంత పెంచాలనేది ప్రభుత్వమే నిర్ణయించుకోవాలని, అయితే ఈ పెంపు శాస్త్రీయంగా ఉండాలని థర్డ్ పార్టీ ఏజెన్సీ తన నివేదికలో పేర్కొంది.అధికారులు తయారు చేసిన నివేదిక శాస్త్రీయంగా ఉందా, భూముల వాస్తవ ధరలకు, పుస్తక విలువలకు మధ్య ఉన్న వ్యత్యాసం ఎంత, దానిని సవరించాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, శాస్త్రీయంగా పెంచడం వల్ల కలిగే ప్రయోజనాలు వంటి అంశాలపై ఏజెన్సీ తన అభిప్రాయాన్ని తెలియజేసింది. ఈ నిర్ణయం ప్రభుత్వానికి అదనపు ఆదాయాన్ని సమకూర్చడమే కాకుండా.. భూముల మార్కెట్ విలువలను వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా తీసుకురావడంలో సహాయపడతాయని అధికారులు భావిస్తున్నారు.

## డీఎడ్ కోర్సుకు మళ్లీ పూర్వ వైభవం

నిజామాబాద్, మే 22, డీఎడ్ కోర్సుకు మళ్లీ పూర్వ వైభవం వచ్చింది. ఈ కోర్సు పూర్తి చేసిన వారు తక్కువగా ఉండటం, సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్జీటీ) పోస్టు లు ఎక్కువగా ఉండటంతో ఎక్కువ మంది అభ్యర్థులు అటువైపుగా ఆసక్తి చూపుతున్నారు. స్కూల్ అసిస్టెంట్ ఖాళీలను 70% ఎస్జీటీలకు పదోన్నతులు కల్పించడం ద్వారా భర్తీ చేయ డం, 30% మాత్రమే డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా భర్తీ చేయడంతో ప్రతీ డీఎస్సీలోనూ ఎస్జీటీ ఖాళీలు ఎక్కువ గా ఉంటున్నాయి.తాజాగా 2024లో ప్రభుత్వం 11వేలకు పైచిలుకు టీచర్ పోస్టులను భర్తీ చేయగా, అందులో 7 వేలకు పైగా ఎస్జీటీ పోస్టులే ఉండ టం గమనార్హం. ఈ నేపథ్యంలో డీఈడీ కోర్సుకు డిమాండ్ పెరిగింది. డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్, డిప్లొమా ఇన్ ప్రీస్కూల్ ఎడ్యుకేషన్ (డీఎడ్) కోర్సుల్లో అడ్మిషన్లకు నిర్వహించే డీఈఈసెట్ పరీక్ష ఈ నెల 25న జరగనుంది.ఈ అర్హత పరీక్షకు ఈ ఏడాది ఏకంగా 43,616 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడం గమనార్హం. 2024లో 17,656 దరఖాస్తులు రా గా, 2023లో మరీ తక్కువగా 6,486 దరఖాస్తులే వచ్చా యి. కానీ 2024లో అత్యధిక మంది చిన్న వయసులో టీచర్ ఉద్యోగాలు సాధించడంతో ఈసారి అభ్యర్థుల నుంచి భారీ స్థాయిలో అర్జీలు వచ్చాయి. ఒకప్పుడు డీఈడీ కోర్సుకు ఫుల్ డిమాండ్ ఉండేది.2012 సమయంలోనే మేనేజ్‌మెంట్ సీటు ధర రూ.3 లక్షల నుంచి రూ.4 లక్షల వరకు పలికేది. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైమ రీ తరగతులకు బోధించాలంటే డీఎడ్ చేసి ఉండాల్సిందే. ఆపై తరగతులకు బోధించే స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులకు బీఎడ్ అర్హత ఉండాలి. కానీ, 2018లో ఎస్జీటీ పోస్టులకు డీఎడ్‌తోపాటు, బీఎడ్ అభ్యర్థులూ అర్హులేన ని జాతీయ ఉపాధ్యాయ మండలి ఆదేశాలు జారీ చేసింది.దీనికి తోడు డీఎస్సీ నోటిఫికేషన్లు రాకపోవడంతో డీఈడ్‌కు డిమాండ్ తగ్గింది. అయితే ఎస్జీటీ పోస్టులకు కేవలం డీఎడ్ అభ్యర్థులే అర్హులంటూ 2023లో సుప్రీంకోర్టు తీర్పునివ్వడం, గతేడాది నిర్వహించిన డీఎస్సీలో ఎస్జీటీ పోస్టులే ఎక్కువగా ఉండటం, ఒక్కో పోస్టుకు పోటీ పడుతున్న వారి సంఖ్య సైతం తక్కువగా ఉండటంతో ఈసారి ఈ కోర్సుకు మళ్లీ డిమాండ్ పెరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వం 11 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులతో వేసిన డీఎస్సీలో దాదాపు ఏడు వేల వరకు ఎస్జీటీ పోస్టులుంటే వాటికి పోటీ పడింది 60 వేల మంది అభ్యర్థులే. మొన్నటి డీఎస్సీలో దాదాపు 30 జిల్లాల్లో వందకు పైగా ఎస్జీటీ ఖాళీలున్నాయి. అదే ఎస్ఏ పోస్టులు మాత్రం సింగిల్ డిజిట్‌లోనే ఉన్నాయి. క్యాటగిరీ వారీగా వచ్చేసరికి ఎస్జీటీ పోస్టులకు ఒక్క పోస్టుకు నలుగురు, ఐదుగురు మా త్రమే పోటీ ఉండేది.కానీ, ఎస్ఏ పోస్టులకు మాత్రం అభ్యర్థుల మధ్య పోటీ ఉంటుంది. కొన్ని జిల్లాల్లో క్యాటగిరీల్లో ఎస్ఏ పోస్టులే లేని పరిస్థితులు నెలకొన్నాయి. ఈక్రమంలోనే త్వరలో డీఎస్సీ నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉండటంతో డీఈఈసెట్ ఎంట్రెన్స్ రాసి డీఎడ్ చేసిఉంటే ఎస్జీటీ ఉద్యోగాన్ని సాధించవచ్చున్న ఆలోచనలో అభ్యర్థులున్నారు. అంతేకాకుండా బీఎడ్ చేసిన ఉన్నవారు కూడా ఈసారి డీఈఈసెట్‌కు దరఖాస్తు చేసుకోవటం గమనార్హం.బీఎడ్ చేసి ఎస్ఏ పోస్టు కొట్టడం కంటే, డీఎడ్ చేసి ఎస్జీటీ కొలువు సాధించడం సులువని అభ్యర్థులు భావిస్తున్నారు. ఈక్రమంలోనే ఈసారి భారీగా దరఖాస్తు లు చేశారు. డీఎడ్‌కు గత కొంతకాలంగా డిమాండ్ పడిపోవడంతో రాష్ట్రంలోని పలు ప్రైవేట్ డీఎడ్ కాలేజీలు మూత బడ్డాయి.ఒకప్పుడు 220 డీఎడ్ కాలేజీలుంటే ప్రస్తుతం వాటి సంఖ్య 80కి తగ్గింది. గతంలో దాదాపు 11,500 వర కు సీట్లు అందుబాటులో ఉండగా, ఇప్పుడు 4 వేలకు పడిపోయింది. డీఎడ్‌కు మళ్లీ పూర్వవైభవం రావటంతో కాలే జీల యాజమాన్యాలు ఆనందం వ్యక్తంచేస్తున్నారు.

హనుమాన్ జయంతి సందర్భంగా తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు, అరవింద్ కుమార్ గౌడ్ తమ శుభాకాంక్షలను తెలియజేసారు. ఉన్నతమైన ఆలోచనా విధానం, అసాధ్యాన్ని సుసాధ్యం చేసే తెగువ, అసాధారణ కార్యదక్షత, భయాన్ని, నిరాశ, నిస్పృహలను దరిచేరనివ్వని ధీశక్తి హనుమంతుని సొంతమని, ఆయన జయంతి సందర్భంగా ఆ శ్రీరామ భక్తుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని కోరుకుంటున్నామని అన్నారు. మీడియా కమిటీ ఛైర్మెన్ తెలుగుదేశం ప్రకాష్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# కొణతాల, మండలి మౌనమేలా...

విజయవాడ, మే 22,జనసేన పార్టీకి ఆంధ్రప్రదేశ్ లో ఇరవై ఒక్క మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఇద్దరు ఎంపీలున్నారు. కానీ ఇందులో నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేశ్ మినహాయించిఎవరూ పెద్దగా యాక్టివ్ గా లేరు. కూటమి ప్రభుత్వంపై వస్తున్న విమర్శలకు గాని, విపక్షాలు చేస్తున్న ప్రచారంపై కానీ వీరు ఎవరూ స్పందించడం లేదు. మంగళగిరి లోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయానికి ఎమ్మెల్యేలు, ఎంపీలు వచ్చినప్పటికీ పవన్ కల్యాణ్ తో సమావేశమై వెళ్లిపోతున్నారు. అంతే తప్ప తమ నియోజకవర్గాల్లో జరిగిన అభివృద్ధి పనుల గురించి కూడా వారు వివరించలేని పరిస్థితుల్లో ఉన్నారు. ఏదైనా ఉంటే నాదెండ్లమనోహర్, కందుల దుర్గేశ్ మాత్రమే రెస్పాండ్ అవుతున్నారు.. ఎన్నికల ముందే తెలుస్తుందా? సీనియర్ నేతగా... పద్దెనిమిది మంది ఎమ్మెల్యేలు ఉన్నా లేనట్లే కనిపిస్తున్నారు. జనసేనకు చెందిన ఇరవై ఒక్క మంది ఎమ్మెల్యేలల్లో సీనియర్ నేతలు కూడా ఉన్నారు. మండలి బుద్ధప్రసాద్ అందులో ఒకరు. 2024 ఎన్నికలకు ముందు చివరి క్షణంలో పార్టీలో చేరి జనసేన టిక్కెట్ ను మండలి బుద్ధప్రసాద్ తెచ్చుకోగలిగారు. అవనిగడ్డ జనసేనలో కొంత అప్పట్లో వ్యతిరేకత వ్యక్తమయినా పెద్దమనిషి కావడం, వివాదాలకు దూరంగా ఉండే మండలి బుద్ధ ప్రసాద్ ను అభ్యర్థిగా ఎంపిక చేశారు. కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వ హయాంలో పనిచేయడమే కాకుండా రాజకీయంగా అనుభవమున్న నేతగా ఆయన గుర్తింపు పొందారు. మిగిలిన వారు కొత్తగా ఎంపికయినా మండలి బుద్ధ ప్రసాద్ లాంటి వాళ్లు మౌనంగా ఎందుకుంటున్నారన్నది జనసైనికులను వేధిస్తున్న ప్రశ్న. ఇక మరో సీనియర్ నేత అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ. ఈయన కూడా సీనియర్ నేత. మాజీ మంత్రిగా కాంగ్రెస్ లో పనిచేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా ఉన్న కొణతాల రామకృష్ణ తర్వాత వైసీపీలో చేరడం తర్వాత జగన్ తో విభేదాలు తలెత్తి బయటకు రావడం జరిగింది. దాదాపు కొన్నేళ్ల పాటు రాజకీయాలకు దూరంగా ఉన్న కొణతాల రామకృష్ణకు అన్ని సబ్జెక్టులపై అవగాహన ఉంది. 2024 ఎన్నికలకు ముందు ఆయన జనసేనలో చేరారు. ఆ టిక్కెట్ ను నాగబాబుకు అనుకున్నా చివరి నిమిషంలో పవన్ కల్యాణ్ కొణతాలకు కేటాయించారు. గెలిచినా కొణతాలకు సీనియర్ కోటాలో మాత్రం మంత్రి పదవి దక్కలేదు. అయితే ఇప్పుడు మండలి బుద్ధప్రసాద్, కొణతాల రామకృష్ణ ఇద్దరూ మౌనంగా ఉండటమే పార్టీలో చర్చనీయాంశమైంది. అసలు వీళ్లిద్దరికీ ఏమైందన్న అభిప్రాయం జనసైనికుల్లో కలుగుతుంది. సీనియర్ నేతలు, అనుభవమున్న లీడర్లు అయినా పవన్ కల్యాణ్ కు అన్ని విషయాల్లో చేదోడు, వాదోడుగా ఉండాల్సిన సమయంలో ఎందుకు దూరం పాటిస్తున్నారన్నది ఎవరికీ అర్థం కాకుండా ఉంది. రాష్ట్ర స్థాయి నేతలు వారి నియోజకవర్గాలకే పరిమితమయ్యారు. వారంతట వారే దూరమయ్యారా? లేక పవన్ కల్యాణ్ దూరం పెట్టారా? అన్న చర్చ కూడా పార్టీలో జరుగుతుంది. సబ్జెక్ట్ లపై కమాండ్ ఉన్న ఇద్దరు నేతలు కామ్ గా ఉండటం పార్టీకి మంచిది కాదని పలువురు జనసేన నాయకులే సూచిస్తున్నారు. మరి ఇందులో నిజానిజాలు ఏంటన్నది వారే చెప్పాల్సి ఉంది.

# పసుపు దండు ప్రక్షాళన...

కడప, మే 22, తెలుగుదేశం పార్టీలో భారీగా ప్రక్షాళన మొదల కానుంది. మహానాడు సందర్భంగా నారా లోకేశ్ కు కీలక పదవి ఇవ్వనున్న నేపథ్యంలో పార్టీ కార్యవర్గాన్ని సమూలంగా మార్చనున్నారు. గతంలో ఉన్న వారిని కొందరిని కొనసాగించడంతో పాటు కొత్త వారిని పార్టీ కార్యవర్గంలోకి తీసుకోనున్నట్లు సమాచారం. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నారా లోకేశ్ పదవీ బాధ్యతలను చేపట్టనున్న సమయంలో ఆయన అనుకూలమైన టీంను చంద్రబాబు సెట్ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. తొలి నుంచి పార్టీలో ఉన్నవారితో పాటుగా సీనియర్ నేతలను కూడా పార్టీ బలోపేతానికి సలహాలు, సూచనలు ఇచ్చేందుకు మాత్రమే పరిమితం చేయనున్నారని తెలిసింది. పాదయాత్ర సందర్భంగా ... నారా లోకేశ్ 2024 కు ముందు రాష్ట్ర వ్యాప్తంగా యువగళం పాదయాత్ర నిర్వహించారు. పాదయాత్ర సక్సెస్ కావడానికి యువనేతలే కీలకంగా అన్ని ఏర్పాట్లు చేశారు. జనసమీకరణ దగ్గర నుంచి పాదయాత్ర తమ నియోజకవర్గంలోకి వచ్చినప్పుడు సభలు, సమావేశాలు, రోడ్ షోలకు సంబంధించిన ఏర్పాట్లను కూడా కొందరు యువనేతలు మాత్రమే పర్యవేక్షించారు. లోకేశ్ టీంతో టచ్ లో ఉండి తమ నియోజకవర్గంలో పాదయాత్రతో పాటు సభలు, సమావేశాలు, వివిధ వర్గాలతో చర్చలు వంటివి సక్సెస్ చేయడంలో యువ నేతలే కీలక భూమిక పోషించారు. లోకేశ్ తన పాదయాత్ర డెయిరీలో వారి పేర్లను కూడా నియోజకవర్గాల వారీగా నమోదు చేసుకున్నట్లు సమాచారం. ఇప్పటికే అందులో కొందరికి నామినేటెడ్ పోస్టులు దక్కగా, మరికొందరికి పార్టీలో కీలక పదవులు ఇవ్వాలని నిర్ణయించారు. ప్రస్తుతం ఉన్న పార్టీ కార్యవర్గాన్ని సమూలంగా మార్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. యువతతో పాటు సామాజికవర్గాలు, ప్రాంతాల వారీగా కూడా ఎంపిక చేసిన నేతలకు పదవులు ఇచ్చి కార్యవర్గాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. గత ఐదేళ్లు అధికారంలో లేనప్పుడు యాక్టివ్ గా ఉన్న వారికి సయితం ఈ సారి పార్టీలో కీలక పదవులు వరించనున్నాయని చెబుతున్నారు. లోకేశ్ టీం వచ్చే ఎన్నికలకు సిద్ధమయ్యేలా ఈ కూర్పును చేయాలని పార్టీ నాయకత్వం భావిస్తున్నట్లు తెలిసింది. పార్టీకి చెందిన అన్ని విభాగాలను కూడా ప్రక్షాళన చేయాలని నిర్ణయించారు.

పార్టీ అనుబంధ విభాగాలైన విద్యార్థి, యువజన, మహిళ వంటి వాటికి కూడా కొత్త వారిని నియమించే అవకాశాలున్నట్లు తెలిసింది. ప్రస్తుతం నియమించే కార్యవర్గం ఎన్నికల వరకూ కొనసాగుతుందని, వారి నుంచి ఫీల్డ్ లెవెల్ ఫీడ్ బ్యాక్ తీసుకోవడం తో పాటు పార్టీ బలోపేతానికి అవసరమైన చర్యలను నారా లోకేశ్ చేపట్టనున్నారని అంటున్నారు. పార్టీ మొత్తాన్ని లోకేశ్ చేతుల్లో ఉంచి తాను పాలనపరమైన విషయాలను చూసుకోవాలని చంద్రబాబు భావిస్తున్నారు.

అందుకు అనుగుణంగా కసరత్తులు చేస్తున్నారని తెలిసింది.

సీనియర్లను తొలగించడంతో పాటు కొత్తముఖాలకు చోటు కల్పించి పార్టీ పటిష్టతకు బాటలు వేయాలన్నది పార్టీ హైకమాండ్ ఆలోచనగా ఉంది.

# వైసీపీ నుంచి మరో ఎంపీ జంప్

విజయవాడ, మే 22 వైసీపీకి కష్టాలు అన్నీ ఒక్క మారు చుట్టుముడుతున్నాయి. అవి చూస్తే సినిమా కష్టాలు కావు, పొలిటికల్ రీల్ కష్టాలు, తాము అధికారంలోకి వస్తే అందరికీ సినిమా చూపిస్తామని వైసీపీ అధినాయకత్వం అనుకోవచ్చు కానీ చేతిలో నాలుగేళ్ళ పాటు అధికారం ఉన్న టీడీపీ కూటమి ఈ చాన్స్ ఎందుకు వదులుకుంటుంది. తప్పకుండా వైసీపీకి సినిమా చూపించేస్తోంది. ఇదిలా ఉంటే ఈసారి మహానాడు జగన్ సొంత ఇలాకా కడపలో ఏర్పాటు చేస్తున్నారు మరి అక్కడ మహానాడు అంటే ఆ వ్యూహం ఆ లెక్కలూ వేరే లెవెల్ లో ఉండాలి కదా. పైగా వైసీపీ కూసాలు కదిలిపోవాలి కదా. అది ఎలా జరుగుతుంది అంటే పెద్ద ఎత్తున వైసీపీ నుంచి బిగ్ షాట్స్ ని టీడీపీలోకి తీసుకుని వచ్చినపుడే అంటున్నారు ఆ విధంగా భారీ స్కెచ్ గీసి మరీ వైసీపీని దెబ్బ కొట్టే పనిలో టీడీపీ అధినాయకత్వం ఉంది అని అంటున్నారు. దాంతో మహానాడులో ఎవరూ ఊహించని విధంగా పెద్ద నాయకులే సైకిలెక్కుతారు అని అంటున్నారు. ఆ విధంగా చేరే వారిలో రాజ్యసభకు చెందిన ఒక ఎంపీ కూడా ఉంటారని అంటున్నారు. మరి ఆయన ఎవరు అన్నదే ఇక్కడ చర్చగా ఉంది వైసీపీకి 2024లో అధికారం కోల్పోయేనాటికి 11 మంది ఎంపీలు రాజ్యసభలో ఉన్నారు. అందులో నలుగురు ఇప్పటికే పార్టీని వీడిపోయారు. ఇక మిగిలిన వారిలో వైవీ సుబ్బారెడ్డి, గొల్ల బాబూరావు, నిరజన్ రెడ్డి, మేడా రఘునాధరెడ్డి, ఆళ్ళ అయోధ్యా రామిరెడ్డి, పరిమళ్ నత్వానీ, పిల్లి సుభాష్ చంద్రబోస్ ఉన్నారు. ఇందులో పిల్లి సుభాష్ చంద్రబోస్, ఆళ్ళ అయోధ్య రామిరెడ్డి, పరిమళ్ నత్వానీ పదవీ కాలం వచ్చే ఏడాది జూన్ తో ముగుస్తోంది. సో వారు పార్టీ మారినా రాజ్యసభ ఎన్నికలు వచ్చినా ఆరు నెలల మించి కొత్త వారికి పదవి ఉండదు, సో వారి జోలికి ఎవరూ వెళ్ళరు, వారు కూడా ఈ సమయంలో రారు అని అంటున్నారు. అంటే మరో నలుగురు విషయంలోనే చర్చలు మళ్ళుతున్నాయి. ఆ నలుగురిలో వైవీ సుబ్బారెడ్డి జగన్ సొంత బాబాయ్,ఆయన్ని పక్కన పెడితే నిరంజన్ రెడ్డి జగన్ కి అత్యంత సన్నిహితుడు, సొంత లాయర్, ఇక ఆయనను కూడా కాదు అనుకుంటే ఇద్దరు పేర్ల మధ్యనే రాజకీయ చర్చ అంతా సాగుతోంది. ఆ ఇద్దరే గొల్ల బాబూరావు, మేడ మల్లికార్జున రెడ్డి. ఇందులో ఒకరు ఉత్తరాంధ్రా వాసి, విశాఖ జిల్లాకు చెందిన గొల్ల బాబూరావు, రెండవవారు కడప జిల్లాకు చెందిన మేడ రఘునాధరెడ్డి. 2030 ఏప్రిల్ 1 వరకూ ఉంది. అంటే కచ్చితంగా అయిదేళ్ళ పాటు పదవి ఉంది అన్న మాట. సో ఈ ఇద్దరి విషయంలోనే రాజకీయంగా అంతా చర్చిస్తున్నారు. గొల్ల బాబూరావు పేరు ఆ మధ్య వినిపించినా తనకు రాజకీయ జన్మ ఇచ్చిన వైఎస్సార్ కుటుంబాన్ని వీడేది లేదని చెప్పారు. మేడా మల్లికార్జున రెడ్డి కూడా గతంలోనే పార్టీని వీడను అని గట్టిగా చెప్పారు కానీ ఇది రాజకీయం కాబట్టి ఏమైనా జరగవచ్చు. అయితే వైసీపీ నుంచి బయటకు వస్తే తాము రాజీనామా చేసిన ఎంపీ సీటు తిరిగి తమకే ఇవ్వాలని ఒక కండిషన్ మీద మాత్రమే ఎవరు పదవి వదులుకున్నా చెబుతున్నారు అని అంటున్నారు. అంటే తాము పార్టీ మారుతాము కానీ ఎంపీ సీటు మళ్ళీ మాకే ఇవ్వాలని వారు కోరుతున్నారు.మరి ఆ షరతుని అటు టీడీపీ కానీ బీజేపీ కానీ అంగీకరిస్తే ఆయా పార్టీల తరఫున వీరు తిరిగి రాజ్యసభకు వెళ్ళే చాన్స్ ఉంది అంటున్నారు ఇప్పటికి అయితే టీడీపీ అధినాయకత్వం నుంచి ఒక హామీ తీసుకునే సదరు ఎంపీ వైసీపీని వీడడానికి సిద్ధంగా ఉన్నారని అంటున్నారు. సో మహానాడులో వైసీపీకి బిగ్ షాక్ ఇచ్చేలా రాజ్యసభ ఎంపీ ఒకరు సైకిలెక్కుతారని దీనిని సంబంధించిన లాంచనాలు అన్నీ పూర్తి అయ్యాయని అంటున్నారు. సో ఎవరా ఎంపీ ఏమా కథ అంటే మహానాడు వరకూ ఆగాల్సిందే అంటున్నారు.

## కోడ్ భాషలో చాటింగ్, ఖీూా నేతలే టార్గెట్

ముంబై, మే 22, (న్యూస్ పల్స్) దేశవ్యాప్తంగా పేలుళ్లకు కుట్ర కేసు విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. అహం పేరుతో 12 మందితో సిరిజ్ ఓ గ్రూప్ ఏర్పాటు చేసినట్లు గుర్తించారు. ఢిల్లీ, ముంబై, బెంగళూరు, హైదరాబాద్, వరంగల్, విజయనగరం యువకులతో గ్రూప్ క్రియేట్ చేశాడు. సౌదీలో ఉన్న ఇమ్రాన్ ఆదేశాలతో అహం సంస్థను ఏర్పాటు చేశాడు సిరాజ్. అహం సంస్థ కోసం 40 లక్షల నగదును సిరాజ్‌కు పంపాడు ఇమ్రాన్. పేలుళ్లకు కేసులో సిరాజ్, సమీర్‌ను 5 రోజుల కస్టడీకి అనుమతించింది కోర్టు. సిరాజ్, సమీర్ రిమాండ్ రిపోర్టులో పోలీసులు కీలక అంశాలు ప్రస్తావించారు. సిరాజ్, సమీర్ ఫోన్ చాటింగ్స్ రిట్రీవ్ చేశారు పోలీసులు. ఇన్‌స్టాలో కోడ్ భాషలో సిరాజ్, సమీర్ మాట్లాడుకున్నారు. అమెజాన్ నుంచి పేలుడు పదార్థాలు కొనుగోలు చేయాలని చాటింగ్ చేశారు. విజయనగరంలో కెమికల్ ల్యాబ్ ఏర్పాటు చేయాలని సిరాజ్ నిర్ణయించాడు. కెమికల్ ల్యాబ్‌కు అందరినీ తీసుకొచ్చి ప్రయోగాలు చేసేలా సిరాజ్ ప్లాన్ చేశాడు. ఆర్‌ఎస్ఎస్ నేతలను టార్గెట్ చేద్దామని యువకులకు తెలిపాడు సిరాజ్. అది సక్సెస్ అయిన తర్వాత మరిన్ని పనులు చేద్దామని సిరాజ్ ప్లాన్ చేశాడు. ప్లాన్ రెడీ అయ్యింది, అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నాం అంటూ చాటింగ్ చేశాడు. ఆర్డర్ చేసిన పేలుడు పదార్థాలను వీడియో చాటింగ్‌లో చూపెట్టుకున్నాడు సిరాజ్. 12 మంది కలిసి గ్రూప్ కాల్‌లో మాట్లాడుకుందామని తెలిపాడు సిరాజ్.

# మార్కెటింగ్ శాఖ ప్రధాన కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి తుమ్మల

ఆలస్యంగా వచ్చిన సిబ్బందిపై చర్యలు

ప్రతి ప్రధాన కార్యాలయాలలో ఫేస్ రికగనైజేషన్ తో బయో మెట్రిక్ ఏర్పాటు చేయాలి

- అధికారులు రైతులకు అందుబాటులో లేకపోతే చర్యలు తప్పవంటూ హెచ్చరిక



వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం హైదరాబాద్‌లోని బిఆర్కె భవన్‌లోని మార్కెటింగ్ శాఖ ప్రధాన కార్యాలయంలో అకస్మాత్తుగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా, కార్యాలయానికి ఆలస్యంగా హాజరైన అధికారులపై మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి, మార్కెటింగ్ డైరెక్టర్ గారికి ఆలస్యంగా వచ్చిన సిబ్బంది మీద వెంటనే మెమో ఇచ్చి, సంజాయిషీ తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. ఈ మేరకు మార్కెటింగ్ డైరెక్టర్ గారు మొత్తం 53 మంది రెగ్యులర్ సిబ్బందిలో 16 మంది ఆలస్యంగా హాజరయ్యారని, 42 ఔట్ సోర్సింగ్ సిబ్బందిలో 5గురు మాత్రమే ఆలస్యంగా హాజరయ్యారని, వారికి మెమో జారీ చేశామని తెలిపారు. దీనికి మంత్రి మార్కెటింగ్ డైరెక్టర్ గారికి వెంటనే ఫేస్ రికగనైజేషన్ తో బయో మెట్రిక్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇకపై ఆలస్యాన్ని వచ్చిన అధికారులు మరియు అందుబాటులో లేని అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని డైరెక్టర్ ను ఆదేశించారు. ప్రతిరోజు సిబ్బంది యొక్క హాజరు పట్టికను మంత్రిగారి ఆఫీసుకు పంపాల్సిందిగా ఆదేశించారు.

# ధాన్యానికి, పత్తికి, ఇతర పంటలకు

నష్టం కలగకుండా చూడండి

నాలాలు, మ్యాన్ హెూల్లను మూసి ఉంచండి

ఎవర్షాలపై కలెక్టర్లకు సీఎస్ రామకృష్ణారావు ఆదేశాలు

హైదరాబాద్, మే 22:: రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు గురువారం జిల్లా కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. భారీ వర్షపాతం కారణంగా జిల్లాల్లో నెలకొన్న పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ప్రీమాన్సూన్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా ధాన్యం, పత్తి కొనుగోలు, పంట నష్టం జరగకుండా తీసుకోవాల్సిన చర్యలు, ఇతర వ్యవసాయ కార్యకలాపాల పై సమీక్షించారు. అరేబియా సముద్రం, బంగాళాఖాతంలో అల్పపీడనం కారాణంగా రాష్ట్రంలో వాతావరణ పరిస్థితులను రెవెన్యూ (డిజాస్టర్ మేనేజ్‌మెంట్) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్విందద్ కుమార్ కలెక్టర్లకు వివరించారు. రాబోయే మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు. తదుపరి పదిహేను రోజులు జిల్లాలలో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని హెచ్చరించారు.

ధాన్యం కొనుగోలు విషయంలో, కలెక్టర్లకు ఎస్.ఓ.పి (స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్) ఖచ్చితంగా అనుసరించాలని, అనూహ్య వర్షాల వల్ల ధాన్యానికి నష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సి.ఎస్ ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్రంలో సరిపడిన పరిమాణంలో డిఏపీ, కాంప్లెక్సులు, విత్తనాలు అందుబాటులో ఉన్నాయని సి.ఎస్ తెలియజేశారు. నకిలీ పత్తి విత్తనాల ముప్పును అరికట్టేందుకు జిల్లా స్థాయి, మండల స్థాయి, టాస్క్ ఫోర్స్ సమావేశాలు వెంటనే నిర్వహించాలని సి.ఎస్ ఆదేశించారు. నకిలీ విత్తనాల విక్రయం, సరఫరా కు పాల్పడిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రులతో కలసి ప్రెస్ మీట్ నిర్వహించి భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రభుత్వ యంత్రాంగం చేపట్టిన ముందు జాగ్రత్త చర్యల వివరాలను ప్రజలకు తెలియచేయాలని కలెక్టర్లకు సూచించారు. జిహెచ్ఎంసి పరిధిలో తెరచి ఉన్న నాలాలు, మాన్హోల్స్ మూసి ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. వర్షాల కారణంగా నగరంలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా జాగ్రత్త వహించాలని అన్నారు.డీజీ ఫైర్ సర్వీసెస్ నాగిరెడ్డి మాట్లాడుతూ వర్షాల కారణంగా ప్రాణ నష్టం జరగకుండా నివారించేందుకు ఫైర్ ఆఫీసర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతోందని తెలిపారు. కృష్ణా, గోదావరి పరివాహక ప్రాంతాలలో వరద ముంపు ఏర్పాడితే కాపాడెందుకు ప్రత్యేక బృందాలను మోహరించారమని తెలిపారు. సివిల్ సప్లైస్ ముఖ్య కార్యదర్శి డి.ఎస్. చౌహాన్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్వీ కర్ణన్, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపీ, ఎవీబొూదీ ఎండీ అశోక్ రెడ్డి, ఇతర అధికారులు టెలికాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

# రుణాలతో పోలిస్తే బాగా తగ్గుముఖం పట్టిన డిపాజిట్లు

న్యూ డిల్లీ మే 22 రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెండుసార్లు వడ్డీ రేట్లను 0.50 శాతం తగ్గించింది. ఆ తర్వాత నుంచి బ్యాంకులు డిపాజిట్ రంగంలో సమస్యలను ఎదుర్కొంటున్నాయి. 2024-25 బ్యాంకుల ఆర్థిక ఫలితాల ప్రకారం.. రుణాలతో పోలిస్తే డిపాజిట్లు బాగా తగ్గుముఖం పట్టాయి. ప్రస్తుతం బ్యాంకుల వద్ద పుష్కలంగా నగదు ఉన్నది. కాబట్టి ఈ కొరతతో ఎలాంటి సమస్య లేదు. కానీ, భవిష్యత్తులో బ్యాంకులు నగదు కొరతను ఎదుర్కొనే అవకాశం ఉన్నది.డిపాజిట్లు, రుణాల మధ్య అంతరం చాలా కాలంగా రూ.45-50 లక్షల కోట్ల వద్ద స్థిరంగా ఉందని ఆర్‌బీఐ డేటా పేర్కొంటున్నది. ఏప్రిల్ 18తో ముగిసిన పక్షం రోజుల్లో డిపాజిట్లు మొత్తం డిపాజిట్లు రూ.228.60 లక్షల కోట్లు కాగా.. రుణాలు రూ.181.86 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఏప్రిల్ 4న ఇది వరుసగా డిపాజిట్లు రూ.231.14 లక్షల కోట్లు ఉండగా.. రుణాలు రూ.184 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. మార్చి 21తో ముగిసిన పక్షం రోజుల్లో డిపాజిట్లు రూ.225.74 లక్షల కోట్లు ఉండగా.. రుణాలు రూ.182.43 లక్షల కోట్లుగా ఉన్నాయి.జనవరి 24తో ముగిసిన పక్షం రోజుల్లో డిపాజిట్లు 221.28 లక్షల కోట్లు కాగా.. రుణాలు 178.74 లక్షల కోట్లుగా ఉన్నాయి. జనవరి 10 నాటికి డిపాజిట్లు 221.50 లక్షల కోట్లు ఉండగా.. రుణాలు 178 లక్షల కోట్లుగా ఉన్నాయి. గతేడాది డిసెంబర్ 27తో ముగిసిన పక్షం రోజుల్లో డిపాజిట్లు 220.63 లక్షల కోట్లు కాగా.. రుణాలు 177.42 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఇక డిసెంబర్ నుంచి ఆర్‌బీఐ బ్యాంకుల్లో 8.57 లక్షల కోట్లు అందుబాటులో ఉంచింది.ఇక బ్యాంకుల వారీగా రుణాల పెరుగుదల, డిపాజిట్లను పరిశీలిస్తే.. ఎస్‌బీఐలో డిపాజిట్లు 9.47శాతం.. రుణాలు 12.03శాతం పెరిగాయి. కెనరా బ్యాంకులో డిపాజిట్లు 11శాతం.. రుణాలు 11.74శాతంగా ఉన్నాయి. బ్యాంక్ ఆఫ్ బరోడాలో డిపాజిట్లు 10.30శాతం, రుణాలు 12.80శాతం.. యూకో బ్యాంక్‌లో రుణాలు 11.56శాతం, రుణాలు 17.72శాతం.. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్‌లో డిపాజిట్లు 9.11శాతం, రుణాలు 14.15శాతంగా ఉన్నాయి. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రలో రుణాలు 13.44శాతం, రుణాలు 17.76శాతం, ఇండియన్ బ్యాంక్‌లో డిపాజిట్లు 7శాతం, రుణాలు 10శాతం, సెంట్రల్ బ్యాంక్‌లో డిపాజిట్లు 7.19శాతం, రుణాలు 15.24శాతం, బ్యాంక్ ఆఫ్ ఇండియా 10.56శాతం, రుణాలు 13.74శాతంగా ఉన్నాయి.

## ఈడీ అన్ని హద్దులూ దాటుతోంది

## ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సుప్రీంకోర్టు

న్యూ డిల్లీ మే 22 ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌పై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈడీ అన్ని హద్దులూ దాటుతోందని వ్యాఖ్యానించింది. సమాఖ్య పాలన భావనను ఈడీ ఉల్లంఘిస్తోందన్న ఆక్షేపించింది. టాస్మాక్ పై జరుగుతున్న మనీలాండరింగ్ దర్యాప్తును వెంటనే నిలిపివేయాలని ఆదేశించింది.తమిళనాడు ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే మద్యం రిటైలర్ టాస్మాక్‌లో రూ.1000 కోట్ల మేర అవకతవకలు జరిగాయని ఈడీ ఆరోపించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో టాస్మాక్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఇటీవల సోదాలు జరిపారు. ఆ సంస్థ ప్రధాన కార్యాలయం, టాస్మాక్ అధికారుల ఇళ్లల్లో ఈ ఏడాది మార్చి, మే నెలల్లో తనిఖీలు చేపట్టింది. దీంతో ఈ సోదాలపై తమిళనాడు సర్కార్ హైకోర్టుకు వెళ్లింది. అక్కడ ఈడీ చర్యలను మద్రాస్ హైకోర్టు సమర్థించింది. విచారణ పేరిట టస్మాక్ అధికారులను ఈడీ వేధిస్తోందంటూ ప్రభుత్వం వేసిన పిటిషన్‌ను కోర్టు కొట్టివేస్తూ.. ఈడీ దర్యాప్తుకు అనుమతించింది. దీనిపై స్టాలిన్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది.దీనిపై తాజాగా విచారణ జరిపిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈడీ తీరును తీవ్రంగా తప్పుబట్టింది. ఈడీ 'అన్ని హద్దులూ మీరుతోంది' అంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. సమాఖ్య పాలన భావనను ఈడీ ఉల్లంఘిస్తోందన్న ధర్మాసనం.. టాస్మాక్ పై జరుగుతున్న మనీలాండరింగ్ దర్యాప్తును వెంటనే ఆపేయాలని ఆదేశించింది. సుప్రీం తీర్పును డీఎంకే ప్రభుత్వం స్వాగతించింది.

# కన్నుల పండగగా శ్రీశ్రీశ్రీ శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

## -చినజీయర్ స్వామి ఆధ్వర్యంలో రజోత్సవ వేడుకలు







ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ మే 21:పంచముఖి ఆంజనేయ స్వామి దేవాలయ హనుమాన్ జయంతిని పురస్కరించుకొని మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని శ్రీ పంచముఖి హనుమాన్ దేవాలయం రజతొత్సవ వేడుకలను త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి పర్యవేక్షణలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలు ఘనంగా జరిపించారు. ఈ వేడుకలను తిలకించేందుకు హాజరైన భక్తులు పూజా కార్యక్రమాలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆరు రోజులుగా కొనసాగుతున్న మహా పూర్ణాహుతి సంపూర్ణం చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణ కాంత్ చార్యుల నేతృత్వంలో రజతోత్సవ వేడుకలలో భాగంగా శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ దేవానంద రామానుజ స్వామి 108 అనుభవజ్ఞులైన వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ శ్రీ సీతారాముల పట్టాభిషేకం కల్యాణ మహోత్సవ ఘట్టాలను కనుల పండుగలా నిర్వహించారు. కళ్యాణ వేడుకలను 5 వేలకు పైగా భక్తులు తిలకించారు. అనంతరం అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించి ఆ సీతా రామాంజనేయ కృపకు పాత్రులైనారు. ఈ కార్యక్రమంలో యాజ్ఞికులు సముద్రాల శ్రీనివాస చార్యులు, అనంతచారీ, కుమారాచార్యులు, డింగరి కృష్ణ చైతన్య చార్యులు, శ్రీకాంతా చార్యులు, నవీన్ చార్యులు, నరసింహ చార్యులు, సింగరేణి డైరెక్టర్ ఈఅండ్ఎం, సోలార్ ఎనర్జీ డైరెక్టర్లు, ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్ దంపతులు, ఆలయ ధర్మకర్త కీర్తిశేషులు కల్వకుంట్ల సురేందర్ రావు కుటుంబ సభ్యులు, సీఐ శశిధర్ రెడ్డి ఎస్సై రాజశేఖర్ ఆలయ కమిటీ సభ్యులు శంకర్రావు, నల్వల సమ్మయ్య యాదవ్, హనుమాన్ దీక్ష స్వాములు, మహిళా సేవా సభ్యులు పాల్గొన్నారు.

## మాస్టర్ మైండ్ ను ఎలా పట్టుకున్నారంటే

### సిక్కోలు నుంచి జాతీయ స్థాయి వరకు

శ్రీకాకుళం, మే 22, మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు చత్తీస్ గఢ్ లో జరిగిన ఎన్ కౌంటర్ లో మరణించారు. ఈ మేరకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఎక్స్ ఖాతాలో ధృవీకరించారు. దీంతో మావోయిస్టులకు భారీగా ఎదురు దెబ్బ తగిలిన్లయింది. గత కొన్ని నెలలుగా మావోయిస్టుల ఏరివేత కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. భద్రతాదళాలతో పాటు స్థానిక పోలీసులు సంయుక్తంగా కలిసి నిర్వహించిన అనేక ఎన్ కౌంటర్లలో గత మూడు నెలల్లోనే మూడు వందల మంది వరకూ మావోయిస్టులు హతమయ్యారు.

అగ్రనేతలు అందరూ వరసగా మృతి చెందడంతో మావోయిస్టులు పరిస్థితి అగమ్యగోచరంగా తయారయింది. 2026 నాటికి మావోయిస్టులను సమూలంగా ఏరివేస్తామన్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలు నిజమవుతున్నాయి. అందులో భాగంగానే ఛత్తీస్ గఢ్ ప్రాంతంలో మకాం వేసిన మావోయిస్టులపై గత కొన్ని నెలలుగా భద్రతాదళాలు విరుచుకుపడుతున్నాయి. మావోయిస్టులకు అన్ని రకాలుగా సాయం చేస్తున్న గిరిజనులను మచ్చిక చేసుకుని వారి ఆనుపానులను పసిగట్టి ఆ ప్రాంతంలోకి వెళ్లి మరీ ఎన్ కౌంటర్ చేసేస్తున్నారు. డ్రోన్లు, హెలికాప్టర్ల ద్వారా కూడా మావోయిస్టులను ఏరివేస్తున్నారు. గత మూడు నెలల్లో మావోయిస్టులు ఇంత పెద్ద సంఖ్యలో చనిపోవడం అంటే పక్కా ప్లాన్ తో ప్రభుత్వం ముందుగానే సమాచారం అందుకుని అదను చూసి మాటు వేసి వారిపై దాడులకు దిగడంతో మావోయిస్టుల ఎటూ తప్పించుకోలేకపోతున్నారు. వేసవి కాలం కావడంతో నీటి సమస్య, వ్యాధుల సమస్యతో పట్టణ ప్రాంతాలకు, సమీపంలోని గిరిజన ప్రాంతాలకు వచ్చే అవకాశముందని భావించిన భద్రతాదళాలు సమస్త సమాచారాన్ని సేకరించి వారిని అంతం చేసేందుకు ప్రణాళిక రూపొందించారు. ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో భద్రతా దళాలు ఈ ఆపరేషన్ కొనసాగిస్తూ మావోయిస్టులను ఏరిపారేస్తున్నారు. మావోయిస్టుల్లో మాస్టర్ మైండ్ గా పేరున్న నంబాల కేశవరావు కూడా ఈ ఎన్ కౌంటర్ లో మరణించడంతో మావోయిస్టులు దాదాపు అంతమయిందన్న అభిప్రాయంలో ప్రభుత్వం ఉంది. నంబాల శంకరరావు స్కెచ్ వేస్తే ఇక తిరుగుండదు. అనేక కేసుల్లో ఆయన సూత్రధారి. పాత్రధారి. నంబాల కేశవరావుపై కోటిన్నర రివార్డు కూడా ఉందంటే ఏ స్థాయి నేత అని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. 2010 సంవత్సరంలో బస్తర్ లో 76 మంది సీఆర్పీఎఫ్ జవాన్ల మృతిలోనూ నంబాల కేశవరావుదే కీలకపాత్ర. మావోయిస్టు అగ్రనేత గణపతి రాజీనామాతో 2018 పార్టీకి సుప్రీం కమాండర్ గా బాధ్యతలు చేపట్టిన నంబాల కేశవరావు పార్టీలో అంచెలంచెలంచెలుగా ఎదిగారు. గెరిల్లా వ్యూహాలు రచించడం, ఐఈడీలు పేల్చడంలో నంబాల కేశవరావు దిట్ట. వరంగల్ ఆర్ఈసీలో ఇంజినీరింగ్ చేసిన నంబాల కేశవరావు ఎంటెక్ చేస్తున్న సమయంలో నక్సలిజానికి ఆకర్షితుయ్యాడు. 1983 నుంచి ఆయన అదృశ్య జీవితం గడుపుతున్నాడు.ఇరవై మంది మావోల మృతి అనేక కేసుల్లో... 1955లో శ్రీకాకుళం జిల్లా జియ్యన్నపేటలో కేశవరావు జన్మించారు. 1970ల నుంచే నక్సలైట్ ఉద్యమంలో చురుగ్గా ఉన్న కేశవరావు 1980లో ఒకసారి అరెస్ట్ అయిన నంబాల కేశవరావు 1987లో బస్తర్ అడవుల్లో కేశవరావు ఎల్టీటీఈ నుంచి శిక్షణ పొందారు. అంబుష్ టాక్టిక్స్, జిలెటిన్ హ్యాండ్లింగ్‌లో కేశవరావుకు శిక్షణ ఇచ్చారు. 1992లో పీపుల్స్ వార్ సెంట్రల్ కమిటీ సభ్యుడిగా ఎన్నికైన కేశవరావు 2018లో మావోయిస్టు ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్‌కౌంటర్ కావడం ఇదే తొలిసారి. ప్రస్తుతం మావోయిస్టు పార్టీ జనరల్ సెక్రటరీగా ఉన్నారు. వైసీపీ ఎమ్మెల్యేగా ఉన్న కిడారి సర్వేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సోమును హతమార్చిన కేసులో కూడా నంబాల కేశవరావు స్కెచ్ వేశాడంటారు. చంద్రబాబు పై అలిపిరి లో దాడి కేసులోనూ ఆయన హస్తం ఉంది. నంబాల కేశవరావు మృతితో మావోయిస్టు ఉద్యమానికి భారీగా ఎదురుదెబ్బ తగిలింది.

మోడీ ప్రశంస

ఛత్తీస్ గఢ్ ఎన్ కౌంటర్ పై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. మావోయిస్టులపై అతిపెద్ద విజయంగా ఆయన అన్నారు. దేశంలో శాంతి భద్రతలను పరిరక్షించడంలో భాగంగా ఆపరేషన్ మావోయిస్టు కార్యక్రమం చేపట్టినట్లు ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. మావోయిజం మూలాలను చెరిపేస్తున్నామన్నప్రధాని మోదీ శాంతి భద్రతల కోసం మావోయిస్టులను అంతంచేస్తామని చెప్పారు. శాంతి భద్రతలను పరిరక్షించడంలో... కాగా ఛత్తీస్ గఢ్ ఎన్ కౌంటర్ లో ఈరోజు ఇరవై ఏడు మంది మావోయిస్టులు మరణించడంపై ఆయన స్పందించారు. భద్రతాదళాల విజయం చూసి గర్వంగా ఉందన్న మోదీ, మావోయిజాన్ని తుదముట్టించేందుకు కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. అడవుల్లో ఉంటూ అభివృద్ధికి అడ్డంఒ ్డుతూ గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధిని అడ్డుకుం టున్నారని మోదీ అన్నారు. మావో యిస్టుల అగ్రనేతలు కూడా మరణించడంతో మావో లకు ఇది ఎదురుదెబ్బగా మోదీ అభిప్రా యపడ్డారు. ఈమేరకు ఎక్స్ లో మోడీ పోస్టు చేశారు.

## కరీంనగర్ నుంచి తిరుపతి వెళ్ళే రైలు వారానికి

### నాలుగు రోజులు నడపాలి

#### కేంద్ర మంత్రి బండి సంజయ్ ను కోరిన మంత్రి పొన్నం ప్రభాకర్



కరీంనగర్ మే 22 తాను కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నప్పుడు రైల్వే శాఖ మంత్రిగా మమతా బెనర్జీ ఉన్నప్పుడు ఈ స్టేషన్ ను మార్పు చేయడం జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా దేశంలో 103 స్టేషన్ లలో తెలంగాణ నుండి కరీంనగర్, వరంగల్, బేగంపేట రైల్వే స్టేషన్ లను పునరాభివృద్ధి చేసి ప్రారంభం చేసుకున్నందుకు అభినందనలు తెలిపారు. అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా పునరాభివృద్ధి చెందిన కరీంనగర్ రైల్వే స్టేషన్ ను వర్చువల్ గా ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రయాణికుల సౌకర్యం కోసం అధునాతన సౌకర్యాలతో పునరాభివృద్ధి చేసుకొని ప్రారంభం చేసుకున్నామని, 1267, 1268 కరీంనగర్ నుంచి తిరుపతి, తిరుపతి నుంచి కరీంనగర్ వెళ్ళే రైలు వారానికి రెండు రోజులు నడుస్తుంది దానిని ప్రతిరోజూ లేదా వారానికి నాలుగు రోజులు నడిచేలా చేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ను పొన్నం కోరారు.తిరుపతి రైలుకు ప్రయాణికుల రద్దీ బాగుండడంతో నిత్యం వెళ్లేలా చేస్తే చాలా బాగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. రైల్వే స్టేషన్ లో పార్టిలైజర్ లోడింగ్, అన్ లోడింగ్ హమాలీ సమస్యలను తొలగించామన్నారు. కరీంనగర్ నుంచి ముంబయి, షిర్డీలకు రైలు ప్రారంభిస్తే అందరికీ ఉపయోగపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్, కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎమ్మెల్సీలు అంజిరెడ్డి, మల్కా కొమురయ్య పాల్గొన్నారు. కరీంనగర్ నుండి తిరుపతి వెళ్ళే వీక్లీ ఎక్స్ ప్రెస్ రైలును ప్రతిరోజు నడిచేలా మార్చాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు మంత్రి పొన్నం ప్రభాకర్ వినతిపత్రం సమర్పించారు.

## యోగాతోనే శారీరక, మానసిక ఆరోగ్యం

రాయచోటి, శారీరక, మానసిక ఆరోగ్యం మరియు భావోద్వేగాల సమతుల్యతలు యోగాతోనే సాధ్యమని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. గురువారం వివిధ జిల్లాలలోని జూన్ 21, 2025న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని. రాయచోటి లోని మునిసిపల్ పార్కులో నిర్వహించబడిన కర్టెన్ రైజర్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూజూన్ 21, 2025న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించబడుతోందని ఇందులో భాగంగా అన్నమయ్య జిల్లాలో నేటి నుండి జూన్ 21 వరకు జిల్లా వ్యాప్తంగా యోగ కార్యక్రమాలు నిర్వహించబడతాయని పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా నిర్వహించబడే కార్యక్రమాలలో అన్ని వయసులకు చెందిన పౌరులందరూ పాల్గొనే విధంగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. యోగా ద్వారా ప్రజలకు అందబడే వివిధ శారీరక మరియు మానసిక ఉపయోగాలను మరియు వారికి కలిగే మానసిక పరిపక్వత లపై ప్రజలందరికీ తెలియజేస్తామన్నారు. ప్రతి ఇంటిలో కనీసం మూడు తరాలకు చెందిన వారికి శిక్షణ ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జూన్ 21న విశాఖపట్నంలో జరగబోయే యోగా డే కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు పాల్గొనబోతున్నారని, ఆ కార్యక్రమానికి ప్రత్యక్షంగా ఐదు లక్షల మంది మరియు రాష్ట్రవ్యాప్తంగా రెండు కోట్ల మంది ఆ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.ఈనెల 21 నుండి జూన్ 21 వరకు యోగ పై నిర్వహించబడే వివిధ కార్యక్రమాలను పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు అమరావతి నుండి రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో నెలరోజులపాటు యోగాపై నిర్వహించబడే వివిధ కార్యక్రమాలపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. రాయచోటి కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మరియు సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ లు ఈ వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ 11వ యోగా దినోత్సవం సందర్భంగా గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశాఖపట్నంలో జరగబోయే కార్యక్రమంలో పాల్గొంటారని దీనికి రాష్ట్రవ్యాప్తంగా రెండు కోట్ల మంది హాజరవ్వడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. నెల రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో ఒక్కొక్క రోజు ఒక్కో జిల్లాలో రాష్ట్రస్థాయి కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రతి జిల్లాలో ముఖ్యమైన పర్యాటక కేంద్రాలను గుర్తించి అక్కడ ప్రత్యేకంగా యోగా [illegible] నిర్వహించాలన్నారు.ముఖ్యమంత్రివర్యులు విజన్ 2047 లో పేర్కొన్న విధంగా ఆరోగ్య ఆంధ్రను నిర్మించడానికి ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. గ్రామ మండల జిల్లా స్థాయి పోటీలను నిర్వహించాలని సూచించారు

అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రధాన మునిసిపాలిటీలలో యోగ రోడ్డు లను ప్రజలందరికీ తెలియజేసి ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు ప్రజలందరూ యోగా చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అన్నమయ్య జిల్లాలో ముఖ్యమైన పర్యాటక కేంద్రాలను గుర్తించి అక్కడ యోగ కార్యక్రమాల నిర్వహణను చూడాలని జిల్లా పర్యాటక శాఖ అధికారిని ఆదేశించారు. యోగా శిక్షణ కోసం జిల్లాలోని ప్రజలందరూ ప్రజలందరూ రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సిపిఓ ని, డీఆర్డీఏ పీడిని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సంపద సృష్టిస్తానని చెప్పారని, ఎక్కడ సృష్టించారు.

### చంద్ర బాబు పై నిప్పులు చెరిగిన

### మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి

అమరావతి మే 22 : ఎపిలో జరుగుతున్న పరిణామాలపై నాణేనికి రెండవ వైపున చూపించే ప్రయత్నం చేస్తున్నామని వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. గురువారం జగన్ మోహన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు మరో చెడిపోయిన వ్యవస్థతో యుద్ధం చేస్తున్నామని, ఎన్నికలకు ముందు చంద్రబాబు డైలాగ్ లు విన్నప్పుడు, చూసినప్పుడు తన చేతిలో అభివృద్ధి మంత్రం ఉంది అన్నారని, సంపద సృష్టిస్తానని చెప్పారని, ఎక్కడ సృష్టించారని ప్రశ్నించారు. జగన్ కంటే ఎక్కువ సంక్షేమ పథకాలు అమలు చేస్తామని చెప్పారని, కానీ ఎక్కడైనా అమలు చేస్తున్నారా? అని అడిగారు. జగన్ హాయంలో రాష్ట్రం శ్రీలంక అయ్యిందన్న తప్పుడు మాటలు కూడా విన్నామని, చంద్రబాబు పన్నెండు నెలల కాలంలో సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని జగన్ చురకలంటించారు. వైసిపి హయంలో కోవిడ్ లాంటి పరిస్థితుల్లో కూడా రాష్ట్రాన్ని గొప్పగా నడిపించామని, ఓ సంక్షేమం తో పాటు అభివృద్ధి కూడా చేసి చూపించామన్నారు. ప్రజల ఆర్థిక పరిస్థితి మెరుగు పరిచామని, కొనుగోలు శక్తి పెరిగిందని, ఈ ఏడాది పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలు ఎగురగొట్టి మోసం చేశారని జగన్ విమర్శలు గుప్పించారు. ఏ స్కామ్ లేకున్నా, ఏదో స్కామ్ ఉన్నట్టు చూపారని ఎపి వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి ఎద్దేవా చేశారు. ప్రజలతో కలిసి కలెక్టర్లకు వినతిపత్రాలు ఇస్తామని జగన్ అన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు హామీలపై నిరసన కార్యక్రమం చేపడతామని పిలుపునిచ్చారు. వచ్చే నెల 4న వెన్నుపోటు దినం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలంతా పాల్గొనాలని జగన్ కోరారు. కూటమి ప్రభుత్వం 2015- 19 మధ్య 5 కంపెనీలకు 69 శాతం ఆర్డర్లు ఇచ్చారని చెప్పారు. కొన్ని బ్రాండ్ లకు మాత్రమే డిమాండ్ సృష్టించారని, లాటరీ పేరుతో రిగ్గింగ్ చేసి మద్యం షాపులు దోచుకున్నారని మండిపడ్డారు. 11 మంది జర్నలిస్టులపై దాడులు చేసారని, 8 మందిని జైలుకు పంపారని విమర్శించారు. 2,466 మంది వైసిపి శ్రేణులపై అక్రమ కేసులు పెట్టారని, 766 మంది కార్యకర్తలపై దాడులు జరిగాయని అన్నారు. రెడ్ బుక్ రాజ్యాంగంలో 390 మంది హత్యకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.

# ముఖ్య మంత్రి సంగారెడ్డి జిల్లా పర్యటనకు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు

**తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి సంగారెడ్డి జిల్లా పర్యటన సందర్భంగా సుమారు 1100 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు.**

**ఎలిప్యాడ్, బసవేశ్వర చౌక్, కే.వి పాఠశాల,సభాస్థలాలను ప్రత్యేక్షంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మే 22(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా/సంగారెడ్డి:శుక్రవారం నాడు తెలంగాణ రాష్ట్ర మంత్రి అనుముల రేవంత్ రెడ్డి సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్ నియోజకవర్గంలో పర్యటించి, జహీరాబాద్ పట్టణంలో బసవేశ్వర చౌక్,మాచునూర్ లో కే.వి పాఠశాల ప్రారంభోత్సవాలతో పాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సుమారు 1100 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ వివరించారు. ఈ సందర్భంగా ఎలిప్యాడ్, బసవేశ్వర చౌక్, కే.వి పాఠశాల, సభాస్థలాలను ఎస్పీ ప్రత్యేక్షంగా సందర్శించి, బందోబస్తు ఏర్పాట్ల గురించి, అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం వివిధ జిల్లాల నుండి బందోబస్తు కు వచ్చిన అధికారులు, సిబ్బందికి బ్రీఫింగ్ ఇస్తూ తమకు కేటాయించిన డ్యూటీ ప్రదేశానికి నిర్ణీత సమయంలో చేరుకొని, విఐపి వెళ్ళే మార్గంలో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని అన్నారు. ఏవైన అవాంఛనీయ సంఘటనలు జరగడానికి అవకాశం ఉన్న సంభందిత సెక్టార్ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. తిరిగి విఐపి వెళ్లిపోయే వరకు డ్యూటీ ప్రదేశాన్ని విడిచి వెళ్లారాదని, విధి నిర్వాహణలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించిన శాఖ పరమైన చర్యలుంటాయని అన్నారు,మీటింగ్ కు వచ్చే ప్రజలు, ప్రజా ప్రతినిధులు తమకు కేటాయించిన పార్కింగ్ స్థలాలలో మాత్రమే వాహనాలు నిలాపాలని, బందోబస్తులో ఉన్న పోలీసు సిబ్బందికి సహరించవలసిందిగా సూచించారు,ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్, డీటీసీ అదనపు ఎస్పీ శ్రీనివాస్ రావ్, జిల్లా డియస్పీ సైదా నాయక్, సత్యయ్య గౌడ్, ప్రభాకర్, వెంకట్ రెడ్డి, నరేందర్ జహీరాబాద్ ఇన్స్పెక్టర్స్ శివలింగం, హనుమంతు,ఎస్బి ఇన్స్పెక్టర్ విజయ్ కృష్ణ, సబ్-డివిజన్ పోలీసు అధికారులు, ఇతర శాఖలకు చెందిన అధికారులు తదితరులు ఉన్నారు.



# ఘనంగా భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు




**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి మే 22**దళిత వైతాళికుడిగా పేరుగాంచిన భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. గురువారం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అధ్యక్షతన భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాలలు వేసారు.ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ దళితుల అభ్యున్నతి కోసం స్వతంత్ర రాకముందు నుండే 1906 నుండి 1930 వరకు అనేక సంఘ సంస్కరణలు చేపట్టి, ఆంధ్రా సభ అనే సంస్థను స్థాపించి, 23 దళిత మహిళల హాస్టల్ లను ఏర్పాటు చేసి వారి అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప వ్యక్తి ఆయన అన్నారు. అందులో భాగంగానే దళితుల అభ్యున్నతికి సాంఘిక, సంక్షేమ కార్యక్రమాలు, దళిత మహిళల అభ్యున్నతి ఆయన ఎంతగానో కృషి చేశారన్నారు. నేటి యువతరం ఆయన చూపిన బాటలో నడిచి, సమసమాజ స్థాపనకు కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ నరేష్, వికాస్, ఆర్.ఐ. భాస్కర్, సినియర్ అసిస్టెంట్ వాణి,టీపీబీ ఓ దీపికా, ఎస్ ఐ. మహేష్,వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్,కుమార్, మొగిలయ్య, పాషా, కుమార్ ,రాజేందర్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# రిటైర్ సివిల్ జిఏం సూర్యనారాయణకు ఘన సన్మానం



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ మే 21:**సింగరేణి జిఎం సివిల్ గా విధులు నిర్వహిస్తున్న టీ సూర్యనారాయణ ఈనెలలో రిటైర్మెంట్ అవుతున్న గురువారం మందమర్రికి వచ్చిన వీరిని సివిల్ విభాగం ఆధ్వర్యంలో ఎల్లందు క్లబ్ లో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి జిఎం దేవేందర్, ఏజీఎం నవీన్, ఎస్ ఈ సివిల్ రాము, ఎస్ ఇ సివిల్ జయ ప్రకాష్ , డివైస్ ఈ సివిల్ శ్రీధర్, జే ఈ దేవకుమార్, కాంట్రాక్టర్ అసోసియేషన్ అధ్యక్షులు బి నాగమల్లేష్, ప్రధాన కార్యదర్శి బి చంద్రశేఖర్, కోశాధికారి సిహెచ్ శ్రీనివాస్, రవీందర్, కుమారస్వామి, కోటయ్య, ప్రభాకర్, రాజ్ కుమార్, సదానందం, వెంకటేశ్వర్ రెడ్డి, రమేష్, రాజేష్, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# 24 నా తూప్రాన్ గంగమ్మ అమ్మవారికి బోనాలు .

## ఆర్డిఓ కు గంగమ్మ తల్లి జాతర ఆహ్వాన పత్రికను అందజేసిన గంగపుత్ర సంఘం నాయకులు.



**గజ్వేల్ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి:-** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని శ్రీ గంగమ్మ తల్లి బోనాల జాతర ఈనెల 24 తేదీన జరుపుకుంటున్నామని గంగపుత్ర సంఘం అధ్యక్షులు మత్స్య శాఖ డైరెక్టర్ గడప దేవేందర్ తెలిపారు.

24వ తారీఖు నాడు తూప్రాన్ పెద్ద చెరువు కట్ట గంగమ్మ తల్లి బోనాల మహోత్సవ జరుపుకుంటున్నామని, ఈ సందర్భంగా తూప్రాన్ రెవెన్యూ డివిజన్ అధికారి ఆర్డీవోకు, ప్రభుత్వ అధికారులకు అందరికీ ఆహ్వాన పత్రిక అందించడం జరుగుతుందని.

ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు గంగమ్మ జాతరకు సహకరించాలని

పార్టీల అతీతంగా హాజరై విజయవంతం చేయాలని కోరారు. అలాగే శ్రీ గంగమ్మ తల్లి బోనాలకు తూప్రాన్ మండల చుట్టుపక్కల గ్రామస్తులు ప్రజా ప్రతినిధులు పార్టీలకు కులాలకు అతీతంగా వచ్చి విజయవంతం చేయాలని గంగమ్మ తల్లి ఆశీస్సులు తూప్రాన్ పట్టణ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని అందరూ ఆయు ఆరోగ్యాలతో ఉండాలని గంగమ్మ తల్లిని యొక్క ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకుంటున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం, యాదవ సంఘం రాష్ట్ర నాయకులు బండ నాగరాజు యాదవ్, గంగపుత్ర సంఘం నాయకులు ఏర్వ శీను గంగపుత్ర సంఘం ప్రధాన కార్యదర్శి కోటయ్య, యాదగిరి పోచయ్య, బిక్షపతి, నర్సింలు, రాజు, కుమార్, గంగపుత్ర సంఘం నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యానవన పంటలకు ప్రభుత్వం చేయూత సమీకృత ఉద్యాన అభివృద్ధి మిషన్ పథకం



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మే 22(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా/సంగారెడ్డి:ఈ సంవత్సరం ఉద్యాన మరియు పట్టుపరిశ్రమ శాఖలో సమీకృత ఉద్యాన అభివృద్ధి మిషన్ పథకంలో భాగంగా పలు రకాల పథకాలు అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కావున వాటి వివరాలు ఈ కింది విధంగా ఉన్నాయి మొదటగా పండ్ల తోటల విస్తీర్ణ పథకం అనగా ఈ పథకంలో భాగంగా కొత్తగా పండ్లతోటలు పెట్టుకున్న రైతులకు ప్రభుత్వం రాయితీస్తుంది దీనిలో డ్రాగన్ ఫ్రూట్, బొప్పాయి, మామిడి, నిమ్మ, జామ, దానిమ్మ మొదలగు పండ్ల తోటలు కొత్తగా పెట్టుకున్నారు రాయితీ పొందడానికి అర్హులు అదేవిధంగా ప్రతి సంవత్సరం లాగానే కూరగాయల నారు రాయితీలో ఉచితంగా ఇవ్వబడుతుంది కావలసిన రైతులు ఒక నెల ముందుగానే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది ఇవే కాకుండా ఈ సంవత్సరం కొత్తగా పూల తోట సాగు చేసే రైతులకు కూడా రాయితీ ఇవ్వబడుతుంది కావున ఎవరైనా బంతి, చామంతి, గులాబీ, లిల్లీ మొదలగు పూలతోటలు వేసేవారు దరఖాస్తు చేసుకోగలరు అదేవిధంగా ఈ సంవత్సరం సుగంధ ద్రవ్యాల సాగు కి కూడా రాయితీ ఇవ్వబడుతుంది. అదేవిధంగా మామిడి తోటలో పునరుద్ధరణ పథకం కింద కూడా రెండున్నర ఎకరాలకు 24000 రాయితీ ఇవ్వబడుతుంది. అదేవిధంగా నీటి కుంటలు పథకం కి కూడా రాయితీ ఉంది. కూరగాయల సాగు కి ఉపయోగించే మల్చింగ్ కు ఎకరాకు 8000 రాయితి ఇవ్వబడుతుంది. అదేవిధంగా మినీ ట్రాక్టర్లు, బ్రష్ కట్టర్లు, స్ప్రేయర్లు కూడా రాయితీలో కలవు. తదుపరి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకంలో భాగంగా కూరగాయల శాశ్వత పందిళ్ళు వేసుకోవడానికి 50,000 అర ఎకరానికి రాయితీ ఇవ్వబడుతుంది. ఇవే కాకుండా వెదురు మొక్కలు గట్ల పైన పెంచుటకు కూడా రాయితీ కలదు. కావున ఆసక్తి ఉన్న రైతులు ఉద్యాన శాఖ అధికారులను సంప్రదించగలరు.

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి ఎన్నికలు నిర్వహించాలి::కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**ఇండియన్ రెడ్ క్రాస్ సేవలు, ఎన్నికలు, సభ్యత్వాల నమోదు తదితర అంశాలపై సమీక్ష**



**రాజన్న సిరిసిల్ల జిల్లా, మే -22 (ప్రజాబలం ప్రతినిధి)**జిల్లాలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి ఎన్నికలు నిర్వహించాలని జిల్లా రెడ్ క్రాస్ కమిటీ చైర్మన్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ (ఐ.ఆర్.సీ.ఎస్) సేవలు, ఎన్నికల నిర్వహణ ,సభ్యత్వాల నమోదు తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించగా, కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో అందించిన సేవా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు ఇతర అంశాలపై కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉత్తమ సేవలు అందిస్తున్న సొసైటీ సభ్యులను అభినందించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ కమిటీ గడువు తేదీ 8.5.2025 నాటికి ముగిసిన నేపథ్యంలో నూతన కమిటీ కోసం ఎన్నికలు నిర్వహించాలని తెలిపారు. వేములవాడ లోని ఏరియా హాస్పిటల్ ఆవరణలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు కోసం స్థలం కేటాయించామని తెలిపారు. భవన నిర్మాణానికి నిధులు దాతల నుంచి సేకరించాలని, ఐఆర్సీఎస్ రాష్ట్ర చైర్మన్ గవర్నర్ దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. అలాగే నూతన సభ్యత్వాలు చేయించాలని పేర్కొన్నారు.సమావేశంలో జిల్లా రెడ్ క్రాస్ సభ్యులు, ఉపాధ్యక్షులు రాష్ట్ర కమిటీ సభ్యుడు ప్రాయకరరావు వేణు కుమార్.

ప్రధాన కార్యదర్శి తాటిపాముల శివప్రసాద్. కోశాధికారి బుడిమె శివప్రసాద్. కమిటీ సభ్యులు సంగీతం శ్రీనివాస్. యెల్ల లక్ష్మీనారాయణ. దేవులపల్లి రాజమల్లు. చిదుర నాగ శంకర్. కమటాల రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా పోలీస్ శాఖకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మే 21(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా/సంగారెడ్డి:బెస్ట్ కన్విక్షన్, అత్యుత్తమ కేసుల ఛేదనలో రాష్ట్ర స్థాయిలో సంగారెడ్డి జిల్లాకు గుర్తింపు లభించింది,తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్ ఐపీఎస్ చేతులమీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్న ఇన్స్పెక్టర్స్ రవీందర్ రెడ్డి, శివలింగం లను అభినందించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్,ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అతి తక్కువ సమయంలో కేసును ఛేదించి, నిందితునికి మరణ శిక్ష విధించడంలో బొల్లారం ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి, హెడ్.కానిస్టేబుల్ రఫీక్, సీత్య నాయక్ లు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో బెస్ట్ కన్విక్షన్ గా అవార్డ్ అందుకోవడం జరిగిందని,కేవలం వారం రోజుల వ్యవధిలోనే సుమారు 3 కోట్ల విలువ గల ఆస్థి సంభందిత నేరాన్ని ఛేదించి, అత్యుత్తమ కేసుల ఛేదనలో జహీరాబాద్ ఇన్స్పెక్టర్ శివలింగం రాష్ట్ర స్థాయిలో జిల్లా గుర్తింపు పొందడం జరిగిందని, ఈ సందర్భంగా బుధవారం నాడు హైదరాబాద్ డీజీపీ కార్యాలయం నందు పోలీస్ ఉన్నతాధికారుల నుండి ప్రశంసా పత్రాలను అందుకోవడం జరిగిందని అన్నారు. సంగారెడ్డి జిల్లాకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తీసుకురావడంలో అధికారుల కృషిని అభినందిస్తూ, సంతోషం వ్యక్తం చేసీనా జిల్లా ఎస్పీ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు.

# రానున్న 3 రోజులు భారీ వర్షాలు

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా పాలనాధికారి రాజర్షి షా



**అదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**జిల్లా గురువారం తెలంగాణలో అల్పపీడనం ప్రభావంతో రానున్న మూడు రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షాల కురిసే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని జిల్లా పాలనాధికారి అధికారులను ఆదేశించారు.

ప్రజల అప్రమత్తంగా ఉండాలని , రైతుల రక్షణ, ట్రాఫిక్, డ్రైనేజీ సమస్యలపై చర్యలు తీసుకోవాలని సూచించారు.

అరేబియా సముద్రంలో అల్పపీడనం – ఈ నెల 27న బంగాళాఖాతంలో మరో అల్పపీడనం – రాగల రెండు రోజులు తెలంగాణలో భారీ వర్షాలు – ప్రకటన విడుదల చేసిన వాతావరణ కేంద్రం తూర్పు మధ్య అరేబియా సముద్రం, దక్షిణ కోంకణ్ గోవా తీర ప్రాంత సమీపంలో అల్పపీడనం ఏర్పడిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ అల్పపీడనం ఉత్తర దిశగా కదులుతూ, రాగల 36 గంటల్లో మరింత బలపడి వాయుగుండంగా మారే అవకాశం ఉందని వివరించింది. ఈ నెల 27న పశ్చిమ మధ్య సమీప ఉత్తర బంగాళాఖాతం ప్రాంతంలో మరో అల్పపీడన ప్రాంతం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. ఇది తదుపరి రెండు రోజుల్లో మరింత బలపడే సూచనలు ఉన్నాయని వాతావరణ కేంద్రం ఓ ప్రకటనలో వివరాలు వెలువరించిందన్నారు

దీని ప్రభావంతో రాష్ట్రంలో ఇవాళ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ నుంచి అతి భారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించిందన్నారు ఇదే సమయంలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని తెలిపిందన్నారు శుక్రవారం, శనివారాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించిందని దీంతో రాగల మూడు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మూడు నుంచి ఐదు డిగ్రీలు తక్కువగా నమోదు అయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు.

లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండేందుకు ముందస్తు తగు చర్యలు చేపట్టాలని భారీ వానల వల్ల ఏ విధమైన ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు .

# రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళులు జోగిపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో




**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి (మే 22 ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా అందోల్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రమైన జోగిపేటలోనీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, బుధవారం స్వర్గీయ రాజీవ్ గాంధీ, వర్ధంతి సందర్భంగా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా పలువురు వ్యక్తులు మాట్లాడుతూ, స్వర్గీయ రాజీవ్ గాంధీ, దేశానికి చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ఆందోల్ జోగిపేట మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, పట్లోళ్ల ప్రవీణ్,డి, వెంకటేశం, దుర్గేష్, పి, లక్ష్మణ్, కోసికె రాజశేఖర్, సిహెచ్ మధు, జి,కృష్ణ, తదితరులు పాల్గొన్నారు....

# పంచ కట్టు వేడుకలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



**ఖమ్మం ప్రతినిధి మే 22 (ప్రజాబలం)**ఖమ్మం జిల్లా రఘునాధపాలెం మండలం బాబోజీ తండా గ్రామానికి చెందిన ఆంగోతు లక్ష్మణ్– హరిత మరియు ఆంగోత్ వినోద్ కుమార్ – కళ్యాణి ల కుమారులు చిరంజీవులు రిత్విక్,సాత్విక్ , హర్షవర్ధన్ చైతు వర్ధన్ ల పంచ కట్టు వేడుక స్థానిక ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. ఈ వేడుకలో మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని చిరంజీవులకు అక్షింతలు వేసి నిండు నూరేళ్ల పాటు చల్లగా ఉండాలని ఆశీర్వదించారు. తదనంతరం బంధువుల సమక్షంలోజరిగిన ఇష్టా గోష్టి కార్యక్రమంలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ఇలాంటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా అనేక సంచల నాత్మకమైన నిర్ణయాలు తీసుకుందని, దానిలో భాగంగా దాదాపు 30 సంవత్సరములు పైగా మాదిగ లు %ంఎ% రిజర్వేషన్ కొరకు పోరాటం చేస్తున్నారని, ఏ ప్రభుత్వం కూడా దాన్ని పట్టించు కోలేదని ఈనాటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒక సవాలుగా తీసుకొని ఎస్సీ రిజర్వేషన్ ప్రకటించడం జరిగిందని, దేశంలో ఎక్కడా లేని విధంగా శాస్త్రీయ పద్ధతులలోతెలంగాణ రాష్ట్రంలో కులగణన జరిపించి, బీసీ లకు 42% రిజర్వేషన్ ప్రకటించారని, ఇంకా రాబోయే రోజులలో కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించని ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి కృషి చేస్తుందని మల్లి బాబు యాదవ్ అన్నారు ఈ కార్యక్రమం లో ఆంగోత్ సాంక్రియా, ద్వాలి, భూక్య హరిదాసు ఝూన్సీ, భూక్య శ్రీను బానోత్ రామకృష్ణ, ధరావత్ అనురాధ, మాలోత్ బాలాజీ,భుక్యా నాగరాజు, మా లోతు గోపి, బద్దల సంగయ్య మేకల మహేష్ బాబు, భూక్య హరికృష్ణ తదితర బంధుమిత్రులు పాల్గొన్నారు

# వాలీబాల్ జట్టు విజేత ముద్దాయిపేట



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి (మే 22 ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల పరిధిలోగల సూర్ రెడ్డి, ఇటిక్యాలలో ఉమ్మడి (పుల్కల్ %ు% చౌటకూర్) మండల స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించారు, అందులో భాగంగా 18, జట్లు ఆడాయి, అందులో భాగంగా మంగళవారం రాత్రి 8, గంటలకు ఫైనల్ మ్యాచ్ జరిగింది, ఫైనల్ మ్యాచ్ లో, ముద్దాయిపేట, మరియు అంగడిపేట,జట్లు తలపడ్డాయి, ఫైనల్ మ్యాచ్ లో, అంగడిపేట జట్టును, ముద్దాయిపేట, జట్టు చిత్తు చిత్తుగా ఓడించింది, గెలిచిన ముద్దయిపేట జట్టుకు, నజరానా మరియు కప్పును అందజేసిన, టోర్నమెంట్ నిర్వాహకులు, ఈ సందర్భంగా గెలిచిన ముద్దయిపేట వాలీబాల్ జట్టుకు, గ్రామస్తులు శుభాకాంక్షలు తెలియజేశారు, ముద్దాయి పేట వాలీబాల్ జట్టు, ఎక్కడ ఆడితే అక్కడ విజేతగా నిలుస్తుందని, ఇలాంటి మరెన్నో విజయాలు సాధించాలని, ముద్దాయి పేట గ్రామస్తులు ఆకాంక్షిస్తూ, వాలీబాల్ జట్టు క్రీడాకారులు, అరవింద, సదానందం, విజయ్, సౌజన్, బాబు, శ్రీకాంత్, కృష్ణ, గ్రామస్తులు అభినందించారు...

# హనుమాన్ జయంతి సందర్భంగా రాజన్న ఆలయంలో భక్తుల సందడి.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** హనుమాన్ జయంతి సందర్భంగా దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో గురువారం రోజున హనుమాన్ మాల ధారణ భక్తుల సందడి నెలకొంది. హనుమాన్ మాల ధరించిన భక్తులు రాజన్నను దర్శించుకొని, కోడెమొక్కులను చెల్లించుకున్నారు. హనుమాన్ మాలాధారణ భక్తులు రాజన్న దర్శన అనంతరం మే 23వ తేదీ శుక్రవారం రోజున జరిగే హనుమాన్ పెద్ద జయంతి సందర్భంగా మాల విరమణ నిమిత్తం భక్తులు కొండగట్టుకు బయలుదేరారు. గురువారం సాయంత్రం 6:50 నిమిషాల వరకు సుమారు 45 వేల 328 మంది భక్తజనం దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు ఒక ప్రకటనలు పేర్కొన్నారు.

# నూతన ఏసీపీ ని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి మే 22** హుజురాబాద్ ఏసిపి గా బాధ్యత స్వీకరించిన ఏసిపి మాధవి ని జమ్మికుంట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ స్వప్న కోటి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారి వెంట మాజీ కౌన్సిలర్లు బొంగోని వీరన్న, మారపల్లి బిక్షపతి,మేడిపల్లి రవీందర్, పొన్నగంటి సారంగం, దేశిని రాధా సదానందం, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దళితుల అభ్యున్నతికి విశేష కృషి చేసిన మహనీయుడు భాగ్యరెడ్డి వర్మ

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 22 :** దళితుల అభ్యున్నతికి విశేష కృషి చేసిన మహనీయుడు భాగ్యరెడ్డి వర్మ అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన భాగ్యరెడ్డి వర్మ జయంతి కార్యక్రమానికి షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు పోటు రవీందర్ రెడ్డి,షెడ్యూల్డ్ కులాల సహకార సంస్థ ఈ.డి.చాత రాజుల దుర్గాప్రసాద్,అధికారులు, వివిధ సంఘాల నాయకులతో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...దళితుల అభ్యున్నతికి,అణగారిన వర్గాల శ్రేయస్సు కోసం భాగ్యరెడ్డి వర్మ విశేష కృషి చేశారని అన్నారు. బాల్య వివాహాలు,అంటరానితనం, దేవదాసి,జోగిని వ్యవస్థలను రూపుమాపేందుకు పోరాటం చేశారని తెలిపారు.దళిత ఉద్యమ పితామహుడుగా, సంఘసంస్కర్తగా భాగ్యరెడ్డి వర్మ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని, సమాజంలో దళితుల చైతన్యం కోసం అహర్నిశలు శ్రమించారని తెలిపారు. మహానుభావుల జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని,మహనీయుల చరిత్ర,త్యాగాలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. దేశ భవిష్యత్తు,ప్రజల సంక్షేమం కోసం మహనీయులు ఆచరించిన మార్గాలను భావితరాలకు అందిస్తూ ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి సంతోష్ కుమార్,సంబంధిత శాఖల అధికారులు,వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గడ్డిమందు తాగి చికిత్సపొందుతూ వివాహిత మృతి



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ మే 22 :** మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట మండలం మోడెలకు చెందిన ఎలగతి శ్రీలత అనే 29 సంవత్సరాల వయస్సుగల వివాహిత గడ్డిమందుతాగి చికిత్స పొందుతూ నిన్న -సాయంత్రం మృతి చెందింది.మృతురాలి భర్త సురేష్,కూతురు 6 సంవత్సరాల ఆద్యశ్రీ కొడుకు మహన్స్ 3 సంవత్సరాల అనే.ఇద్దరు పిల్లలు ఉన్నారు.కూతురు. ఆద్యశ్రీ కి చిన్నతనం నుండి అనారోగ్యంగా ఉండటం ఆసుపత్రుల్లో సీగుపించి మందులు వాడిన నయం కాకపోవడం తో ఇల్లుమార్చాలని వేరే కాపురం పెడదామని భర్తను కోరేది.అది కుదరక పోవడంతో మనస్తాపం చెంది ఈనెల 19వతారీకున ఇంట్లో గద్దిమందుతాగింది. కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించి చికిత్స చేపించగా కరీంనగర్ ఆసుపత్రిలో నిన్న మృతి చెందింది.మృతురాలి తండ్రి సందేల మల్లయ్య పిర్యాదు లక్షెట్టిపేట ఎస్సై జి సురేష్ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయడం జరుగుతుందని తెలిపారు.

## వేములవాడ వైకుంఠధామంలో సమస్యలను పరిష్కరించండి.

### వేములవాడ నియోజకవర్గం సిపిఐ ఇన్చార్జి కడారి రాములు.



**వేములవాడ టౌన్,( ప్రజాబలం ),** గురువారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ కమిషనర్ను, వేములవాడ నియోజకవర్గ సిపిఐ పార్టీ ఇన్చార్జి కడారి రాములు, కుమ్మరి లక్ష్మణ్, మహేష్ తదితరులు కలిసి వేములవాడ పట్టణంలో గల వైకుంఠధామంలో బోర్ లేక అంత్యక్రియలు జరపడానికి వచ్చే బంధువులకు స్నానాలు చేయడానికి నీరు లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, అక్కడ ఉన్న బాత్రూంలకు సైతం తాళాలు వేస్తున్నారని, అంతిమ సంస్కారాలు జరిగే సమయంలో బాత్రూములకు తాళాలు వేయకుండా సిబ్బందిని ఆదేశించాలని, తక్షణమే మున్సిపల్ ఆధ్వర్యంలో బోర్ వేసి సమస్యను పరిష్కరించాలని సిపిఐ పార్టీ పక్షాన వారు డిమాండ్ చేయడం జరిగింది.

## హనుమాన్ భక్తులకు పండ్లు, మినరల్ వాటర్ పంపిణీ.

### మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్.




**వేములవాడ టౌన్,( ప్రజాబలం ),** దాతల సహకారంతో హనుమాన్ దీక్ష తీసుకొని కొండగట్టుకు హనుమాన్ జయంతి సందర్భంగా వేములవాడ రాజన్న ని దర్శించుకుని, కొండగట్టు అంజన్న ఆలయానికి పాదయాత్రగా వెళ్లే స్వాములకు చల్లని మినరల్ వాటర్ మరియు అరటి పండ్లు అందించడం జరిగిందని ఇట్టి కార్యక్రమానికి సహకారం అందించిన దాతలకు మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు డాక్టర్ రవీందర్, అబ్దుల్ రఫిక్, పాత సంతోష్, ప్రతాప నటరాజు, పొలాస రాజేందర్, పసుల శ్రీనివాస్, సగ్గు రాహుల్, వేణు, వనపర్తి కరుణాకర్, పెన్నింటి హనుమాన్లు, జిల్లా రాజేశం, పొలాస ( వంటల) రాజేశం, దెబ్బేటి రాజు, చేకుర్తి నవీన్, మాడిశెట్టి రమాదేవి, గోపి దంపతులు పాల్గొన్నారు.

# జూన్ 14, 15 తేదీలలో తెలంగాణ ఉద్యమకారుల మహా చండీ యాగం ను విజయవంతం చేయండి.

### తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి కరీంనగర్ జిల్లా చైర్మన్ కనకం కుమార్ స్వామి.




**వేములవాడ టౌన్,( ప్రజాబలం ),** గురువారం రోజున వేములవాడ నియోజకవర్గ కేంద్రంలో రాష్ట్ర కళాకారుల విభాగం అధ్యక్షుడు ఎల్లా పోశెట్టి ఆధ్వర్యంలో దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనం అనంతరం రాజన్న ప్రధాన ఆలయం ముందు తెలంగాణ ఉద్యమకారుల మహా చండీయాగం పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కరీంనగర్ ఉమ్మడి జిల్లా చైర్మన్ కనకం కుమారస్వామి, మహిళా అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి, ఉత్తర తెలంగాణ మహిళా అధ్యక్షురాలు ఐలా ప్రసన్న హాజరు కావడం జరిగింది. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కరీంనగర్ జిల్లా చైర్మన్ కనకం కుమారస్వామి మాట్లాడుతూ జూన్ నెల 14,15 తేదీలలో తెలంగాణ ఉద్యమకారుల మహా చండీయాగం నిర్వహించడం జరుగుతుందని, ఉద్యమకారుల లక్ష్యం సిద్ధించాలని, ఉద్యమకారుల కుటుంబాలు ఆయురారోగ్యాలతో, సిరి సంపదలతో విరజిల్లాలని, ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు కావాలని ఈ యాగం నిర్వహించడం జరుగుతుందని, అమ్మవారి ఆశీస్సులతో ఈ కార్యక్రమం విజయవంతం కావాలని, శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆశీర్వాదంతో ఈ కార్యక్రమం మొదలుపెట్టడం జరుగుతుందని, 33 జిల్లాల తెలంగాణ ఉద్యమకారులు అనేక సంఘాల, కుల సంఘాల, ప్రజా సంఘాల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని, తెలంగాణ ప్రజలకు ఉద్యమకారులకు మంచి జరగాలని ఉద్దేశంతో ఇప్పుడు బృహత్తరమైన కార్యక్రమానికి మానకొండూరు నియోజకవర్గం, తిమ్మాపురం మండలం తపాలా నరసింహ స్వామి దేవస్థానం వేదిక కావడం మా అదృష్టమని, కనివిని ఎరుగని




రీతిలో మహా చండీయాగం నిర్వహించడం జరుగుతుందని, ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ ప్రజలు, ఉద్యమకారులు భాగం కాబోతున్నారని, కావున ఈ యొక్క కార్యక్రమం విజయవంతం కావాలని దేవి దేవతలను మనస్ఫూర్తిగా కోరుకోవడం జరుగుతుందని, జూన్ 14,15 వ తేదీలలో ఈ యొక్క కార్యక్రమం విజయవంతం చేయాలని కోరడం జరిగింది.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బొజ్జ కనకయ్య, జిల్లా న్యాయ సలహాదారులు నేరెళ్ళ తిరుమల గౌడ్, ఉత్తర తెలంగాణ ఉద్యమ కళాకారుల కోఆర్డినేటర్ బొడ్డు రాములు, ఉద్యమ కళాకారుల జిల్లా ఉపాధ్యక్షులు కనపర్తి హనుమయ్య, ప్రధాన కార్యదర్శి మాన్వాడ లక్ష్మీనారాయణ, జిల్లా సాహితి సమితి ప్రధాన కార్యదర్శి వెంగళ లక్ష్మణ్, నాయకులు దేవనూరి అంకుష్, తాటిపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కేసుల దర్యాప్తులో, పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించి, రాష్ట్రస్థాయిలో 2వ స్థానంలో నిలిచిన చందుర్తి పోలీస్ స్టేషన్.

### తెలంగాణ డిజిపి జితేందర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందుకున్న చందుర్తి ఎస్ఐ.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, చందుర్తి, ( ప్రజాబలం ),** కేసుల దర్యాప్తులో ఉత్తమ ప్రతిభ కనబరిచి కేసుల సంఖ్య తగ్గించి రాష్ట్రస్థాయిలో రెండవ స్థానంలో నిలిచిన చందుర్తి పోలీస్ స్టేషన్. తెలంగాణ రాష్ట్ర స్థాయిలో మొదటి పది స్థానాలలో రెండవ స్థానంలో నిలిచినందుకు అధికారులను, సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ మహేష్ బి గీతె.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కేసుల దర్యాప్తులో ఉత్తమ ప్రతిభ కనబరిచి త్వరితగతిన నేర పరిశోధన పూర్తి చేసి బాధితులకు న్యాయం అందించడంలో రాష్ట్రస్థాయిలో జిల్లా పరిధిలోని చందుర్తి పోలీస్ స్టేషన్ ( రెండవ స్థానం) గుర్తింపు పొందడం జరిగిందని, ఈ సందర్భంగా హైదరాబాద్ డిజిపి కార్యాలయం నందు పోలీస్ ఉన్నతాధికారుల నుండి ప్రశంస పత్రాలను చందుర్తి ఎస్ఐ అంజయ్య అందుకోవడం జరిగిందని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు తీసుకురావడంలో కృషి చేసిన అధికారులు, వేములవాడ సబ్ డివిజన్ అధికారిని ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, చందుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్సై అంజయ్య, సిబ్బందిని అభినందిస్తూ, సంతోషం వ్యక్తం చేసిన జిల్లా ఎస్పీ. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నానని ఎస్పీ అన్నారు.

# పదవ తరగతి,ఇంటర్ విద్యార్థులను సన్మానించిన పద్మశాలి సంఘం



**సంగారెడ్డి నియోజకవర్గ ప్రతినిధి మే22(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా/సదాశివపేట:పట్టణంలోని లోపలికోట పద్మశాలి కుల దైవం అద్వర్యంలో పద్మశాలి విద్యార్థులు పదవ తరగతి, ఇంటర్లో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది,ఇంటర్ మిడియెట్ మరియు 10వ తరగతి మెరిట్ మార్కులు వచ్చినందున లోపలికోట పద్మశాలి కుల దైవం పెద్దలు అందరు కలసి సన్మానం చేయడం జరిగింది.ఇంటర్ విద్యార్థులు గున్నాల సందీప్ మార్కులు 909.నాగారం మైత్రి 985.మునిపల్లి శ్రీకర్ 979,10వ తరగతి విద్యార్థులకు,పోల మానస్ 512 మార్కులు,గున్నాల శరణ్య 500 మార్కులు సాధించిన వారికి శాలువా వేసి పూలమాలతో సన్మానించి జ్ఞాపికను అందజేయడం జరిగింది,ఈ సందర్భంగా పద్మశాలి కుల దైవం అధ్యక్షులు మునిపల్లి రామకృష్ణ మాట్లాడుతూ మన పద్మశాలి విద్యార్థులు చదువులో మరింతగా రాణించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకోవడం జరుగుతుందన్నారు. మన పద్మశాలి కులం పేరును రాష్ట్రస్థాయిలో, దేశస్థాయిలో నిలబెట్టాలన్నారు,ఈ కార్యక్రమములో లోపలి కోట హనుమాన్ మందిరం కమిటీ అధ్యక్షులు నాగారం శ్రీనివాస్, కాశీనాథం,గదీల గణేశం,మద్దెలరమేష్, మునిపల్లి పరమేశ్వర్, గున్నాల మల్లేశం మరియు హనుమాన్ మందిరం కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# ఎల్బీనగర్ జోన్ లో పర్యటించిన కమిషనర్ ఆర్.వి.కర్ణన్



**ఎల్బీనగర్ ప్రజాబలం ప్రతినిధి:,** మే 22:ఎల్ బి నగర్ జోన్ లో పలు అభివృద్ధి పనులను పరిశీలించిన కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఈ సందర్భంగా ఎల్బీనగర్ జోన్ లోని సరూర్ నగర్ సర్కిల్ లో పలు ప్రాంతాలలో పలు పనులు కమీషనర్ పరిశీలించారు.

కమీషనర్ వెంకటేశ్వర్ కాలనీ కి వెళ్లగా ఆ కాలనీకి చెందిన రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు కమిషనర్ ను కలిసి కాలనీ కి సంబంధించి సమస్యలను వివరించగా వెంటనే పరిష్కరించాలని జోనల్, డిప్యూటీ కమిషనర్ లను ఆదేశించారు. గడ్డిఅన్నారం డివిజన్ లో బాక్స్ డ్రెయిన్ పనులను పరిశీలించి వెంటనే పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వల్లభ్ నగర్ లో వాటర్ లాగింగ్ పాయింట్ ను కమిషనర్ పరిశీలించారు.

కమీషనర్ వెంట జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, ఎస్.ఈ అశోక్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# భ్యాగ్యరెడ్డి వర్మ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆచరించాలి: కమీషనర్ ఆర్.వి.కర్ణన్





**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి మే 22:** భాగ్యరెడ్డి వర్మ స్ఫూర్తిని ప్రతిఒక్కరూ ఆచరించాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్ అన్నారు. స్వర్గీయ భాగ్యరెడ్డి వర్మ 137వ జయంతిని పురస్కరించుకొని గురువారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... భాగ్యరెడ్డి వర్మ అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎనలేని సేవలు చేశారని, బాలికల విద్య కోసం పాఠశాలలు నెలకొల్పిన మహనీయుడు అని అన్నారు. ఆయన బాల్య వివాహాలు అరికట్టడం, బాలికల విద్య, మద్యనిషేధం లాంటి అనేక కార్యక్రమాల పై ప్రజలను చైతన్యవంతం చేశారని, ఆయన సేవలు ప్రజలకు స్ఫూర్తిదాయకమని తెలిపారు.

?ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ హేమంత్ సహదేవ్ రావు, అడిషనల్ కమిషనర్ లు వేణు గోపాల్, గీతా రాధిక, యాదగిరి రావు, అడిషనల్ సిసిపి వెంకన్న, అకౌంట్ ఎగ్జామినర్ వెంకటేశ్వర్ రెడ్డి, సిపిఆర్ఓ మహమ్మద్ మూర్తుజా తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గం లో అందరి భవిష్యత్తు కోసం జై బాపు,జై భీమ్,జై సంవిదాన్..



**శేరిలింగంపల్లి ప్రజాబలం ప్రతినిధి:** మహనీయుల ఆశయాలను కాపాడటంతో పాటు ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి దేశ వ్యాప్తంగా జై-బాపు జై-భీమ్ జై-సంవిధాన్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కార్యక్రమంలో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు మన జాతీయ నాయకులు రాహుల్ గాంధీ మరియు ఏఐసీసీ అధ్యక్షులు శ్రీ మల్లికార్జున కరిగే

రాజ్యాంగ పరిరక్షణ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,స్టాండింగ్ కమిటీ సభ్యులు వి జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో ఈరోజు చందనగర్ డివిజన్ పరిధిలో ఘనంగా నిర్వహించారు..

ఈ కార్యక్రమంలో శేర్లింగంపల్లి ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ ఓబీసీ చైర్మన్ జేరిపేటి జైపాల్ గారు,,రంగారెడ్డి జిల్లా మహిళ డిసిసి అధ్యక్షురాలు శ్రీమతి జ్యోతి భీమ్ భరత్ , శేర్లింగంపల్లి అధ్యక్షురాలు శ్రీమతి చంద్రిక ప్రసాద్ గౌడ్ మరియు జై బాపు జై భీమ్ జై సంవిధన్ నియోజకవర్గ అబ్జర్వర్ రమేష్ గుప్త ,కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు కలిసి పాల్గొన్నారు..

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..

ఏఐసీసీ,తెలంగాణ కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శ్రీ.బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు,రంగారెడ్డి డీసీసీ అధ్యక్షులు .చల్లా నరసింహ రెడ్డి ,స్పోర్ట్స్ చైర్మన్ శివసేన రెడ్డి ,డైరీ కార్పొరేషన్ చైర్మన్ గుట్ట అమిత్ రెడ్డి నేతృత్వంలో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో ఈరోజు ఘనంగా ప్రారంభించడం జరిగిందని అన్నారు..

అహింసా పద్ధతిలో పోరాటం చేస్తూ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచి స్వాతంత్రం సిద్ధింపచేసిన మహాత్మా గాంధీతో పాటు ప్రజల స్వేచ్ఛ సమానత్వం కోసం రాజ్యాంగం రచించిన అంబేద్కర్ లను బిజెపి ఆర్ఎస్ఎస్ అవమాన పరుస్తున్నాయని మండిపడ్డారు..

పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హొంశాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ కు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం అని అన్నారు..

మహనీయుల ఆశయాలను కాపాడటంతో పాటు ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి కాంగ్రెస్ అగ్రనేత లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని అన్నారు..

రాజ్యాంగ విలువలను కాపాడడానికి ప్రజల హక్కులను పరిరక్షించడానికి దేశవ్యాప్తంగా అన్ని పట్టణాలు గ్రామాలలో సామాజిక న్యాయం ఐక్యత కల్పించే ప్రధాన ఉద్దేశంతో సంవిధాన్ బచావో రాష్ట్రీయ ద్వారా రాజ్యాంగ గొప్పతనాన్ని ప్రజలకి తెలియజేయడంతో పాటు మహనీయులను స్మరించేందుకు వారు చేసిన సేవలోను నేటి తరానికి తెలియజేయపరిచే ఉద్దేశంతో ఈ బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు..

ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కార్డినేటర్ రఘునందన్ రెడ్డి,టీపీసీసీ లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి,శేరిలింగంపల్లి మైనారిటీ చైర్మన్ అజీమ్,మాజీ కౌన్సిలర్ రఘుపతి రెడ్డి,రవీందర్ రావు,నియోజకవర్గ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు,మహిపల్ యాదవ్,మిరియాల రాఘవ రావు,లక్ష్మీనారాయణ గౌడ్,వీరేందర్ గౌడ్,కట్ల శేఖర్ రెడ్డి,వీరేశం గౌడ్,ఉరిటీ వెంకట్ రావు,డివిజన్ అధ్యక్షులు అలీ,బాప్పక యాదగిరి,మారేలా శ్రీనివాస్,డిసిసి నాయకులు ఉపాధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి,సురేష్ గౌడ్,రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ అభిషేక్ గౌడ్,ఏకాంత్ గౌడ్,విక్రమ్,పట్వారీ శశిధర్,కార్తిక్ గౌడ్,గఫుర్,యాలమంచి ఉదయ్ కి ర ణ్ , జ వీ ద్ , గౌ న్ , స త్య రెడ్డి,భరత్,రామచందర్,కిట్టు,నందు,గోపాల్ గౌడ్,సంగమేష్,మునఫా?న్,రాము,రెహ్మాన్,ఆయాజ్ ఖాన్,యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీహరి గౌ డ్ , ని తి న్ గౌడ్,నరేందర్,ముదిరాజ్,దుర్గేష్,సాయికిషోర్,ప్రవీణ్,నందు,దిలీప్,నర్సింగ్ రావు,సుస్మిత,రంగారెడ్డి జిల్లా డిసిసి ఉపద్యక్షురాలు శ్రీమతి కల్పన ఏకాంత్ గౌడ్,బ్లాక్ అధ్యక్షులు భాగ్యలక్ష్మి,శ్రీదేవి,పార్వతి,లక్ష్మీ,,జయ,సుస్మిత,కవిత,శాంత,లలిత,దివ్య,అరుణ యాదవ్,కృష్ణ కుమారి,కృష్ణ వేణి, లక్ష్మీ దేవి,మేరీ,లోకేశ్వరి,నాగలక్ష్మి,యోగేశ్వరి,లీల,జాబినా,సారా ఖాన్,తన్విర్ బేగం,శ్రీజ రెడ్డి,అనిత,పార్వతి,కృష్ణ వేణి తదితరులు పాల్గొన్నారు..

# కార్యకర్తల బాధ్యత నాది, పార్టీ కోసం కష్టపడిన వారి ఇంటికి పెద్దకొడుకులా అండగా ఉంటా

## వైసీపీ హయాంలో హత్యకు గురైన రొంపిచర్ల మండల టీడీపీ అధ్యక్షుడు వెన్నా బాలకోటిరెడ్డి
## బాలకోటిరెడ్డి కుటుంబ సభ్యులను పిలిపించుకుని మాట్లాడిన మంత్రి లోకేష్
## కుటుంబానికి జీవితాంతం అండగా ఉంటానని భరోసా
## ఇకపై కార్యకర్తలను నేరుగా కలుసుకోవాలని మంత్రి లోకేష్ నిర్ణయం





ఉండవల్లి: తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం అని, పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తల బాధ్యత తాను తీసుకుంటానని, ఇంటికి పెద్దకొడుకులా అండగా ఉంటానని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కార్యకర్తల సంక్షేమం కోసం అహర్నిశలు కృషిచేస్తున్న మంత్రి నారా లోకేష్.. తన నియోజకవర్గ పర్యటనలో ముందుగా కార్యకర్తల సమావేశమై వారి సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరిస్తున్నారు. ఇకపై ఉండవల్లి నివాసంలో కార్యకర్తలను నేరుగా కలుసుకుని వారికి అండగా నిలవాలని నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలో వైసీపీ గూండాల చేతిలో హత్యకు గురైన పల్నాడు జిల్లా రొంపిచర్ల మండల టీడీపీ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ వెన్నా బాలకోటిరెడ్డి కుటుంబ సభ్యులను ఉండవల్లి నివాసానికి పిలిపించుకుని వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

కార్యకర్తే అధినేత హామీని నిలబెట్టుకుంటున్న మంత్రి లోకేష్

అలవాల గ్రామానికి చెందిన వెన్నా బాలకోటిరెడ్డి నాలుగు దశాబ్దాలుగా పార్టీ పటిష్టత, ప్రజా సంక్షేమ కోసం పనిచేశారు. దీనిని ఓర్వలేని వైసీపీ గూండాలు అప్పటి వైసీపీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అండతో ఇంట్లో నిద్రిస్తున్న వెన్నా బాలకోటిరెడ్డిని తుపాకీతో కాల్చి చంపారు. హత్యకు ఆరు నెలల ముందు కత్తులతో దాడికి యత్నించగా ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. రక్షణ కోసం పోలీసులకు పలుమార్లు ఫిర్యాదుచేసినప్పటికీ పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వంలో కార్యకర్తే అధినేత అనే లక్ష్యంతో పనిచేస్తున్న పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్.. వైసీపీ విధ్వంస పాలనను ఎదుర్కొని తీవ్రంగా నష్టపోయిన కార్యకర్తల కుటుంబాలకు అన్ని విధాల అండగా నిలుస్తున్నారు.

హత్య కేసు నిందితులను కఠినంగా శిక్షించాలి

దివంగత వెన్నా బాలకోటిరెడ్డి సతీమణి వెన్నా నాగేంద్రమ్మ, బాలకోటిరెడ్డి సోదరుని కుమారులు వెన్నా నరసింహారెడ్డి, వెన్నా రామకృష్ణారెడ్డిలను కలుసుకున్న మంత్రి లోకేష్.. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హత్య పూర్వాపరాలు, వెన్నా నాగేంద్రమ్మ ఆరోగ్యపరిస్థితిపై వాకబు చేశారు. హత్య కేసు నిందితులు స్వేచ్ఛగా సంచరిస్తున్నారని, కేసును పూర్తిస్థాయిలో విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా బాలకోటిరెడ్డి కుటుంబ సభ్యులు మంత్రి నారా లోకేష్ కు విజ్ఞప్తి చేశారు. ఆర్థికంగా చాలా నష్టపోయామని, ఉపాధి హామీ, గృహనిర్మాణం బిల్లులు పెండింగ్ లో ఉండటంతో పాటు తాము నివసిస్తున్న ఇల్లు తాకట్టులో ఉందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

బాలకోటిరెడ్డి కుటుంబానికి జీవితాంతం అండగా ఉంటానని భరోసా

ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. వెన్నా బాలకోటిరెడ్డి కుటుంబానికి జీవితాంతం అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. పెండింగ్ బిల్లులను చెల్లించడంతో పాటు పార్టీ పరంగా ఇంటిని తాకట్టు నుంచి విడిపిస్తానని హామీ ఇచ్చారు. హత్య కేసు నిందితులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామన్నారు. వైసీపీ దాష్టీకాలకు ఎదురొడ్డి నిలిచిన అంజిరెడ్డి తాత, మంజులారెడ్డి, తోట చంద్రయ్యలే మనకు స్ఫూర్తి అని.. ఇంటికి పెద్దకొడుకులా బాధ్యత తీసుకుంటానని వారికి ధైర్యం చెప్పారు. తమకు మంత్రి లోకేష్ అండగా నిలబడటం పట్ల బాలకోటిరెడ్డి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## స్వామి వారి సేవలో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుదీర్ రెడ్డి

శ్రీకాళహస్తి మే 22 శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి జన్మదినం సందర్భంగా గురువారం కుటుంబ సమేతం గా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి విచ్చేశారు వారికి దేవస్థానం డిప్యూటీ ఈవో ఎన్ ఆర్ కృష్ణారెడ్డి మరియు దేవస్థానం ప్రధాన అర్చకులు స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ప్రత్యేక దర్శనం చేయించారు.అనంతరం శ్రీ మేధా గురుదక్షిణామూర్తి సన్నిధానం వద్ద శ్రీకాళహస్తి నియోజకవర్గం శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దంపతులను శేష వస్త్రంతో సత్కరించి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు వేద పండితులు వేదమంత్రాలతో ప్రత్యేకంగా ఆశీర్వదించారు.ఆలయం కు విచ్చేసే భక్తులకు ఉచిత ప్రసాదంగా లడ్డును పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.

## ఉత్తరప్రదేశ్ లో భారీ వర్షాలు విధ్వంసం: 34 మంది మృతి.

లక్నో మే 22 : ఉత్తరప్రదేశ్ లో భారీ వర్షాలు విధ్వంసం సృష్టించాయి. రాష్ట్రంలో నిన్నటి నుంచి కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. మెరుపులు, ఉరుములు, బలమైన ఈదురు గాలులతో కూడిన తుఫాను వర్షాలు రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేశాయి. బలమైన ఈదురు గాలులకు చెట్లు కూలిపోవడం, విద్యుత్ స్తంభాలు విరిగిపడటంతో జనజీవనం స్తంభించిపోయింది. భారీ వర్షాల కారణంగా గత 24 గంటల్లో రాష్ట్రవ్యాప్తంగా 34 మంది ప్రాణాలు కోల్పోయారు. పలు జిల్లాల్లో భవనాలు, చెట్లు కూలిపోవడం, పిడుగుపాటు కారణంగా ఎక్కువ మంది చనిపోయినట్లు స్థానిక అధికారులు తెలిపారు.రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని.. వేగంగా సహాయ చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సంబంధిత జిల్లాల అధికారులను ఆదేశించారు. అధికారులు ప్రభావిత ప్రాంతాలను సందర్శించాలని, సర్వేలు నిర్వహించాలని, సహాయక చర్యలను నిశితంగా పర్యవేక్షించాలని సిఎం యోగీ సూచించారు. వర్షాల కారణంగా ప్రాణనష్టం జరిగితే బాధిత కుటుంబాలకు వెంటనే సహాయ నిధుల పంపిణీని నిర్ధారించాలని.. గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని సిఎం ఆదేశించారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com